NEET 2024లో శ్రీచైతన్య ర్యాంకులు 22,000+

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

8-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 129 పేజీలు: 12 వెల: 6.50

మెడికల్ సీట్స్ సాధించగలిగే శ్రీచైతన్య విద్యార్థులు 9512+

NEET 2024 ఫలితాలు

Infinity Learn

## మా NEET VAIDYAH ప్రోగ్రామ్ మరియు మా విద్యార్థుల అలుపెరుగని పోరాటం ముందు క్లిష్టతరమైన ఫిజిక్స్, కెమిస్ట్రీ తలవంచకతప్పలేదు... అందుకే

## NEETలో శ్రీచైతన్య తెలుగు రాష్ట్రాల విద్యార్థులదే సుప్రీం తీర్పు

NEET 2024 ఫలితాలలో 720 కి 720 మార్కులతో ఓపెన్ కేటగిరిలో 9 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే.




తెలుగు రాష్ట్రాల నుండి నలుగురు విద్యార్థులు 720 కి 720 మార్కులు సాధిస్తే వారిలో ముగ్గురు శ్రీచైతన్య విజయవాడ విద్యార్థులే.




### NEET 2024 లో 720కి 715 మార్కులు ఆపైన సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు

| Marks | Name | Appl.No |
|---|---|---|
| 716 / 720 MARKS | PRATYUSH MALAV | 240410146718* |
| 715 / 720 MARKS | TOSHIK JAIN | 240410323549 |
| 715 / 720 MARKS | OM VATS | 240410500332 |
| 715 / 720 MARKS | CHALLAGUNDLA SAIPRAV | 240410093134 |
| 715 / 720 MARKS | V SNEHA SWARNIMA | 240410043051 |
| 715 / 720 MARKS | G VENKATA NRIPESH | 240410071070 |
| 715 / 720 MARKS | PRATHAM BUDHWAR | 240410001078* |
| 715 / 720 MARKS | UDAY KIRAR | 240410101720* |
| 715 / 720 MARKS | DRON JAIN | 240410107006* |
| 715 / 720 MARKS | SURYANDEEP PARIDA | 240410384546* |
| 715 / 720 MARKS | SANVI JAIN | 240410422262* |
| 715 / 720 MARKS | KRISH JAIN | 240410431792* |
| 715 / 720 MARKS | MANTHAN DINESH BAJAJ | 240410568263* |
| 715 / 720 MARKS | UJJWAL KUMAR | 240410577616* |
| 715 / 720 MARKS | ADI SETHI | 240410586988* |
| 715 / 720 MARKS | NEHAL H PRASAN | 240410344686 |
| 715 / 720 MARKS | SIRIGIRI MOKSHASRI | 240410626824 |
| 715 / 720 MARKS | RACHAPALLE BHAVITHA | 240410281775 |
| 715 / 720 MARKS | Y RESHMA NYSHITHA | 240410199984 |
| 715 / 720 MARKS | GORANTLA LAASYA | 240410234696 |
| 715 / 720 MARKS | P MEHARBABA ROHITHA | 240410355154 |




ఇప్పుడు మన విజయవాడ గాయత్రి నగర్ క్యాంపస్‌లో

NEET-2025లో 720 కి 720 మార్కులు సాధించడమే లక్ష్యంగా

లాంగ్‌టర్మ్‌లో 330 మందికి

తెలుగు రాష్ట్రాల బాలికల కొరకు స్పెషల్ బ్యాచ్

శ్రీచైతన్య VAIDYAH MISSILE - 720 ప్రోగ్రామ్

మరిన్ని వివరాలకు 94407 29470 / 93814 56844

100 లోపు ఆలిండియా ర్యాంకులు **45**

700 మార్కులు ఆపైన సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు **132**

650 మార్కులు ఆపైన సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు **852**

మెడికల్ సీట్స్ సాధించగలిగే శ్రీచైతన్య విద్యార్థులు **9512+**

NEET 2024లో శ్రీచైతన్య ర్యాంకులు **22,000+**

*T & C apply Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice *DLP/AITS

## VAIDYAH-2025
### NEET LONGTERM PROGRAM
### ADMISSIONS OPEN

Scan QR for NEET Longterm

NEET లాంగ్ టర్మ్ వైద్య ప్రోగ్రామ్ ద్వారా టాప్ మార్కులు సాధించిన మా విద్యార్థి

OM VATS Appl. No: 24041050032

715 / 720 MARKS

## Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION

### NEET 2025 COACHING CENTRES

KUKATPALLY : 91774 44352 | DILSUKHNAGAR : 91774 44326
AMEERPET: 95151 11054 | HIMAYATNAGAR : 91774 44341
KONDAPUR : 95151 11428 | TRIMULGHERRY : 91774 44837
VIZAG - 91774 44307
www.srichaitanyaknowledgehub.com

Merit concessions based on NEET-2024 Marks in Andhra Pradesh

| Marks range | Concession |
|---|---|
| >500 | 90% |
| 490 to 499 | 80% |
| 480 to 489 | 70% |
| 470 to 479 | 60% |
| 460 to 469 | 50% |
| 450 to 459 | 40% |
| 430 to 449 | 30% |
| 400 to 429 | 20% |
| <400 | 10% |

Note: above concessions are applicable upto 9th June 24

Extraordinary Performance from Longterm - VAIDYAH 2024

| Student Name | Marks in 2023 | Marks in 2024 | Increase in Marks in NEET-2024 | Student Name | Marks in 2023 | Marks in 2024 | Increase in Marks in NEET-2024 |
|---|---|---|---|---|---|---|---|
| OM VATS | 491 | 715 | 224 | PAPPU AKSHAY | 326 | 627 | 301 |
| KASHISH | 528 | 701 | 173 | ARYAN SATYANARAYAN P | 330 | 650 | 320 |
| A REDDY MANASWITHA | 510 | 700 | 190 | YENDRA SNEHA REDDY | 332 | 644 | 312 |
| METTUPALLY DHARANESH | 301 | 643 | 342 | LANKA NIRDOSH | 333 | 636 | 303 |
| ERLA JHON VICTOR | 309 | 611 | 302 | KANDUKUR VAISHNAVI | 335 | 651 | 316 |
| M LAKSHMI ASRITHA | 310 | 661 | 351 | M VENKATA SAI SATHWIK | 335 | 643 | 308 |
| MADHIRE HIMADHYUTHI | 310 | 652 | 342 | K NAGA SATYANARAYANA | 339 | 666 | 327 |
| K VENU GOPAL | 310 | 622 | 312 | NAILAH ATHER KHAN | 339 | 662 | 323 |
| VALISHETTY AKHIL VARMA | 313 | 658 | 345 | ANURAG RAKESH BASA | 341 | 648 | 307 |
| JANNU SAI MOUNIKA | 315 | 639 | 324 | NAYANAPATRUNI NEELIMA | 349 | 665 | 316 |
| VARTHYA SIDDHU | 315 | 626 | 311 | G LAKSHMI AKASH REDDY | 354 | 660 | 306 |
| EDDANDI RUCHITHA | 320 | 627 | 307 | | | | |

VIJAYAWADA: SRIVYBHAVI1 (GIRLS) 9177954222, 9154128533 | SRIPRADHA BHAVAN (BOYS) 9912488394, 8309191128 | INDRA TOWERS 8142566888, 9849488444 | SARASWATHI & MYTHREYEE 9885312225, 9100493334 | SARADA NILAYAM 9347536644, 9177613515 | VISAKHAPATNAM: Dwarakanagar 9177524187, 9177033599 | Gajuwaka 9177643514, 9908953988 | Kurmannapalem 8985645131, 7989249344 | Dwarakanagar 9177200243, 7702704074 | Waltair Uplands 8790563336, 9177524187 | Boyapalem 7013824678, 9177201369, 9441160488 | Rajula Tallavalasa 7989126399, 6301553585 | TIRUPATHI: VEDA VYAS BHAVAN-1 9100091734, 9398279448 | VEDA VYAS BHAVAN-3 8978333491, 8686468610 | GUNTUR: 9100050559, 9177503618, 9502875525 | KAKINADA: 9963445333, 9494666361 | NELLORE: 9701977666, 9100091646 | KURNOOL: 9494668663, 9676588222 | ANANTHAPUR: 9704511666

PLEASE CONTACT FOR MORE DETAILS ABOUT THE PROGRAM : ANANTHAPUR: 9550846666 | KADAPA: 98499 83024 | KURNOOL: 9100493334 | PRAKASAM: 9652477611 | GUNTUR: 9989666583 | KRISHNA: 8142566888 | EAST GODAVARI: 9989611555 | WEST GODAVARI: 9701911666

## శ్రీచైతన్య విద్యాసంస్థలు

Ph: 040 660 60606 | www.srichaitanya.net



ఎన్డీయే పక్షాల మద్దతు తెలిపే లేఖను రాష్ట్రపతి ముర్ముకు అందజేస్తున్న నితీశ్, చంద్రబాబు, నడ్డా, తదితరులు

# నరేంద్ర మోడీ దూరదృష్టితో భారత్ నం-1

>> మన్నారు. విజనరీ నాయకుడి నేతృత్వంలో భారత్ అభివృద్ధిలో ముందుందన్నారు. దూరదృష్టి కలిగిన ప్రధాని నరేంద్రమోడీ ఆర్థిక వ్యవస్థను పరుగులు తీయించారన్నారు. భారత్ ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు మేకిన్ ఇండియాతో భారతీయ ఆయన వృద్ధిపథంలో నడిపారు. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేసారన్నారు. మోడీ నాయకత్వంలో దేశం పేదరిక రహితంగా మారు తుందన్నారు. ఆయన నాయకత్వంలో 2047 నాటికి భారత్ నంబర్‌వన్‌గా నిలుస్తుందన్నారు. మోడీ వంటి శక్తివంతమైన వ్యక్తిని తాను ఎన్నడు చూడలేదన్నారు. రాజకీయాల్లో రాజీవ లేని దృఢమైన వ్యక్తిత్వం మోడీదన్నారు. మోడీ ప్రోత్సాహం, నిర్ణయాల వలనే దేశంలో ఉన్న యువశక్తి ఐటీరంగంలో దూసుకుపోతుం దన్నారు. ఎన్టీపీతో ఆది నుంచి టీడీపీకి మంచి అనుబంధం ఉందని గుర్తు చేశారు. టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ప్రజలకు ఎంతో సేవ చేసారు. ఇప్పుడు ప్రధాని ఆదే రీతిలో ఒక విజన్‌తో దేశాన్ని బాగు చేస్తున్నారని తెలిపారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో 95శాతం సీట్లు గెలిచామన్నారు. మళ్ళీ చెబుతున్నా నా జీవితంలో ఇలాంటి ఫలితాలను చూడలేదన్నారు. ఎన్నికల్లో విజయం వెనుక జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాత్ర అమోఘం అన్నారు. బీజేపి ఏపీ చీఫ్ పురందేశ్వరితో కలిసి తామంతా పనిచేసామన్నారు. ఈ నెల 12న మంగళగిరి సమీపంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు సమావేశంలో చంద్రబాబు ప్రస్తావించారు. ప్రధానిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ నెల9న ఢిల్లీలో జరిగే ప్రధాని నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు హాజరవు తున్నారు. అందువలన అప్పటి వరకు ఆయన ఢిల్లీలోనే ఉండే అవకాశం ఉంది.



శుక్రవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకున్న కొత్త సిఎస్ నీరబ్ కుమార్‌ప్రసాద్

# ఎన్డీయే నేతగా మోడీ ఏకగ్రీవం

>> అందజేసిన ప్రధాని మోడీ తమకు సంపూర్ణ మద్దతు ఉన్నందున ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలనికోరారు. అనంతరం ద్రౌపది ముర్ము కూడా కొత్తప్రభుత్వం ఏర్పాటుచేయాలని ప్రధానిమోడీని ఆహ్వానించారు. దీనితో హ్యాట్రిక్ ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం చేయబోతు న్నారు. రాష్ట్రపతిని కలిసిన అనంతరం దేశాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళతామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని ప్రకటించారు. దేశ చరిత్రలో సుదీర్ఘకాలం ఎన్డీయే పాలన కొనసాగిందని, ఇదొక చరిత్రాత్మకమని అన్నారు. గత పదేళ్ళప్రగతి ఒక ఎత్తు అని ముందున్న కాలంలో దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఉన్న దేశంగా రూపుదిద్దేందుకు సమిష్టి నిర్ణయాలతో ముందుకువెళతామని మోడీ చెప్పారు. శుక్రవారం ఉదయం పాత పార్లమెంటు భవనం సెంట్రల్ హాలులో బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా అధ్యక్షతన ఎన్డీయే పార్టీల ఎంపిల సమావేశం జరిగింది. సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోడీ పేరునుప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనకు కేంద్ర మంత్రులు అమిత్‌షా,నితిన్‌గడ్కరీ, టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్, బీహార్ సీఎం నితీష్‌కుమార్, మహారాష్ట్ర ముఖ్య మంత్రి ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటి సిఎం అజిత్ పవార్, కుమారస్వామి,అప్నాదళ్; హిందూస్థాన్ ఆవామీ మోర్చా తదితర పార్టీల నాయకులు ప్రధాని మోడీ పేరును బలపరుస్తూ ప్రసగించారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి 293 స్థానాలు లభించాయి. 543 మంది సభ్యులున్న పార్లమెంట్‌లోస్పష్టమైన మెజార్టీ సాధించడంతో కూటమి ఆధ్వర్యంలోనే మూడోసారి ప్రభుత్వం ఏర్పడుతోంది. ఎన్డీయే పార్టీల ప్రతినిధులతోపాటు బిజెపి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీనియర్ నాయ కుల పలువురు ఈసమావేశానికి హాజరయ్యారు. అభివృద్ధిని సాధించి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారాలంటే మోడీలాంటి ప్రధాని అవసరమని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు పేర్కొ న్నారు. మహారాష్ట్ర సీఎం షిండే, డిప్యూటీ సీఎం అజిత్‌పవార్‌లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి పూర్తికాలం అండగా ఉంటామని, మద్దతిస్తామని ప్రకటించారు.

**మోడీతోనే కొనసాగుతాం...నితీశ్‌కుమార్**

బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌మాట్లాడుతూ తాను ప్రధాని మోడీతోనే కొనసాగుతానని, పూర్తి కాలం ఆయనకు మద్దతు అందిస్తామని ప్రకటించారు. తరచూ శిబిరాలుమార్చే నితీశ్‌ను పల్టు కుమార్ అని తరచూ బీహార్‌లో పిలుచు కుంటుంటారు. జనవరిలోనే ఆయన ఇండియా కూటమికి స్వస్తిచెప్పి ఎన్డీయేకు తిరిగి వచ్చేసారు. ఇండియా కూటమి దేశంకోసం చేసిందేమీ లేదంటూ ఆనాడు గ్రూపును మార్చేసారు. తాను ఇకపై నిరంతరం ప్రధాని వెంటే నడుచుకుంటానని చెప్పారు. తమ కూటమిలోకి మళ్లీవచ్చేస్తారని ఇండియా కూటమి చేస్తున్న ప్రచారానికి నితీశ్ కుమార్ తెరదించారు. తన 12 మంది జెడియు ఎంపిలతో ఇపుడు కేంద్రంలో నితీశ్‌కుమార్ కీలకం అయ్యారు. అలాగే ఏపినుంచి వచ్చిన చంద్రబాబు 16 మంది ఎంపిలతో కేంద్రానికి మద్దతిస్తున్నట్లు ప్రకటించడంతో వీరిద్దరూ ఇండియా కూటమివైపు వెళతారన్న ప్రచారానికి తెరదించినట్లయింది. అయితే వీరిద్దరూ కూడా తమతమ రాష్ట్రాల ప్రయోజనాలకోసం పనిచేస్తామని ప్రకటించారు. కేంద్రమంత్రిమండలిలో బెర్తులకేటాయింపునూ వీరిద్దరూ స్పష్టత ఉన్నారు.

**నడ్డానివాసంలో సీనియర్ల భేటీ**

ఆదివారం సాయంత్రం ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతుండటంతో మరోవైపు కేబినెట్ కూర్పుచేస్తున్నట్లు తెలిసింది. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డానివాసంలో భేటీ అయ్యారు. కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, పియూష్‌గోయల్ వంటిసీనియర్లు నడ్డానివాసంలో చర్చలుజరిపారు. వీరితోపాటు కొందరు ఎన్డీయే పక్ష నాయకులు కూడా వెళ్లారు. కేంద్ర కేబినెట్‌లో ఎన్డీయే పక్షాలకు ప్రాతినిధ్యం కేటాయింపు పదవులు, సహాయ మంత్రుల పదవులు కేటాయింపుపైనే వీరంతా చర్చలుజరిపారు. టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుతో నేరుగా అధ్యక్షుడు జెపినడ్డా, మంత్రులు రాజ్‌నాథ్, అమిత్‌షాలు చర్చలుజరిపారు. మంత్రివర్గంలో టిడిపికి కేటాయించే శాఖలపై చంద్రబాబుతో నడ్డా ఇతర మంత్రులు చర్చలుజరిపినట్లు సమాచారం. కేబినెట్‌లో మంత్రిపదవులు కేటాయింపుపై ఎన్డీయే పక్షాలతో విడివిడిగా బిజెపి అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నారు. ప్రధానిగా మోడీప్రమాణస్వీకార కార్యక్రమంలోనే కొందరుసీనియర్ మంత్రులతో ప్రమాణంచేయిస్తారని తెలుస్తోంది. ఆలోపే మొత్తం కేబినెట్ సభ్యుల జాబితాను ప్రధాని చేతులమీదుగా రాష్ట్రపతి ద్రౌది ముర్ముకు అందచేయాలని నిర్ణయించారు.

# కొత్త సిఎస్‌గా నీరబ్ కుమార్

>> ప్రసాద్ మాట్లాడుతూ సీఎస్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబు నాయుడుకి కృత జ్ఞతలు తెలిపారు. సచివాలయ అధికారులు సిబ్బం దితో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసు కువెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానని వెల్లడిం చారు. ప్రభుత్వప్రాధాన్యాలకు అనుగుణంగా తన పని ఉంటుంది. మంచి దేశీకా కృషి చే స్తాను అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమ లుకు కృషి చేస్తాను అన్నారు. ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేం దుకు శాయశక్తులా కృషి చేస్తాను అన్నారు. ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కు మార్ ప్రసాద్. కాగా, ఏపీ కేడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి నీరబ్ కుమార్ ప్ర సాద్‌ను సీఎస్‌గా నియమించింది ప్రభుత్వం. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సీఎస్ జవహర్ రెడ్డిని బదిలీ చేసినట్లు పేర్కొంది ప్రభు త్వం. 1987 బ్యాచ్‌కు చెందిన నీరబ్ కుమార్ ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్త ర్వులు వెలువడ్డాయి. అయితే, తన ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణ జవహర్ రెడ్డి చేతుల మీద జరపడానికి చంద్రబాబు విముఖత తో ఉన్నారని అందుకే ఈ పరిణామం చోటు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు జవహర్ రెడ్డి సెలవుపై వెళ్లేలా తాజా ఉత్తర్వుల్లో బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

# ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు

>> లందరూ సమన్వయంతో కృషిచేయాలని అన్నారు. ఈసమావేశంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.రవిచంద్ర, జీఏడి సెక్రటరీ సురేష్‌కుమార్, సీఆర్‌డిఏ కమిషనర్ వివేక్ యాదవ్, గుంటూరు రేంజ్ ఐజి త్రిపాఠి, రవాణా, రోడ్లు, భవనాల శాఖ సెక్రటరీ సిహెచ్ ప్రద్యుమ్న, ఏపి జెన్‌కో ఎండి చక్రధర్‌బాబు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం బిజెపి అగ్రనేతలు అద్వాని, మురళీ మనోహార్ జోషీలను కలుసుకుని వారి ఆశీస్సులందుకుంటున్న ప్రధాని మోడీ

# తుఫాన్

>> ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించిందని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడితో కలిసి పవన్‌కల్యాణ్ చారిత్రాత్మక విజయం సాధించారని మోడీ అన్నారు. పవన్ కల్యాణ్ వల్లే ఎపిలో భారీ విజయం లభించిందని చెప్పారు. ఎపి విజయం సామాన్యుడి ఆకాంక్షల ప్రతిరూపమని మోడీఅన్నారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభు త్వాలు వచ్చాయని..అంతే త్వరగా ప్రజలవిశ్వాసాన్ని కోల్పోయాయని విమర్శించారు. తమిళ నాడు కూటమికి సీట్లు రాకపోవచ్చు కానీముమ్ముందు ఏంజరగబోతుందో తెలుస్తుందన్నారు.

# కలిసి నడుస్తాం..

>> ఎన్నికల్లో ఓడిపోతారు. దేశం ఇకపై బృహత్తర ప్రణాళికలు వేసుకుని ముందుకు వెళుతుంది. మీ నేతృత్వంలో మేమంతా కలిసి పనిచేస్తాం. బీహార్‌లో పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తాం. ఎన్డీఎ పక్షాలన్ని ఏకతాటిపైకి రావడం సంతోషం. ప్రధానిగా మోడీ ప్రమాణం చేస్తు న్నారు. కానీ ఇవాళ్లే ప్రమాణ స్వీకారం చేయాలని కోరుకుంటున్నా. ఎప్పుడు ప్రమాణస్వీకరం చేసినా మీతోనే నడుస్తాం అని నితీష్ పేర్కొన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో లోక్‌సభ పక్ష నేతగానరేంద్రమోడీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ముగ్గురు ఐఎఎస్‌ల బదిలీ

>> గుప్తా, రేవు ముత్యాలరాజులు స్వచ్ఛంద బదలీలకు ప్ర యత్నించినట్లు సమాచారం. అయితే జీఏడీ నివేదికను అనుసరించి పూనం మాలకొండయ్య, నారాయణ్ భరత్ గుప్తా, రేవు ముత్యాల రాజు లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జీఏడీ సరెండర్ కావాలని ఆదేశించారు. ఈ ముగ్గురు కూడా కాబోయే సీఎం చంద్రబాబు నాయుడికి గతంలో సన్నిహితంగా ఉన్నావారేనం టున్నారు.వీరిలో పూనం మాలకొండయ్య పదవి విరమణసమయం సమీపంలోనే ఉందంటున్నారు.

## పిన్నెల్లికి హైకోర్టులో ఊరట

>> మధ్యంతర బెయిల్ పొడిగించాలని పిన్నెల్లి న్యాయవాది కోరారు. పిన్నెల్లి మీద నమోదైన ఈవీఎం ధ్వంసం కేసులో లింకై మిగతా మూడు కేసులు కూడా పోలీసులు నమోదు చేశారు. ఘటన జరిగినప్పుడు కూడా తర్వాత మాత్రమే కుట్ర పూరితంగా పిన్నెల్లి మీద కేసులు పెట్టారని పిన్నెల్లి న్యాయవాది వాదనలు వినిపించారు.

## గన్నవరం వద్ద ప్రమాణ స్వీకారం

>> ముఖ్యనేతలు ,వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఈ కార్యక్రానికి వచ్చే అవకాశం ఉన్నందున గన్నవరం విమానాశ్రయం సమీపం లోని కేసరపల్లి ఐటీ పార్కు వద్ద ప్రమాణ స్వీ కార కార్యక్రమం ఏర్పాట్లు చేయాలని నిర్ణయిం చారు. సభా వేదిక నిర్మాణం కోసం ఇప్పటికే అక్కడి 12లారీలతో సామాగ్రిని తీసుకుని వచ్చారు. అచ్చెన్ననాయుడు, టీడీపీ కార్యదర్శి తొండేపు దశరథ్ జనార్దన్ సభా స్థలాన్ని పరిశీలించారు.

# వల్లభనేని వంశీ ఇంటిపై దాడి

>> కున్న పోలీసులు అక్కడికి చేరుకుని యు వకులను చెదరగొట్టారు.వంశీ ఇంటి మీదకు దాడికి వచ్చిన వారిలో యువతులు ఉండటం విశేషం, వంశీ ఇంటి వద్ద పోలీస్ పికెటింగ్‌తో పాటు ఇనుపకంచెను కూడా ఏర్పాటు చేసారు. పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసినా కుడా వంశీ ఇంటి సెల్లార్‌లో ఉన్న కార్లను ధ్వంసం చేసారు. ఆ యువకులు పోలీసులు పరిస్దితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఆ యువ కుల నుంచి కర్రలు,రాడ్లను పోలీసులు లాక్కు న్నారు.

అనంతరం అక్కడికి వచ్చిన డీసీపీలు అధిరాజ్ సింగ్ రాణా, చక్రవరిలు పరిస్దితిని అదు పులోకి తెచ్చారు.

# ప్రక్షాళనా..ప్రతీకారమా!

>> అయ్యింది. ఎవరిపై వేటు పడుతుందన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. వాస్త వానికి కొందరు సివిల్ సర్వీసు అధికారులు నిబంధనలు పక్కన పెట్టి వ్యవహరించారు. అలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా ఉంటాలంటే వారిపై చర్యలు అవసరమని నిజాయితీ కలిగిన కొందరు అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. డిజిపిగా పని చేసిన రాజేంద్రనాథ్‌రెడ్డితోపాటు పిఎస్‌ఆర్ ఆంజనేయులు, సునీల్ రావు, సంజయ్, విజయారావు, విశాల్‌గున్నీ, పాలరాజు, కొల్లి రఘురామిరెడ్డి, జాషువా, వర్మ, రవి శంకర్‌రెడ్డి, విషాంత్‌రెడ్డి, క్రాంతిరాణా టాటా, పరమేశ్వర్‌రెడ్డిలతో పాటు మరికొందరు ఐఎఎస్. ఐపిఎస్ అధికారులు జగన్‌కు విధేయులుగా పనిచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తెలుగు దేశం పార్టీ నేతలు ఈ అధికారుల పని తీరు పట్ల ముందు నుంచి ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా కొన్ని ఆధారాలతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు కూడా చేశారు. వాస్తవానికి కొందరు అధికారులు మితిమీరి వ్యవహరించిన దాఖలాలు ఉన్నాయి. నేరుగా చంద్రబాబు నాయుడు విషయంలోనే కొందరు అధికారులు కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించారు. నంద్యాలలో చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేసే విషయంలో రఘురామిరెడ్డి వ్యవహరించిన తీరు పోలీసు శాఖలోనే చర్చనీయంగా మారింది. అంతేకాకుండా ఎన్నికల తరువాత కుటుంబసభ్యులతో విమానాశ్రయానికి వచ్చిన చంద్రబాబును అనుమతి ఇవ్వకూడదని లుక్ అవుట్ నోటీసును స్వయంగా రఘురామిరెడ్డి ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. విమానాశ్రయంలో తనను నిలిపివేయడాన్ని చంద్రబాబు తీవ్రంగా పరిగణించారు. వెంటనే డిజిపి ఫిర్యాదు చేయడంతో చంద్రబాబును విమానాశ్రయంలోకి అనుమతి ఇచ్చారు. రఘురామకృష్ణంరాజు వ్యవహారంలో కూడా పోలీసులు అతిగా వ్యవహరించి థర్డ్ డిగ్రీని ప్రయోగించారు. ఇలాంటి అధికారుల జాబితాను ఇప్పటికే తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధం చేసి చంద్రబాబునాయుడికి సమాచారాన్ని ఇచ్చారు. వీరందరినీ తొలగించి వారి స్థానాల్లో కొత్తవారిని నియమించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే సచివాలయంలో కీలకస్థానాల్లో ఉన్న పూనం మాలకొండయ్య, రేవు ముత్యాల రాజు, నారాయణ భరత్‌గుప్తా వంటి సీనియర్ ఐఎఎస్ అధికారులను విధుల నుంచి తప్పించి జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశాలు వెలువడ్డాయి. 12వ తేదీన ప్రమాణ స్వీకారం చేసేలోగా మరికొంత మందిని బదిలీ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మంత్రివర్గ కూర్పు పూర్తి అయిన తరువాత పూర్తి స్థాయి ప్రక్షాళన ఉంటుందని ప్రచారం జరుగుతోంది. వివిధ విభాగాల్లో పని చేస్తున్న కొందరు అధికారులు సెలవులపై వెళ్లడానికి, బదిలీల కోసం చేసిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచారు, మరికొందరు కేంద్ర సర్వీసులకు వెళ్లడానికి సిద్ధపడుతున్నారు. ఏ ఒక్కరికి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని మౌఖికంగా ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా కీలకమైన ప్రభుత్వ శాఖల్లో ఫైళ్లు తారుమారు కాకుండా చర్యలు తీసుకున్నారు. కంప్యూటర్లలో పాస్‌వర్డ్‌లను మార్చివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఫైళ్లను భద్రపరిచే బాధ్యతను పోలీసు అధికారులకు అప్పగించారు. ఇప్పటికే నలుగురు ఎస్పీలు, పది మంది డిఎస్పీలు వివిధ విభాగాల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఆయా శాఖల్లో జరిగిన లావాదేవీలపై, ఫైళ్ల కదలికలపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డికి వీరవిధేయులుగా పనిచేసిన ఏ ఒక్క అధికారిని వదిలిపెట్టేది లేదని ఇప్పటికే పలువురు నేతలు మీడియా సమావేశాల్లో స్పష్టం చేస్తున్నారు. కొడాలి నాని, వల్లభనేని వంశీ వంటి నేతల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయి. పలువురు విపక్ష నేతలపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కొడాలి నాని, అనిల్‌కుమార్ యాదవ్, అంబటి రాంబాబు, పేర్నినాని, రోజా వంటి నేతలు అసభ్య పదజాలంతో వ్యాఖ్యానాలు చేశారు. వీరిపై ప్రత్యేక దృష్టిసారించి ప్రతీకారం తీర్చుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ చర్య తీసుకుంటారోనని అటు అధికారుల్లో, ఇటు విపక్ష నేతలలో గుబులు పెరిగిపోతూ ఉంది. చంద్రబాబు తాను చెప్పినట్లు తన మార్కు మార్చుకుంటే వీరికి శంకరగిరి మాన్యాలు తప్పవని పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 08-06-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
శు.విదియ మ.3.56,
ఆరుద్ర రా.7.41,
వర్జ్యం ఉ.8.01-9.39
దు.ఉ.5.41-7.22,
శుభ సమయం : ఉ.7.30-8.10,
సా.5.35-6.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృషభం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ప్రయాణాలలో లాభాలు, పొందుతారు.

**మిథునం:** కొత్త వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు తీసుకుంటారు.

**కర్కాటకం :** కుటుంబ వివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. సంఘంలో ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**సింహం:** ఋణవత్తిడుల నుండి బయట పడతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు కొంత తొలగుతాయి.

**తుల :** ఆర్థిక లావాదేవీలు ఆశాజనకంగా ఉంటాయి. నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**ధనుస్సు:** విందు, వినోదాలు శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**కుంభం:** వివాహ, ఉద్యోగ యత్నాలకు అనుకూలిస్తాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వాహన సౌఖ్యం. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:07/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 104668
2nd Prize Rs.7000/- 29706
3rd Prize Rs.3500/-
12849 18153 30930 40291 62020
70218 71943 73641 75126 84755
4th Prize Rs.200/-
1605 2482 3894 4071 4078 4903 5608
8225 8402 9184
5th Prize Rs.100/-
0478 0651 1615 1868 2321 3956 3957
7877 8365 9197
6th Prize Rs.50/-
0248 2005 3869 4873 6424 7637 8716
0430 2210 3954 4882 6635 7648 9028
0511 2238 4056 5026 6762 7792 9114
0531 2303 4258 5147 6880 7796 9147
0600 2459 4311 5353 6904 7874 9208
0790 2568 4354 5415 6906 7941 9481
0833 2624 4433 5426 6935 8000 9652
0860 2692 4468 5529 6999 8047 9826
1154 2769 4489 5695 7280 8056 9861
1218 3113 4498 5766 7427 8089 9988
1299 3326 4586 5872 7435 8119
1571 3553 4600 5876 7489 8405
1945 3566 4653 5906 7542 8429
1946 3695 4761 5966 7544 8521
1963 3789 4823 6141 7618 8711

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 239689
2nd Prize Rs.7000/- 71975
3rd Prize Rs.3500/-
07055 11218 20118 20637 21820
22010 53482 56036 82541 86173
4th Prize Rs.200/-
1423 2324 2573 3141 3211 4414 4633
7064 8241 8376
5th Prize Rs.100/-
0442 1082 1535 2116 2459 4621 5767
8225 8321 9138
6th Prize Rs.50/-
0001 1548 2897 3742 5313 7407 9190
0011 1641 3070 3760 5390 7514 9196
0032 1725 3087 3860 5420 7690 9398
0088 1780 3116 3980 5450 7839 9455
0206 1925 3201 3990 5517 7844 9554
0449 2089 3253 4056 5699 7882 9565
0528 2096 3282 4465 6559 8029 9812
0582 2187 3355 4723 6627 8036 9836
0642 2188 3488 4797 6658 8113 9952
0674 2354 3541 4897 6695 8182 9976
0716 2417 3582 5029 6747 8253
0876 2440 3623 5174 7122 8583
1298 2525 3630 5199 7216 8645
1403 2677 3681 5234 7241 8648
1433 2797 3713 5240 7264 9078

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:07/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 127861
2nd Prize Rs.7000/- 38130
3rd Prize Rs.3500/-
03609 10103 13535 18882 22213
29321 45237 67623 70867 92722
4th Prize Rs.200/-
1338 1896 4643 6336 7637 7989 8173
8443 9550 9663
5th Prize Rs.100/-
0454 1658 2104 3636 4870 5794 6493
8675 8852 9125
6th Prize Rs.50/-
0068 1594 2735 4791 6356 7901 8881
0090 1675 2739 4811 6383 7905 8913
0161 1716 2760 4847 6390 8022 9072
0394 1882 2855 4915 6761 8039 9114
0467 1910 3117 5215 6904 8174 9413
0599 2015 3222 5326 7135 8204 9430
0610 2024 3268 5400 7201 8260 9499
0634 2036 3413 5403 7337 8263 9536
0635 2196 3750 5449 7454 8308 9649
0860 2285 4129 5611 7522 8381 9653
1032 2321 4180 5645 7531 8687
1202 2426 4268 5718 7534 8697
1455 2535 4308 5892 7659 8772
1495 2608 4637 6014 7823 8800
1512 2692 4699 6019 7834 8826

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 743346
2nd Prize Rs.7000/- 73726
3rd Prize Rs.3500/-
30271 35769 66212 67839 71697
74291 75201 78415 92542 97057
4th Prize Rs.200/-
0294 0684 1147 1540 3782 4028 7651
8838 9070 9966
5th Prize Rs.100/-
0956 2100 2853 5372 6077 6452 6949
7304 7936 9220
6th Prize Rs.50/-
0012 1366 3803 5038 6337 8148 9414
0133 1456 3810 5075 6526 8210 9481
0192 1773 3856 5221 6568 8296 9523
0236 2021 4005 5254 6637 8305 9569
0240 2026 4042 5330 6657 8357 9620
0260 2050 4261 5427 6732 8487 9682
0518 2309 4264 5561 7299 8488 9720
0622 2728 4689 5620 7303 8540 9755
0689 2811 4721 5800 7545 8575 9791
0693 2859 4723 5999 7565 8597 9884
0698 3143 4751 6070 7663 8609
0725 3151 4799 6163 7961 8625
0926 3401 4835 6238 8079 9181
1176 3467 4928 6255 8130 9345
1209 3795 4997 6269 8144 9375

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:07/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 441753
2nd Prize Rs.7000/- 04308
3rd Prize Rs.3500/-
06883 12814 13400 14065 42760
50648 62410 70412 70760 72762
4th Prize Rs.200/-
0252 2547 3315 3360 4006 7256 7717
7814 8363 9109
5th Prize Rs.100/-
2895 3643 4116 5595 6446 7152 7429
8814 9815 9885
6th Prize Rs.50/-
0156 1141 2753 4180 5703 7071 8749
0199 1301 2786 4237 5802 7222 8888
0235 1336 2810 4354 6063 7293 8921
0254 1375 2811 4480 6201 7477 9018
0416 1425 3028 4504 6205 7695 9168
0442 1437 3077 4508 6355 7696 9306
0542 1716 3247 4593 6400 7773 9314
0553 1896 3356 4742 6643 7923 9518
0561 1906 3374 5191 6683 7938 9662
0724 2074 3701 5228 6766 7980 9710
0725 2169 3703 5284 6773 7981
0857 2328 3807 5386 6805 8035
0910 2477 4064 5522 6889 8304
0960 2705 4075 5527 6896 8362
1112 2739 4164 5624 6934 8639

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 292554
2nd Prize Rs.7000/- 11954
3rd Prize Rs.3500/-
05147 10064 16302 19670 39603
63841 71802 72626 83832 91078
4th Prize Rs.200/-
0242 1853 4430 4894 5968 7215 7479
7857 8418 9033
5th Prize Rs.100/-
0657 0786 1098 3146 3669 6481 6492
6781 7969 8623
6th Prize Rs.50/-
0528 2000 3177 5426 6432 8050 9135
1056 2031 3711 5474 6561 8090 9210
1096 2113 3829 5576 6625 8210 9273
1227 2138 4027 5717 6733 8246 9371
1322 2182 4182 5827 7057 8304 9484
1477 2244 4196 5839 7134 8382 9587
1490 2301 4201 5953 7175 8440 9600
1512 2314 4559 6024 7209 8451 9854
1532 2418 4605 6078 7542 8544 9900
1593 2563 4612 6115 7561 8556 9946
1703 2573 4969 6196 7649 8842
1781 2642 5128 6274 7690 8962
1804 2827 5282 6350 7703 8983
1871 2933 5379 6356 7958 8992
1888 3171 5393 6415 8025 9123

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:07/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 922518
2nd Prize Rs.7000/- 94327
3rd Prize Rs.3500/-
27081 36296 40901 43373 54822
75570 76002 84313 96790 97168
4th Prize Rs.200/-
0232 3316 3404 4314 5883 6078 6097
7288 8119 9062
5th Prize Rs.100/-
0505 0514 3002 5145 5815 7629 7906
8252 8580 9455
6th Prize Rs.50/-
0067 2453 4261 5301 6788 8186 9252
0071 2454 4291 5340 6837 8335 9346
0157 2944 4318 5413 6849 8337 9572
0544 3007 4359 5517 7131 8421 9699
0830 3098 4363 5672 7427 8452 9772
0911 3232 4500 5759 7523 8683 9830
0939 3241 4703 5792 7536 8771 9840
0965 3291 4788 5821 7540 8801 9917
1285 3395 4828 5993 7564 8885 9946
1453 3590 4951 6082 7618 8917 9999
1547 3868 5007 6160 7825 9018
1773 3885 5066 6257 7829 9039
1795 4066 5116 6272 7894 9107
2151 4178 5193 6496 8017 9113
2342 4195 5266 6706 8033 9140

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 187459
2nd Prize Rs.7000/- 46639
3rd Prize Rs.3500/-
05240 13572 24971 27639 59297
66217 75532 91324 97234 97778
4th Prize Rs.200/-
1819 2115 2172 2950 3511 3869 5206
6472 7758 8030
5th Prize Rs.100/-
0637 1853 2057 5929 6065 7171 8139
8271 8394 8836
6th Prize Rs.50/-
0247 1290 2605 4592 5530 7089 9118
0323 1527 2684 4776 5575 7249 9135
0477 1535 2796 4811 5683 7371 9240
0555 1565 2870 4832 5749 7385 9288
0584 1883 3020 4848 5894 7573 9328
0594 1959 3093 4870 5978 7662 9418
0662 1966 3096 4873 6353 7812 9628
0801 2004 3252 4879 6466 7913 9683
0889 2192 3272 5103 6653 8111 9882
0920 2308 3344 5145 6689 8306 9933
0934 2434 3755 5317 6701 8337
1017 2456 3841 5409 6712 8525
1170 2461 4220 5412 7064 8615
1192 2532 4331 5474 7075 8849
1241 2582 4476 5490 7076 8993

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:07/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 752516
2nd Prize Rs.7000/- 66982
3rd Prize Rs.3500/-
07797 19776 20613 32579 44614
61929 62463 86661 88202 98076
4th Prize Rs.200/-
0296 0582 2498 3910 5028 5035 6067
8966 9218 9989
5th Prize Rs.100/-
0491 1306 1952 3723 5074 5467 6113
6811 8593 8728
6th Prize Rs.50/-
0042 1968 3402 5557 6749 8036 9207
0307 2144 3676 5609 6799 8137 9252
0347 2229 3718 5710 6959 8176 9328
0449 2279 3781 5763 6969 8244 9549
0539 2375 4331 5912 6981 8342 9640
0545 2406 4345 5982 7311 8486 9702
0616 2481 4518 6014 7316 8628 9817
0630 2494 4634 6161 7453 8698 9926
1108 2503 4694 6175 7528 8713 9933
1147 2527 4750 6210 7569 8752 9988
1221 2712 5145 6300 7608 8757
1225 2853 5212 6491 7629 8818
1357 2952 5275 6504 7862 8850
1365 3149 5279 6545 7880 8921
1666 3225 5510 6647 7953 9006

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 165946
2nd Prize Rs.7000/- 34761
3rd Prize Rs.3500/-
02524 06758 19210 22555 27745
31404 33227 58408 59191 76404
4th Prize Rs.200/-
1301 1947 3457 3988 4574 5259 5415
5746 8540 9624
5th Prize Rs.100/-
0886 2371 3610 5378 5634 6270 6815
8661 8728 9842
6th Prize Rs.50/-
0050 2513 4067 5623 7232 7829 9161
0381 2851 4213 5715 7255 7988 9269
0548 2987 4235 5849 7264 8098 9301
0852 3093 4375 5882 7330 8278 9342
0887 3137 4416 6126 7370 8314 9455
1053 3258 4428 6249 7393 8438 9474
1472 3270 4453 6366 7427 8531 9634
1725 3391 4467 6605 7536 8681 9662
1737 3400 4481 6658 7555 8682 9668
1825 3408 5014 6713 7567 8819 9860
1914 3524 5023 7001 7600 8820
2093 3537 5155 7017 7602 8828
2160 3647 5198 7111 7688 8930
2396 3746 5269 7123 7705 9027
2444 3901 5557 7187 7779 9038

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:07/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 971214
2nd Prize Rs.7000/- 93875
3rd Prize Rs.3500/-
14770 25348 25790 47277 58307
58533 69208 69453 71761 82907
4th Prize Rs.200/-
0377 1564 3903 4123 4698 6463 6851
7093 9160 9245
5th Prize Rs.100/-
0598 1120 4346 4818 5735 6642 6645
8346 9799 9843
6th Prize Rs.50/-
0001 1092 2640 4228 5904 7226 8892
0113 1238 2775 4243 5995 7606 8930
0190 1300 2807 4440 6017 7665 9272
0251 1322 3066 4545 6048 7734 9281
0393 1339 3186 4666 6049 7750 9324
0419 1625 3198 4715 6077 7831 9428
0582 1652 3231 4758 6220 8086 9431
0861 1684 3286 4915 6315 8208 9728
0880 1734 3718 4966 6490 8259 9729
0983 1911 3758 5133 6528 8260 9812
1002 2011 3777 5215 6920 8290
1003 2151 3900 5245 6943 8567
1006 2163 3959 5419 6988 8647
1047 2316 4088 5520 7004 8652
1090 2482 4128 5562 7009 8739

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 681866
2nd Prize Rs.7000/- 46854
3rd Prize Rs.3500/-
13737 24729 35959 46142 57918
68494 79150 81232 92203 92655
4th Prize Rs.200/-
0701 1702 1722 1854 2091 3222 3402
5585 7881 9440
5th Prize Rs.100/-
0138 0176 1526 2141 3428 5688 6530
7033 7144 8795
6th Prize Rs.50/-
0040 1769 3345 4542 5791 7283 9251
0086 1816 3417 4602 5800 7355 9328
0169 1909 3487 4606 5892 7439 9435
0209 1968 3603 4861 6105 7576 9457
0456 2031 3637 4967 6229 7752 9468
0504 2058 3777 5047 6505 7753 9551
0615 2065 3789 5107 6507 7806 9574
0726 2254 3827 5118 6626 7980 9884
0785 2289 3879 5166 6751 8091 9923
0944 2641 3964 5267 6911 8140 9951
0993 2663 4093 5304 6931 8188
1332 2910 4313 5398 6987 8280
1359 3082 4357 5432 7021 8329
1450 3256 4462 5556 7146 8651
1453 3319 4474 5741 7150 9133

08-6Pg3exHMNWJQE.qxd OK:08-6Pg3exHMNWJQE.qxd 1/1/02 7:39 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
8-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 129 పేజీలు: 12 వెల: 6.50

కాపు జెఎసి నేతల ఆత్మీయ సమ్మేళనం 5
రెబల్ అభ్యర్థి మద్దతుతో 100కు చేరిన కాంగ్రెస్ సీట్లు

# నరేంద్ర మోడీ దూరదృష్టితో భారత్ నం-1



## ఎన్డీఏ ఎంపీల సమావేశంలో ప్రధాని మోడీకి చంద్రబాబు ప్రశంసలు

### మోడీ నేతృత్వంలో అగ్రదేశాల సరసన నిలిచామని కితాబు

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ దూరదృష్టితో చేపట్టే కార్యచరణ అత్యంత శక్తివంతంగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నారా స్పష్టం చేసారు. రాష్ట్రంలో టీడీపీ,జనసేన,బిజెపి ఘన విజయం సాధించడానికి ప్రధాని నరేంద్రమోడీ సహకారమే కీలకమన్నారు.ఆయనకు దేశవ్యాప్తంగా ప్రతిష్ట,గుర్తింపు ఉన్నాయన్నారు.ఢిల్లీలోని పాత పార్లమెంటు భవనంలో శుక్రవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటు సభ్యుల సమావేశంలో చంద్రబాబు ఉద్వేగంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు అత్యంత గుర్తించదగిన స్థాయిలో ఉండాలనే లక్ష్యం మోడీదన్నారు.ఇప్పటికే ఆయన నేతృత్వంలో భారత్ అగ్రరాజ్యాల సరసన నిలించిందన్నారు.దేశం ప్రపంచమంతా వెలుగొందుతున్న తరుణంలో మూడో సారి ప్రధానిగా మోడీ రావడం ప్రశంసనీయమన్నారు.సరైన సమయంలో సరైన నాయకత్వం భారత్‌కు అందివచ్చిందన్నారు. ఎన్నికల ప్రచారం నుంచి చివరి వరకు మోడీ కష్టపడ్డారన్నారు.ఏపీలోను మూడు బహిరంగ సభలు, ర్యాలీల్లో పాలొన్నారన్నారు.ఆయన ప్రసంగాలు తెలుగు ప్రజలను చైతన్యవంతం చేసాయన్నారు.వాస్తవాలు ప్రజలకు మోడీ వివరించారన్నారు.రాష్ట్రంలో సంక్షేమం పేరిట జరుగుతున్న మోసాలను మోడీ ప్రజలందరికి అవగతం చేసారన్నారు. రాష్ట్రంలో మోడీ సహకారంతో 90శాతం స్థానాలు గెలిచామ >>2

# పవన్ కల్యాణ్ అంటే పవనం కాదు.. తుఫాన్

## - నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 7:** జనసేనాని అధినేత పవన్ కల్యాణ్‌పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. పవన్‌కల్యాణ్ అంటే పవనం కాదు. ఓ తుఫాన్ అని ఆకాశానికిఎత్తారు. ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లోజరిగిన ఎన్డీయే పక్షాల సమావేశంలో మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ ఎపి అసెంబ్లీ >>2



శుక్రవారం ఎన్డీఏ పార్లమెంటరీ పక్ష నేతగా ఎన్నికైన మోడీకి స్వీట్లు తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# మోడీ వెంటే కలిసి నడుస్తాం..

## -బీహార్ సిఎం నితీశ్

**న్యూఢిల్లీ, జూన్ 7:** ఎన్డీయె పక్షనేతగా ప్రధాని మోడీ పేరును రాజ్‌నాథ్‌సింగ్ ప్రతిపాదించగా బీహార్‌సిఎం నితీశ్‌కుమార్, మిగతా ఎన్డీఎ పక్ష సభ్యులు మోడీని బలపరిచారు. ఈ సందర్భంగా నితీశ్ మాట్లాడుతూ ఏ సందర్భంలోనైనా మేం మీతోనే ఉంటాం. ఇండియా కూటమి నేతలు ఈసారి పొరపాటున గెలిచారు. దేశం కోసం వారేమైనా చేశారా? వారంతా వచ్చే >>2

# ఎన్డీయె నేతగా మోడీ ఏకగ్రీవం

### రాష్ట్రపతికి మద్దతు లేఖలు అందించిన వివిధ పార్టీల నేతలు
### ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మోడీకి ముర్ము ఆహ్వానం
### 9 సాయంత్రం 6 గంటలకు ప్రమాణ స్వీకారం
### పాత పార్లమెంటు భవనంలో జరిగిన సమావేశానికి హాజరైన చంద్రబాబు, పవన్ సహా ఎన్డీయె పక్ష నేతలు

**న్యూఢిల్లీ, జూన్ 7:** ఎన్డీయే కూటమి అభ్యర్థిగా మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీప్రమాణ స్వీకారంచేయనున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఆయన ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఇందులోభాగంగానే శుక్రవారం ఎన్డీయే పార్లమెంటరీసమావేశం తర్వాత నేరుగా రాష్ట్రపతి భవన్‌కువెళ్లి ద్రౌపది మర్మును కలిసారు. ఎన్టీయే పక్షాలు తనను ఏకగ్రీవంగా పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నుకున్న తీర్మానాన్ని అందచేసారు. ఎన్డీయే పక్షాల మద్దతు లేఖలను >>2



రాష్ట్రపతి ఇచ్చిన పత్రాన్ని చూపుతున్న మోడీ

# కేబినెట్‌లోకి ఎవరెవరు?

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టీడీపీ. జెఎస్పీ,బిజెపి కూటమి సార్వత్రిక ఎన్నికల్లో నెగ్గి రాష్ట్రాధికార పగ్గాలను అందుకోనున్నాయి.కూటమి నేత చంద్రబాబు ఈ నెల 12న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీతో సహా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానాలు అందాయి. ఈ పరిణామాల నడుమ కొత్త మంత్రివర్గంపై అనేక ఉహగానాలు విన్పిస్తున్నాయి, చంద్రబాబు తన కొత్త కేబినెట్‌లో టీడీపీతో పాటూ జనసేన, బీజేపీలు అవకాశం కల్పిస్తారంటున్నారు.దీంతో ఈ మంత్రివర్గంలో ఎవ్వరికి చోటు దక్కుతుందనే చర్చ జరుగుతుంది.ప్రస్తుత పరిస్దితులను బట్టి సామాజిక వర్గ సమీకరణను దృష్టిలో ఉంచుకుని బాబు మంత్రివర్గం కూర్పుచేస్తారంటున్నారు.ఒక విధంగా చంద్రబాబు సీనియర్లతో పాటుగా మహిళలు, యువతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యాలయ వర్గాల సమాచారం .ఇప్పటికి కొందరికి మంత్రివర్గంలో స్దానం కల్పించే దిశలో ఆలోచన జరుగుతుంది.కచ్చితంగా వీరికే మంత్రి పదవి దక్కుతుందని చెప్పలేమని పార్టీ వర్గాల సమాచారం. జిల్లాలవారీగా మంత్రివర్గంలో అవకాశం దక్కే నేతలు ఎవరు అనేది అంశానికి సంబంధించి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా విషయానికి వస్తే అచ్చెన్నాయుడు (టెక్కలి), బెందాళం అశోక్ (ఇచ్చాపురం),కొండ్రు మురళి (రాజాం) పేర్లు వినిపిస్తున్నాయి. విజయనగరం జిల్లాలో కిమిడి కళా వెంకట్రావు (చీపురుపల్లి), బేబీ నాయన (బొబ్బిలి),గుమ్మడి సంధ్యారాణి(సాలూరు) ల పేర్లు తెరపైకి వచ్చాయి. విశాఖపట్నం జిల్లాలో బండారు సత్యనారాయణమూర్తి (మాడుగల), గంటా శ్రీనివాసరావు (భీమిలి), వెలగపూడి రామ కృష్ణబాబు (విశాఖపట్నం తూర్పు), అయ్యన్న పాత్రుడు(నర్సీపట్నం), పల్లా శ్రీనివాసరావు (గాజువాక), వంగలపూడి అనిత (పాయకరావుపేట)లు రేసులో ఉన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి యనమల రామకృష్ణుడు (ఎమ్మెల్సీ), నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం), జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట), బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్) పేర్లు వినిపిస్తున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా విషయానికే వస్తే పితాని సత్యనారాయణ (ఆచంట), నిమ్మల రామానాయుడు (పాలకొల్లు), రఘురామ కృష్ణరాజు (ఉండి) పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. కృష్ణాజిల్లా నుంచి పార్థసారథి (నూజివీడు), గద్దె రామ్మోహన్ (విజయవాడ తూర్పు ), కొల్లు రవీంద్ర (మచిలీపట్నం), బోండా ఉమ (విజయవాడ సెంట్రల్), శ్రీరాం తాతయ్య. (జగ్గయ్యపేట)లు రేసులో ఉన్నారు. గుంటూరు జిల్లా నుంచి కన్నా లక్ష్మీనారాయణ (సత్తెనపల్లి), నక్కా ఆనందబాబు (వేమూరు), తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ)ల పేర్లు కూడా పరిశీలనలో ఉండొచ్చు. మంగళగిరి నుంచి గెలిచిన నారా లోకేష్ మంత్రివర్గంలో చేరడంపై స్పష్టత లేదు,ఆయనకు పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశం ఉందంటున్నారు.

> అచ్చెన్నాయుడు, బెందాళం అశోక్, కొండ్రు మురళి, కిమిడి కళావెంకట్రావు, గుమ్మడి సంధ్యారాణి ప్రభృతులకు లభించే అవకాశం
>
> మంగళగిరి నుంచి ఎన్నికైన లోకేష్ చేరికపై ఇంకా లభించని స్పష్టత



# కొత్త సిఎస్‌గా నీరబ్ కుమార్

## బాధ్యతల స్వీకారం

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు.సీనియర్ ఐఏఎస్ అధికారి నీరభ్ కుమార్ ప్రసాద్. ఈ సందర్భంగా కొత్త సీఎస్‌ను ఆశీర్వదించారు విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం వేదపండితులు. కొత్త సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వివిధశాఖల అధికారులు ఈ సందర్భంగా సీఎస్ నీరభ్ కుమార్ >>2

# ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు

## బహిరంగసభ వద్ద భారీ భద్రత

**అమరావతి, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈనెల 12న ప్రమాణస్వీకారం చేస్తున్న కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరువుతున్నందున బహిరంగ సభ కార్యక్రమాలు పకద్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నిరభ్‌కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి తాడేపల్లిలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో సిఎంప్రమాణ స్వీకారం ఏర్పాట్లపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు, డిజిపి హరీష్‌కుమార్ గుప్తాతో కలిసి ప్రాథమిక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ నిరభ్‌కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ, బహిరంగ సభ కార్యక్రమం ఏర్పాట్లకు సంబంధించి తాడేపల్లిలోని ఎయిమ్స్‌కు వెనుకవైపు ఉన్న స్థలాన్ని, కేసరపల్లి ఐటి పార్క్‌వద్ద స్థలాన్ని (గన్నవరం ఎయిర్‌పోర్టు వద్ద) పరిశీలించటం జరిగిందని తెలుపుతూ, వీటిలో ఒక స్థలాన్ని బహిరంగ సభ ఏర్పాట్లకు పరిగణలోకి తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభ ఏర్పాట్లకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై అధికారులు వెంటనే సమాయత్తం కావాలని తెలిపారు. వర్ష సూచనను దృష్టిలో పెట్టుకుని సభావేదిక రెయిన్ ప్రూఫ్‌తో ఏర్పాటు చేయాలని అన్నారు. వాహనాల పార్కింగ్, బ్యారికేడ్‌లు పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. మంచినీరు, శానిటేషన్, తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ముగిసేవరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. కార్యక్రమం విజయవంతానికి డ్యూటీలు కేటాయించిన అధికారు >>2



# వల్లభనేని వంశీ ఇంటిపై దాడి

## ఉద్రిక్తత,పోలీసు పికెటింగ్

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని వైకాంగ్రెస్‌నేత.మాజీ ఎంఎల్ఏ వల్లభనేని వంశీ ఇంటి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది.నాలుగు కార్లలో వంశీ ఇంటి వద్దకు వచ్చిన కొంతమంది యువకులు, ఆయన ఇంటిపై దాడికి ప్రయత్నించారు. వంశీ ఇంట్లోనే ఉన్నాడన్న సమాచారంతో గేట్లు పగులగొట్టే ప్రయత్నం చేసారు. కర్రలు,రాళ్ళతో దాడికి దిగబోయారు. వంశీని,అతని కుటుంబ సభ్యులను పరుష పదజాలంతో దూషించారు.భారీగా యువకులు చేరుకోవడంతో స్ధానికంగా ఉద్రిక్తత నెలకొంది. ఈ సమాచారమందు >>2

# ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాం



### వెంకన్న ఆశీస్సులందుకున్నా, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎంకెమీనా

**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు సజావుగా నిర్వహించామని, ఓట్ల లెక్కింపు కూడా ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్‌మీనా తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిందన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఎన్నికలు పూర్తిచేశామని చెప్పారు. ఎన్నికలు సాఫీగా పూర్తికావడంతో వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకునేందుకు తిరుమలకు వచ్చి శుక్రవారం వేకువజామున స్వామివారి అభిషేకసేవలో కుటుంబసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ నుండి ఆలయంలోనికి చేరుకున్న మీనా కుటుంబం తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి అభిషేక సేవలో పాల్గొన్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ముగ్గురు ఐఎఎస్‌ల బదలీ

## భరత్ గుప్తా, ముత్యాలరాజు, పూనం మాలకొండయ్యను బదలీ చేస్తూ ఉత్తర్వులు జారీ



**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ముఖ్యమంత్రి కార్యాలయం(సీఎంవో) పనిచేస్తున్న ముగ్గురు కీలక ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు.వారి ముగ్గురిని బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్వర్వులు జారీ చేసారు.సీఎంవోలో పని చేసే పూనం మాలకొండయ్య, నారాయణ్ భరత్ గుప్తా, రేవు ముత్యాలరాజులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బదిలీ చేస్తూ వీరు ముగ్గురిని వెంటనే సాధారణ పరిపాలనా విభాగానికి(జీఏడీ) రిపోర్టు చేయాలని ఆదేశించారు. బదిలీ అయిన ముగ్గురు ఐఏఎస్‌లు అపధర్మ సీఎం జగన్‌కు సన్నిహితంగా ఉన్నారని టీడీపీ, దాని మిత్రపక్షాలు ఆరోపించాయి.ఒక్కరు,ఇద్దరుపై టీడీపీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఎన్నికల విధుల దూరంగా ఉండే అధికారులైనందున ఇసి వీరిపై స్పందించలేదంటారు. ఈ క్రమంలో రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్ పార్టీ పరాజయం పాలైంది.ఆయన తన పదవికి రాజీనామా చేసి అపధర్మముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.ఈపరిణామల నడుమ పూనంమాలకొండయ్య,నారాయణ్ భరత్ >>2

# గన్నవరం వద్ద ప్రమాణ స్వీకారం

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఈ నెల 12వ తేదీ ఉదయం 11.27 నిమి షాలకు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు టీడీపీ రాష్ట్రఅధ్యక్షుడు కింజరపు అచ్చెన్న నాయుడు శుక్రవారం సాయంత్రం తెలిపారు. ప్రధానినరేంద్రమోడీ, ఎన్డీయేకూటమి >>2

# ప్రక్షాళనా..ప్రతీకారమా!

**మురళీధర్ శ్రీవాస్తవ/ అమరావతి**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుక్షణం నుంచి పరిపాలనలో మార్పులు తీసుకురావడానికి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని సెలవుపై పంపించి నీరబ్‌కుమార్‌ను ఆయన స్థానంలో నియమించారు. సచివాలయంలో కీలకంగా వ్యవహరిస్తున్న సీనియర్ ఐఎఎస్‌లకు స్థానచలనం కలిగించారు. అదేవిధంగా పలు విభాగాల అధిపతులపై చర్యలకు కూడా రంగం సిద్ధం చేస్తున్నారు. పార్టీ ఘనవిజయం సాధించిన తరువాత చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తనలో మారిన చంద్రబాబును చూస్తారు అని ఆయన పరోక్షంగా హెచ్చరిక సందేశాన్ని ఇచ్చారు. బ్యూరోక్రాట్ పాలన ఉండదని, రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ఇందులో భాగంగానే తనను కలవడానికి వచ్చిన సిఐడి చీఫ్ సంజయ్, విజిలెన్స్ డిజీ కొల్లి రఘురామిరెడ్డి, గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌లకు తనను కలిసే అవకాశం ఇవ్వలేదు. సాధారణంగా ప్రభుత్వం మారినప్పుడు వివిధ విభాగాల అధిపతులు కాబోయే ముఖ్యమంత్రిని గౌరవంగా కలవడం ఆనవాయితీ. అయితే ఈ ఆనవాయితీని చంద్రబాబు ఆయన రాజకీయ జీవితంలో తొలిసారి పక్కన పెట్టారు. విజయం సాధించిన తరువాత చెప్పిన రాజకీయ పాలనకు ఈ ఘటన అద్దం పట్టింది. దీనితో ప్రక్షాళనలో ఎక్కువ శాతం ప్రతీకారం ఉంటుందని భావిస్తున్నారు. ఇదే గతంలో చంద్రబాబునాయుడు అయితే అందరినీ మర్యాదపూర్వకంగా కలిసే అవకాశం కల్పించి ఆ తరువాత వారిపై చర్య తీసుకునే వారు. ఈ ఘటనతో సివిల్ సర్వీస్ అధికారుల్లో చర్చ ప్రారంభం >>2

> పాలనా యంత్రాంగంలో భారీ మార్పులకు శ్రీకారం
>
> జగన్ అనుకూలురపై చర్యలకు సిద్ధం
>
> పలువురు సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్‌లకు స్థానచలనం

# పిన్నెల్లికి హైకోర్టులో ఊరట

## మధ్యంతర బెయిల్ పొడిగిస్తూ ఆదేశాలు

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. మధ్యంతర ముందస్తు బెయిల్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈవీఎం ధ్వంసం సహా మరో మూడు కేసులు పిన్నెల్లిపై పల్నాడు పోలీసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసుల్లో గతంలో ఇచ్చిన మధ్యంతర ముందస్తు బెయిల్‌ను పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. వచ్చే గురువారం వరకు మధ్యంతర బెయిల్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈవీఎం ధ్వంసం కేసులో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి ముందస్తు మధ్యంతర బెయిల్‌పై విచారణ జరిపింది. వచ్చే గురువారం వరకు >>2

వార్త


సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.

-సర్‌జె రొనాల్డ్స్

# విద్యావ్యాపారం!

నాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. విద్యనేకాదు విద్యార్థులతో సహా ఏకంగావిద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నది. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. రోజురోజుకు ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం విస్తరించి వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు, అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయనాయకులు నేరుగా భాగస్వాములవుతున్నారు. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాడు ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వరంగంలో కూడా అంతోఇంతో పటిష్టంగా నడిచేవి. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అసమర్థత, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించి రాజకీయ జోక్యంతో విద్య నానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. బీదాబిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లో దొరుకుతుందనే నమ్మకంతో ఆవైపే మొగ్గుచూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతి లేనివారు మరోదారి లేక విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. కనీస మౌలిక వసతులు లేవు. కేంద్ర విద్యాశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో పద్నాలుగు లక్షల ఎనభైతొమ్మిదివేల పాఠశాలల్లో ఇరవైఆరున్నర కోట్ల మంది చదువుకుంటున్నారు. అధికశాతం పాఠశాలలు రకరకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. పన్నెండువేలకుపైగా ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని అధికారికంగానే కేంద్రప్రభుత్వం ఆ మధ్యరాజ్యసభలో వెల్లడించింది. ఐదులక్షలకుపైగా పాఠశాలల్లో మంచినీటి వసతి సైతం కరవైంది. విద్యాహక్కు ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వరంగ సంస్థలు ప్రభుత్వపాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించామని చెబుతున్నా అవి వినియోగంలో లేవని భారత్ కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ (కాగ్)నివేదిక స్పష్టంచేసింది. ఇలాంటి కారణాలతో ఎందరో ముఖ్యంగా బాలికలు చదువుకు మధ్యలోనే మంగళం పాడుతున్నారని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇక దీనినిఆసరాగా చేసుకొని ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరించిపోతున్నది. ఫీజుల వసూళ్లకు అదుపేలేకుండాపోతున్నది. ప్రస్తుతం ఇంటర్మీడియేట్ రెండేళ్లకు ఐదు నుంచి ఇరవై లక్షల వరకు వసూలు చేస్తున్నారంటే పరిస్థితి ఏస్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఎల్‌కెజి నుండి రకరకాల పేర్లతో లక్షలాది రూపాయలు వసూలుచేస్తున్నారు. అయినా ఈదుర్మార్గపు వ్యాపారానికి అడ్డు కట్టవేయలేకపోతున్నారు. ప్రభుత్వాలు ఏమిచేయడంలేదని చెప్పడంలేదు. ప్రభుత్వ పథకాలు ఆశయాలు కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలే కారణమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా యేటా వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. అన్నిపాఠశాలల్లో కలిపి ఒకటో తరగతిలో దాదాపు నలభై లక్షల మందికిపైగా చేరుతున్నారు. వీరిలో యాభై శాతం కూడా ఇంటర్మీడియేట్ దాటి డిగ్రీస్థాయికి చేరుకోలేకపోతున్నారు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్యాస్థాయిలోనే చదువుకు స్వస్తిచెప్పిన లక్షలాది మంది బాలబాలికలున్నారు. దీనికితోడు మొన్న కరోనా రక్కసి సృష్టించిన బీభత్సంతో బడిబాటవదిలిపెట్టినవారు దేశవ్యాప్తంగా లక్షల్లోనేఉన్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీపాఠశాలల్లో చేర్చేందుకు ఎన్ని ప్రోత్సాహకాలు ప్రకటించి ప్రయత్నం చేస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు రావడంలేదు. మౌలిక వసతుల విషయంలోనేకాదు విద్యాబోధనకు అవసరమైన అర్హతకలిగిన ఉపాధ్యాయులు లేరనేచెప్పొచ్చు. తెలంగాణ రాష్ట్రం వరకు పరిశీలించినా పదివేలకుపైగా ఉపాధ్యాయపోస్టులు ఖాళీగా ఉన్నట్లుఅంచనా. ఈ ఖాళీని దృష్టిలో ఉంచుకొని తాత్కాలికంగా బోధనా సిబ్బందిని నియమించినా లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. ఏడున్నర దశాబ్దాలు గడిచిపోయినా అందరికి విద్య అందించాలనే లక్ష్యం కనుచూపుమేరలో సాధించే అవకాశాలు కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు. మానవ జాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్లనుంచి పద్నాలుగేళ్ల బాలబాలికలందరికి ఉచితవిద్య అందించాలనే కార్యక్రమం పదేళ్లలో పూర్తిచేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు సంకల్పించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. కానీ ఆశించిన ఫలితాలు చేకూరలేదు. ఇప్పటికైనా పాలకులుకళ్లుతెరవాలి. బాల బాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థ ను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసం కాదు. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు రూపొందించాలి. జీవనానికి ఉపయోగపడే విధంగా విద్యావిధానానికి రూపకల్పనచేయాలి. ఈ విద్యావ్యాపారాన్ని ఆపక పోతే భవిష్యత్‌లో ఎలాంటి విపత్కర పరిణామాలు చోటుచేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి. కొత్తచట్టం సంగతి అటుంచి ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా అమలుకు కృషి జరగాలి.

కీర్తి అత్తరులాంటిది. పైపైన చల్లుకోవాలే కానీ తాగుతూ కూచోకూడదు.



హరివంశ రాయ్ బచన్

గతంలోని వైఫల్యాలు భవిష్యత్తులో విజయాలకు మార్గం సుగమం చేస్తాయి.



లోవెల్

# సంక్షోభంలో యువజనుల సంక్షేమం!

**దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేని పరిస్థితుల్లో కూలీకివెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకోస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. ఏ ఆధారం లేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు.**

దామెర్ల సాయిబాబ

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటబట్టడం లేదు. మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. దేశంలో కోట్లాది మంది యువతీయువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నారనేది ప్రజలకు తెలియందికాదు. వారిలో నూతనోత్సాహాన్ని నింపి జీవితం పట్ల ఆశలురేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి కూడా పాలకపెద్దలకు తెలియందికాదు. కానీ ఆవైపు అడుగులు వేయరు. ప్రతి విషయంలోనూ రాజకీయంగా ఎలా లాభపడాలనే ఆలోచనతోనే నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. అందుకే ఈ సమస్య యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మధనపడుతుంటారు. ఆధునిక, అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్ర, సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని ఎంచుకొని శక్తియుక్తులు, ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాళంపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకం. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయవలసిన పవిత్ర బాధ్యత యువజన భుజస్కంధాలపై ఉందని, సమాజాన్ని ముందుకు నడిపేది, కొత్త మార్పులకు, జాతి వికాసానికి చేతులుకలిపి దోహదం చేసేది యువజనులేననే విషయం తెలియందికాదు. కానీ కాగితాలపై కలల విన్యాసాలతో సిద్ధించేవి కావనే విషయం కూడా పాలకపెద్దలకు తెలియందికాదు. మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని ఏనాటి నుంచో మేధావులు చెప్తున్నా ఆ కోణంలో చర్యలు చేపట్టలేకపోతున్నారు. చాలా మంది విషయంలో చదివే చదువులకు, జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఒకే చోట నీరు నిలిచిపోతే పాచిపడుతుంది. ఎలాంటి మార్పులు చేర్పులకు నోచుకోని పాఠ్యపుస్తకాలు, బోధన ఆ దుస్థితికే చేరుతుందనే విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మూడు సంవత్సరాలకు ఒకసారి అయినా సిలబస్‌ను సమగ్రంగా సంస్కరించాలని జాతీయ విజ్ఞాన సంఘం ప్రతిపాదనలను పట్టించుకున్నవారే లేరు. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో హోంగార్డు, పోలీసు ఉద్యోగాలకు, అంతకంటేతక్కువస్థాయి ఉద్యోగాలకు వెళ్లుతున్నారు. ఒకరిద్దరు కాదు. వేల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు హాజరయ్యేందుకు సంసిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొందరు ఇంజనీరింగ్ పట్టభద్రులతోసహా పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన వారు కూడా ఈ ఉద్యోగానికి ఎగబడుతున్నారు. ఆ చిన్నపాటి కొలువులకు కూడా లక్షలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధమవుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. దళారుల చేతిలో మోసపోయినవారెందరో ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్యం, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఆ దిశలో అడుగులు వేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇప్పటికే గ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. లక్షలాది రూపాయలు వ్యయం చేస్తున్నారు. దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తి కొలదీ ప్రయత్నాలు చేస్తున్నారు. పరీక్షలు ఎంతఆలస్యమైతే

## ఒక్క మాట

ఆ కోచింగ్ సెంటర్లకు అంత లక్ష్మీప్రసన్నం ఉంటుంది. ఏది ఏమైనా ఎలాంటి అవకతవకలు లేకుండా దళారులకు అవకాశం లేకుండా ఈ ఉద్యోగుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేందుకు పాలకులు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు. గతంలో కూడా చేశారు. కానీ శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులు ఏదోఒక రూపంలో ఎక్కడోఒక చోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేయకమానరు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రభుత్వపరిధిలో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసినంతమాత్రాన ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకదు. ఒక్క తెలంగాణలోనేకాదు. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా కోట్లాదిమంది యువతీ యువకులు జీవనోపాధి కోసం రోడ్లపై ఎదురుచూస్తున్నారు. వీరందరికి అటు కేంద్రప్రభుత్వం కానీ, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కానీ ఉద్యోగాలు కల్పించడమనేది సాధ్యమయ్యే పనికూడా కాదు. అలా కోరుకోవడం కూడా ఏమాత్రం సమంజసం కాదు. యువత భవిష్యత్ గూర్చి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చే నేతలుఆచరణకు వచ్చేసరికి మొండిచేతులు చూపుతున్నారు. యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు. యువజన శక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ ఉపన్యాసాలు ఇస్తూ దేశవ్యాప్తంగా యువజన సంక్షేమం కోసం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు లక్షలాది కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. అయినా ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. యువజనులే కాదు. ఉన్నత చదువులు అభ్యసించిన యువతీయువకులు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. చివరకు దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేని పరిస్థితుల్లో కూలీకివెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంత లో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పని చేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకోస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. ఏ ఆధారం లేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇక పోతే మెడికల్ ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీ యువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ఈ దేశ ప్రజల ధనంతో ఇక్కడ చదువుకున్నామన్న విషయం వారికి కూడా తెలుసు. ఇక్కడి ప్రజల డబ్బుతో చదివి, ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్నిమరింత పెంపొందించుకుని అక్కడి ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో భారత దేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. 2022-23లో దేశదేశాల నుంచి అమెరికాకు వెళ్లిన విద్యార్థుల సంఖ్య పదిలక్షలు దాటిపోయింది. అందులో భారత్ నుంచి వెళ్లినవారే ఇరవైఆరు శాతం మందికిపైగా ఉన్నట్లు గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అమెరికా విశ్వవిద్యాలయాల్లో చేరుతున్న విదేశీ విద్యార్థుల్లో అగ్రస్థానం చైనాదే అయినా గత మూడేళ్లగా అక్కడ నుంచి తగ్గుముఖం పట్టాయి. భారత్ నుంచి వెళ్లేవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. ఈ మధ్య అమెరికా వీసాలలో సడలింపులు చేయడంతో హైదరాబాద్ కేంద్రం నుండే రోజూ వెయ్యి, పన్నెండువందల మంది వీసాల కొరకు కౌన్సిలేట్‌కు హాజరవుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే 2025 సంవత్సరం నాటికి ఈసంఖ్య ఇరవై లక్షలమందికిపైగా చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక స్వయం ఉపాధి పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు, వెచ్చి స్తున్న నిధులు ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నాయి. అందుకు లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకలు, రాజకీయ జోక్యం కారణాలుగా చెప్పొచ్చు. ఇదంతా లేత మనస్సులపై చెరగని ముద్రవేస్తున్నాయి. సమాజంపై ప్రేమ, అభిమానం ఉన్న యువతీయువకులే పగా, ద్వేషంతో రగలిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కళ్లు తెరవాలి. యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాల్లో ఉద్యోగాల నియామకాల్లో త్రికరణ శుద్ధిగా అవినీతి, అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించగలిగితే కొంత మేరకైనా లక్ష్యం సాధించే అవకాశాలు ఉంటాయి. ●

# సముద్ర కాలుష్యాన్ని నివారించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

మానవ జీవితం నీటితో ముడిపడి ఉన్నది. ప్రపంచం మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు. భూమిలో 70శాతం మహాసముద్రాలున్నాయి. మహా సముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97శాతం మహాసముద్రాలలో ఉంది. మనం ఊపిరిపీల్చుకోవాల్సిన ఆక్సిజన్లో 70 శాతం మహాసముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరంలో 70-80 శాతం నీరే ఉంటుంది. సముద్ర సంపదను తన ఆర్థిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారం జనాభాలో 25శాతం సముద్రతీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు. ఏ ప్రాణీ బతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానం చేపలదే. తరువాత తాబేళ్లు, తిమింగళాలు, సీల్సు, మున్నగునవి. సముద్రతీరాన్ని ఆధారంగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకం. ఇవికాకకోరల్స్, ముత్యాలనిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి. సముద్రంలో పనికిరాని పదార్థం లేదు. సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతియేటా జూన్ 8న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. సముద్ర రక్షణ గురించి ప్రజల్లో అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1992లో బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆసందర్భంగా సముద్రాల మీద అవగాహన పెంచాలని నిర్ణయించారు. నాటివరకు తుఫాన్‌లను మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005లో వచ్చిన సునామీ, అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరం ఉందని తీర్మానించుకున్నారు. 2008లో ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ ప్రారంభమైంది. ప్రపంచసముద్ర దినోత్సవం మహాసముద్రాలు సంబంధిత విషయాలు, ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం ప్రజలకు, సమాజానికి అంతర్జాతీయ షిప్పింగ్ ఉపయోగపడుతుంది. మహా సముద్రాలైనా, సముద్రాలైనా వాటికుండే ప్రత్యక్ష లక్షణం నిరంతర చలనం. మానవుడు సముద్రాలను చాలా చక్కగా ఉపయోగిస్తాడు. నీటి ఉపరితలంవైపు పదివేల నౌకలు ప్రయాణిస్తాయి. సైనికజలాంతర్గాములు నీటి కింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి, సముద్రపు అడుగుభాగంనుండి చమురు బయటకపంపుతారు. వ్యవసాయ క్షేత్రాలకు శుద్ధిచేయడానికి ఉపయోగించే రసాయనాలు, సమీపంలోని విశ్రాంతి గృహాలనుండి మురుగునీరు, చమురు ఉత్పత్తులు క్రమంగా సముద్రాలలోకి వస్తున్నాయి. ఇవన్నీ చేపల మరణానికి, నీటి రసాయన కూర్పులో స్థానిక మార్పులు, ఇతర అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తుంది. సముద్రాలకు జరిగే ప్రధాన నష్టం కాలుష్యం. అనేక నగరాల గుండా వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవవ్యర్థాలు సముద్రాలలో చేరుతున్నాయి. మానవుని చర్యలవల్లనే కాలుష్యం అధికమై భూతాపం పెరిగి ధృవాలలోని మంచు కరిగిపోతుందని సముద్రమట్టం పెరుగుతుందని గమనించి, మానవుడు మేల్కొనక తప్పదు. ●

# ప్రజావాక్కు



## భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

ఇటీవల కాలంలో ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం వారుకల్పిస్తున్న సౌకర్యాలపై తీవ్ర అసంతృప్తి నెలకొంది. ముఖ్యంగా భక్తులు ఎంతో పవిత్రంగా స్వీకరించే అన్నప్రసాదాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు లోపించాయంటూ తరచూ భక్తులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. చాలామంది భక్తులుకొండలపైగల ప్రైవేట్ హోటళ్లను ఆశ్రయిస్తూ అధిక ధరలు చెల్లిస్తూ భోజనాలు చేసే పరిస్థితి నెలకొంది. తిరుమల కొండపై భక్తుల రద్దీకి సరిపడా వసతిగదులు లభించడంలేదు. సామాన్య భక్తులకు సంతృప్తి దర్శనం కల్పించడంలో టిటిడి యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## ఆశలన్నీ కొత్త ప్రభుత్వంపై

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం తక్షణం ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం ప్రకటించి పాలనలో తగు మార్పులు చేయవలసిన అవసరం ఉంది. అర్హులకే సంక్షేమ పథకాలు ఇవ్వాలి. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకి పిల్లలని పంపే నిరుపేద తల్లిదండ్రులకు మాత్రమే వర్తింపచేయాలి. వాలంటీర్ వ్యవస్థ రద్దు చేసి సచివాలయ సిబ్బందిని పూర్తిస్థాయిలోఉపయోగించాలి. మహిళలకి ఉచితప్రయాణపథకం కోసంప్రత్యేక చర్యలుతీసుకోకపోతే గందరగోళం ఏర్పడే అవకాశం ఉంది. జిపిఎస్ బిల్లును రద్దు చేయాలి. ముఖ్యంగా సిపిఎస్ అంశం కేంద్రప్రభుత్వపిఎఫ్ఆర్‌డిఏ చట్ట పరిధి లో ఉంది. కనుక రద్దు అసాధ్యం. పాత పెన్షన్‌తో ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితి ఉంది. ఇవి కాకుండా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు జీవ వైవిధ్య రక్షణకు వ్యాధుల నివారణకు కొత్త ప్రభుత్వ ప్రాధాన్యత ఇవ్వాలి.

-బి.సురేష్, అరసవల్లి, శ్రీకాకుళంజిల్లా

## ఆపరేషన్ కావేరి

సూడాన్ నియంత పాలకుడు బషీర్ కిందపని చేసిన బర్హాన్, దాగ్లోలు కలిసి సగం నియంత ప్రభుత్వం సగం పౌర ప్రభుత్వం పేరుతో ప్రభుత్వాన్ని ఫామ్ చేసింది. ఇద్దరునాయకులు ఒకరికిఒకరు భయంతోఅంతర్ యుద్ధంతో మొదలైన ఈ సంక్షోభంలో భారతీయ విద్యార్థులను కాపాడుకోవడానికి భారత్ ఆపరేషన్ కావేరి చేపట్టింది.

-భారత అవినాష్, జనగామ

## కూటమి కుంపటి కాకూడదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమిగా ఏర్పడి అఖండమైన విజయాన్ని సాధించాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఓటర్లకు తమ ప్రతినిధులను ఎన్నుకునే ఒకఅవకాశం వస్తుంది. పార్టీలపరంగా వ్యక్తిగత విధానాల పరంగా ఆ ఐదేళ్లలో అధికారంలో ఉన్నవాళ్లు ఏం చేయాలనుకుంటే అది చేస్తారు. దానికి తగినట్లు ప్రభుత్వ ఉద్యోగులను తమ వద్దకు రప్పించుకుంటారు. వాళ్లచే పనులు చేయిస్తారు. చంద్రబాబు నాయుడు గారికి కేంద్రంలో చక్రం తిప్పే అవకాశం మరోసారి వచ్చింది. వారి ఆశ, ఆశయం కూడా అమరావతిని ఒకఅద్భుతంగా నిర్మించాలని. అందులో అనుమానంఏమీ లేదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. అమరావతి నిర్మాణంపైనే ఆయన పూర్తి దృష్టి పెట్టాలి. నూతనంగా ఏర్ప డిన కూటమి కుంపటి కాకుండా ఉండాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## టోల్‌ఛార్జీల భారం

దేశ ప్రజానీకంపై మరోమారు టోల్‌ఛార్జీ భారం పడనున్నదని, వచ్చే జులై నెల నుండి ప్రస్తుత ధరలపై ఐదు నుండి ఏడు శాతం పెరగనున్నాయన్న వార్తలు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. 1997లోకిలోమీటర్లకురూ. 1.50పైసలు మాత్రమే వసూలు చేస్తామని కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకున్న కేంద్రం జాతీయ రహదారుల విభాగం ఇప్పుడు కిలోమీటరుకు లారీకి అయితే ఆరు నుండి ఎనిమిది రూపాయల వరకూ వసూలు చేస్తోంది. ఈ భారం అంతా కూడా నిత్యావసర ధరల రూపంలో ప్రజానీకంపైనే అంతిమంగా పడుతోంది. టోల్‌గేట్‌కు టోల్‌గేట్‌కు మధ్య నియమిత దూరం ఉండాలనే నిబంధనను అధికారులు పాటించడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ప్రజాస్వామ్యస్ఫూర్తి లోపించిన జగన్!


ఎన్నికల్లో ఓటమిని ఎవరైనా హుందాగా స్వీకరించాలి. కానీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను మంచిచేసినా లబ్ధి పొందిన వారు ఓట్లేయలేదని ప్రజలను నిందించడం ఆయనలో పరివర్తన రాలేదన్నది స్పష్టమవుతున్నది. ఇలాంటి వారు రాజకీయాలకు అనర్హులు అనిచెప్పాలి. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు న్యాయమూర్తులపై నిందలు మోపడం, అధికారులను, రాజకీయ ప్రత్యర్థులను అధికార దుర్వినియోగంతో వేధించడం చూశాం. చేసిన తప్పులకు మూల్యం చెల్లించుకోక తప్పదు..

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

# సవాల్ విసిరిన ఇండియా కూటమి

డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బిజెపిని ఒకింత ఆశ్చర్యానికి గురిచేసి ఉంటాయి. ఫలితాలు వెలువడిన తరువాత బిజెపి అధినాయకత్వం కొంత ఆందోళనకు గురైనట్లుగా కనిపించింది. ఔర్ ఏక్‌బార్ మోడీ చార్ సో పార్ నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన బిజెపి మెజార్టీకి కావలసిన 272 లోక్‌సభ స్థానాలకు కూడా చేరుకోలేక 240 వద్దనే ఆగిపోవడంతో ఫలితాలు బిజెపిని ఆలోచనలో పడవేసినాయి. గత రెండు లోక్‌సభ ఎన్నికలలో బిజెపి సొంతంగా ఒంటరిగా ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన సంఖ్యాబలాన్ని సాధించింది. కానీ ప్రస్తుతం వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో బిజెపి మెజార్టీకి కావలసిన 32 లోక్‌సభ స్థానాలు వెనుకబడటం వలన ప్రభుత్వ ఏర్పాటుకి ఎన్డీయే పక్షాలపై ఆధారపడవలసిన అవసరం ఏర్పడింది. మరోవైపు అండర్ డాగ్‌గా ఎన్నికల బరిలోకి దిగినఇండియా కూటమి అద్భుత ఫలితాలను సాధించడంతో దేశ రాజకీయాలలో ఒక దశాబ్దం తరువాత బిజెపికి ఒక బలమైన రాజకీయ చాలెంజ్ ఎదురు కాబోతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇండియా కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించలేకపోయినా అనూహ్య ఫలితాలు సాధించి తమ బలాన్ని గణనీయంగా పెంచుకుందనే చెప్పాలి. ఇండియా కూటమిలోని 26 పార్టీలలో 20 పార్టీలు లోక్‌సభ స్థానాలు సాధించగలిగాయి. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ 36లోక్‌సభ స్థానాలలో జయకేతనం ఎగురవేయడంతో ఇండియా కూటమి బలం పెద్దఎత్తున పెరగడమే కాదు లోక్‌సభలో బిజెపి కాంగ్రెస్ తరువాత మూడవ అతిపెద్ద పార్టీగా సమాజ్‌వాది పార్టీ ఎదిగింది. సమాజ్‌వాది పార్టీ ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురాలేకపోయినా లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలబడిందనే చెప్పాలి. ఇండియా కూటమిలోని తృణమూల్ కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కజగం ఉద్ధవ్ థాక్రే శివసేన, శరద్‌పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీతోపాటు బీహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్ కూడా బలం పెంచుకొని ఉంటే ఇండియా కూటమి అధికారానికి చేరువయ్యేది కానీ ఆర్‌జెడి, ఆమ్ ఆద్మీపార్టీలు మెరుగైన ఫలితాలు సాధించలేకపోవడం కాంగ్రెస్ తాను అధికారంలో ఉన్న కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణలో పూర్తి ఫలితాలు రాబట్టలేకపోవడం వలన 232 లోక్‌సభ స్థానాలు గెలిచి ఇండియా కూటమి అధికారానికి చెరువకాలేకపోయింది. ఇండియా కూటమి ప్రభుత్వ ఏర్పాటుకి కావలసిన మెజార్టీని సాధించలేకపోయినా బిజెపిని దెబ్బతీసిందనే చెప్పాలి. ఎన్నికలకు ముందు అధికారం బిజెపిదే అనే అంచనాల నుండి బిజెపిని మెజార్టీ సాధించకుండా ఇండియా కూటమి అడ్డుకట్టవేయగలిగింది. న్యాయపత్ర లాంటి బలమైన మేనిఫెస్టోతోపాటు బిజెపి మూడవసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు. రిజర్వేషన్ రద్దుచేస్తారనే ప్రచారాన్ని విస్తృతంగా ఇండియా కూటమి ప్రజల్లోకి తీసుకపోవడంతో పాటు పెరిగిపోతున్న నిరు



ద్యోగం ద్రవ్యోల్బణం రైతు సమస్యలు, ఉద్యమాలు బిజెపి విజయ అవకాశాల్ని దెబ్బతీశాయి. రాహుల్‌గాంధీ ప్రియాంక గాంధీలు దేశవ్యాప్తంగా ప్రచారం చేయడం కూడా కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. అలాగే అఖిలేష్ యాదవ్ పిడిఎ (పిచాడ్, దళిత్, అల్పసంఖ్యాక)ప్రచారం కూడా ఉత్తరప్రదేశ్‌లో ఇండియా కూటమి 43లోక్‌సభ స్థానాలలో గెలవటానికి ఉపయోగపడిందనే చెప్పాలి. ధృవ్ రాఠీలాంటి వాళ్లు సామాజిక మాధ్యమాలలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన ప్రచారం కూడా ఇండియా కూటమికి బాగా కలిసి వచ్చిందనే చెప్పాలి. చావు తప్పి కన్ను లొట్టబోయిన చందంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏర్పాటుకి కావలసిన మెజార్టీని సాధించింది. కానీ బిజెపి తనకి బలం ఉన్న ఉత్తరాదిలో బలహీనపడి దక్షిణాదిలో బలం పెంచుకుందనే చెప్పాలి. దక్షిణాదిలో బిజెపి 2019లోక్‌సభ ఎన్నికలలో 29 లోక్‌సభ స్థానాలలో విజయంసాధిస్తే ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో కూడా 29 లోక్‌సభ స్థానాలనే గెలిచింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేనతో కర్ణాటకలో జనతాదళ్ సెక్యులర్ లాంటి భాగస్వామ్య పక్షాలతో కలిసి మొత్తం దక్షిణాదిలో 49 లోక్‌సభ స్థానాలలో భారతీయ జనతాపార్టీ గెలవగలిగింది. కాబట్టి ఎన్డీయే కూటమికి దక్షిణాదిలో బలం పెరగడంతో ప్రభుత్వఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించగలిగింది. కేంద్రంలో ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నా ప్రాంతీయ పార్టీల మద్దతు కీలకంగా మారింది. బిజెపి మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టాలంటే తెలుగుదేశం గెలిచిన 16 లోక్‌సభ స్థానాలు జెడి(యు) గెలిచిన 12 లోక్‌సభ స్థానాలు ఏక్‌నాథ్‌షిండే శివసేన పార్టీ గెలిచిన 7 లోక్‌సభ స్థానాలు, ఎల్‌జెపి (పాశ్వాన్) గెలిచిన ఐదు లోక్‌సభ స్థానాలు కీలకం కాబోతున్నాయి. అయితే ఈ నాలుగు పార్టీలు ప్రస్తుతానికి ఎన్డీయే కూటమిలో భాగస్వామ్యపక్షాలుగానే ఉన్నాయి. ఈ నాలుగు పార్టీల మద్దతుతో మెజార్టీకి కావలసిన 272స్థానాలకి బిజెపి చేరుకోగలుగుతుంది. ఎన్డీయే కూటమిలో 38 పార్టీలుంటే 14పార్టీలు మాత్రమే లోక్‌సభ సీట్లను సాధించగలిగాయి. ఎన్డీయే కూటమి మొత్తం బలం 292 లోక్‌సభ స్థానాలు మాత్రమే అయితే ఎన్డీయే బలం నుండి తెలుగుదేశం, జెడియు శివసేన, లోక్‌జనశక్తి పాశ్వన్ పార్టీలు గెలిచిన 40 లోక్‌సభ స్థానాలను మినహాయిస్తే ఎన్డీయే బలం 252లోక్‌సభ స్థానాలకు మాత్రమే పరిమితమవుతుంది. కాబట్టి ప్రభుత్వ ఏర్పాటులో ఈనాలుగు ప్రాంతీయ పార్టీలదే కీలకపాత్ర. గత రెండు లోక్‌సభఎన్నికలలో లోక్‌సభలో కాంగ్రెస్‌పార్టీ ప్రతిపక్ష హోదాని కూడా సాధించలేకపోయింది. కానీ ప్రస్తుతం వెలువడిన ఫలితాలలోకాంగ్రెస్ ప్రతిపక్ష హోదాని సాధించడమే కాదు ఇండియా కూటమి 232లోక్‌సభ స్థానాలతో బలమైన పక్షంగా లోక్‌సభలో కొలువుదీరబోతుంది. గత దశాబ్దకాలంగా మోడీ ప్రభుత్వం అనేక వివాదాస్పద నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకుందనే ఆరోపణలున్న నేపథ్యంలో లోక్‌సభలో బలమైన విపక్షం ఏర్పాటు కావడం ఆహ్వానించదగిన పరిణామమే. రాబోయే రోజులలో వివాదా స్పద అంశాలపై దేశ సమస్యలపై కూడా లోక్‌సభలో అర్థ వంతమైన చర్చలు జరగడానికి అవకాశం ఉంటుందనే అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో దేశ రాజకీయాలలో కీలకమార్పులు చోటు చేసుకోబోతున్నాయి. రెండు బలమైన పక్షాలు కూటములు రాజకీయాల కోసం కాకుండా దేశంకోసం పనిచేస్తే దేశందశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలకి కొంత మేరకైనా పరిష్కారం దొరికే అవకాశాలు లేకపోలేదు. కేంద్రంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా దేశం కోసం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# నెల్లూరులో పిడుగుపాటుకు యువకుడు మృతి

**వరికుంటపాడు,(నెల్లూరు) జూన్7, ప్రభాతవార్త :** పశువుల మేత కోసం పోలంలోకి వెళ్ళిన యువకుడిని పిడుగుపాటు రూపంలో మృతువాత చెందిన సంఘటన మండలంలోని యర్రంరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని యర్రంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాదెండ్ల రవీంద్రబాబు(32) పశువుల మేత కోసం సమీపంలోని పోలంలోకి వెళ్ళి,గడ్డిని తీసుకొని వస్తుండగా ఒక్కసారిగా పిడుగుపడి అతను అక్కడి అక్కడే మృతి చెందాడు.సమీపంలో గడ్డి కోస్తు ఉన్న తన తల్లి గమనించి కేకలు వేస్తు అక్కడికి వెళ్ళగా అతను అప్పటికే మృతి చెందారనీ తెలిపారు.మృతుడికి భార్య, ఓ కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు.



# చంద్రబాబుతోనే మంచి భవిష్యత్తు

**- మెగా డిఎస్సీపై తొలిసంతకంతో నిరుద్యోగులకు ఆనందం**
**- తిరుపతిలో తెలుగు యువత సంబరాలు**

**తిరుపతి,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** విభజన ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్ని విధాలుగా రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని, నిరుద్యోగులకు ఉపాధి,ఉద్యోగాలు లేక ఇబ్బందులు పెట్టారని తెలుగుయువత రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులు,యువత ఐదేళ్ళలో ఎన్నో కష్టాలు పడ్డారని, కేసులు భరించారని అయితే ఉద్యోగాలు లేకపోవడంతో జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. ఐదేళ్ళ వైసిపి పాలనకు, ముఖ్యమంత్రి జగన్ తీరుతో విసిగిపోయి బైబై వైసిపి అంటూ నినాదాలు చేసి ఓటుతో తరిమికొట్టారని అన్నాడు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్య మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసేరోజు తొలి సంతకం మెగా డిఎస్సీ పైనేనని రవి నాయుడు ఉద్ఘాటించారు. దీనివల్ల 20లక్షల ఉద్యోగాలు నిరుద్యోగులకు వస్తాయన్నారు. రాష్ట్రానికి నూతన పరిశ్రమలు రానున్నాయన్నారు. గత ఐదేళ్లలో యువత, నిరుద్యోగులు అనేక విధా లుగా ఇబ్బం దులు పడ్డార న్నారు. మనకు భవిష్యత్తుకోసం టిడిపి రావాలని, చంద్రబాబూ నాయుడు ముఖ్యమంత్రి కావాలని యువత బలమైన సంకల్పంతో వైసిపిని తరిమికొట్టారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన తరువాత తొలిసంతకం మెగా డిఎస్సీ పైన, అమరావతి, పోలవరం పూర్తిచేస్తారని రవి తెలిపారు. తిరుపతిలోని ఎంఆర్‌పల్లి కూడలిలో తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ నేతలు రవినాయుడు, హేమంత్‌రాయల్, రంజిత్ నాయుడు, కృష్ణయాదవ్, ఆర్‌పి శ్రీనివాసులు, తోటవాసు, గోపీ, లోకేష్‌రాయల్, జెడి ప్రసాద్, శ్రీరామ్‌బాబి, సాయివిష్ణు,శ్రీను, వెంకటేశ్ యాదవ్ తదితరులు కేక్‌కట్‌చేసి చంద్రబాబు సిఎంతో రాష్ట్రంలో సమస్యలు పరిష్కారమవు తాయన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న సేవలో హైకోర్టున్యాయమూర్తి జ్యోతిర్మయి



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి దర్శించుకున్నారు. ఉదయం కుటుంబంతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన వీరు ఆలయం లోపల ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూల విరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు.
రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో స్వర్ణయుగం

- కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం అద్భుతమైన ప్రగతి
- తిరుమలలో సినీనటుడు శివాజీ



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత డ్రామాలు వేస్తే ఎవరికైనా ఇదే శిక్షఅని, పనికిమాలిన మాటలు, పనికిరాని ముచ్చట్లు చేయొద్దని సినీనటుడు శివాజీ పేర్కొన్నారు. అమరావతి, పోలవరం స్వామివారి లక్ష్యాలు అని, స్వామివారి దగ్గర మాట ఇచ్చిన వారికి ఎలాంటి పాఠాలు నేర్పారో అందరూ చూశారన్నారు. ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని, మీరు ఆరోజు తిట్టినా, కొట్టినా కర్మ అనుసరించి,ఇవాళ మిమ్మల్నే తిడుతున్నారన్నారు. గతంలో చూసినపుడు వేంకటేశ్వరస్వామి కొంచెం తేడా ఉన్నాడని, ఇప్పుడు కళకళలాడుతున్నాడని చమత్కరించారు. ఇప్పుడంతా బాగుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలతో టిడిపి,బిజెపి, జనసేన పార్టీలు విజయం సాధించాయని, త్వరలో ఏర్పాటయ్యే చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, బిజెపి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బాగుంటుందని కితాబిచ్చారు. అద్భుతమైన ప్రగతి సాధిస్తుందని ,అందులో అనుమానమే లేదని అన్నారు. ఎవరూ తిట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు.
శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్న శివాజీ ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నచ్చినవారికే పార్టీ ఫండ్ ఇచ్చారు

## అందుకే కాంగ్రెస్ ఓటమి: సుంకర పద్మశ్రీ

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కాంగ్రెస్ నాయకత్వంపై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ సంచలన ఆరోపణలను చేసారు.ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. గెలుపు సంగతి తర్వాత..ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో చెప్పుకోదగిన స్థాయిలో ఓట్లను కూడా రాబట్టలేకపోయింది. అయితే రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానంపై ఆరోపణలు మాత్రం వినిపిస్తున్నాయి. ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ సంచలన ఆరోపణలు చేశారు. ఏపీ కాంగ్రెస్ అధిష్టానం కార్యకర్తలను అన్యాయం చేసిందన్న ఆమె నచ్చిన వారికి ఎన్నికల్లో పార్టీ ఫండ్ ఇచ్చారు. ఎందుకు..వాళ్ళ ఢిల్లీ వెళ్లి షర్మిల భజన చేస్తారనా..అని నిలదీశారు. కాంగ్రెస్ కోసం పని చేసిన కార్యకర్తలకు టికెట్లు ఇవ్వలేదు. మాణిక్కం ఠాకూర్,షర్మిల, సీడబ్ల్యూసీ మెంబర్లు ఇలా కాంగ్రెస్ పెద్దలకు మొరపెట్టుకున్నా వినలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకన, 2014 నుంచి కాంగ్రెస్ పార్టీని వాడుకుని పదవులు అనుభవించిన నాయకులు వెళ్లిపోయారని విమర్శించారు పద్మశ్రీ..కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా పనిచేశాం. సొంత డబ్బులు, అప్పులు చేసి మరీ పార్టీ కోసం పనిచేశామన్నారు. నేనే వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేయాలనుకున్నా నేను కేడర్ కి న్యాయం చేయలేకపాయాను అని ఆవేదన వ్యక్తం చేశారు సుంకర పద్మశ్రీ. పార్టీ ఇచ్చిన ఫండ్ దాచుకుని షర్మిల అభ్యర్థుల్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా పనిచేసిన షర్మిల నైతిక బాధ్యతగా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. షర్మిల ఇష్టం వచ్చినట్టు వ్యవహరించారు. కార్యకర్తలకు కనీసం అండగా నిలబడలేదు. కనీసం ఏ ఒక్క సీనియర్ నాయకులు మాట్లాడే పరిస్థితి లేదన్నారు. షర్మిల వ్యవహారంపై ఢిల్లీలో తేల్చుకుంటామని హెచ్చరించారు. కాగా, టిక్కెట్ల కేటాయింపు సమయంలోనూ సుంకర పద్మశ్రీ అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం విదితమే. విజయవాడ తూర్పు టిక్కెట్‌ను ఆమెకు ప్రకటించారు. కానీ తాను ఎంపీ టిక్కెట్‌ను అడిగానని తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం లేదని స్పష్టం చేయడం ఆమె ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు.

# దేశంలో కొత్తగా 14లక్షల కేన్సర్ కేసులు

## ఎడిఎంఇ ప్రిన్సిపాల్ జియంసి.డాక్టర్ విజయ్‌కుమార్



**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం 2022లో భారతదేశంలో 14.1 లక్షల కొత్త కేన్సర్ కేసులు గుర్తించడం జరిగిందని 9.1 లక్షల మంది కేన్సర్ కారణంగా మరణించారని ఎడిఎంఇ ప్రిన్సిపాల్ జియంసి.డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. దేశంలో 38లక్షల మంది కేన్సర్‌తో బాధపడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2022లో 75,536 కొత్త కేన్సర్ కేసులు గుర్తించారని 40,307 మరణించారని తెలిపారు. భారతదేశంలో 75 ఏళ్లలోపు కేన్సర్ వచ్చే ప్రమాదం 10.6% మంది వుందని మరియు అదే వయస్సులో కేన్సర్‌తో మరణించే ప్రమాదం 7.2% మందికి కలదన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఈ ప్రమాదాలు వరుసగా 20% మరియు 9.6% రొమ్ము,నోటి మరియు గర్భాశయ కేన్సర్‌లు భారతదేశంలోని మొత్తం కేన్సర్ కేసులలో 34% ఉన్నాయన్నారు ఇవి నివారించగల కేన్సర్‌లు ముందస్తుగా గుర్తించడం ఈ కేన్సర్‌ల మనుగడ రేటును గణనీయంగా మెరుగుపరుస్తుంది. పెరుగుతున్న కేన్సర్ కేసులను ఎదుర్కోవడానికి చర్యలు చేపట్టార న్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి ఎంపి.కృష్ణబాబు కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్ మార్గదర్శకత్వంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొం దించారని తెలిపారు. రొమ్ము,నోటి గర్భశాయ కేన్సర్‌ల గుర్తింపుకోసం 30సంవత్సరాలు దాటిన అందరిని పరీక్షలు జరిపించాలని ప్రభుత్వం తలపెట్టిందన్నారు. కేన్సర్ కారకాలను గుర్తించడానికి ఏలూరు,పశ్చిమలో శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.

# అల్లా ఇచ్చిన వరాలను సద్వినియోగం చేసుకోవాలి

**హజ్ యాత్ర చేయాలి:ఖుర్బాని ఇవ్వాలి!**

**శ్రీకాళహస్తి,జూన్ 7 ప్రభాతవార్త** ఏడాదిలో 12 నెలల్లో నాలుగు నెలలు ఎంతో మహోన్న తమై న వని అందులో అల్ హిజ్జా ఎంతో పవిత్రమైనదని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్‌జిద్‌లో ఆయన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులనుద్దేశించి ప్రసంగించారు.మానవుడు ఆచరించాల్సిన ఐదు సూత్రాల్లో కలిమా, నమాజు,రోజా,జకాత్‌లు రంజాన్ మాసంలో ప్రాధాన్యత సంతరించుకోగా 'హజ్' మాత్రం అల్ హిజ్జా మాసంలో వస్తుందన్నారు.అల్లాహ్ దూతలచే నిర్మించబడిన కాబాషరీఫ్‌ను దర్శించుకునే భాగ్యం లభించిందన్నారు. హజ్ యాత్రకు సంబంధించి అక్కడ ఆచరించాల్సిన విధివిధానాలను రేహాన్ వివరించారు.హజ్ చేసిన హాజీలు తల్లి కడుపు నుంచి పుట్టిన బిడ్డలతో సమానమని ఆయన వివరించారు. తరువాత జీవన విధానంలో మార్పులు రావాలని సూచించారు. ఇక ఖుర్బానీ గురించి వివరించారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరు హజ్ యాత్ర చేయాలని అలాగే ఖుర్బానీ ఇవ్వాలని సూచించారు.

# కాపు జెఎసి నేతల ఆత్మీయ సమ్మేళనం!

**- కూటమి విజయానికి బీజం వేసిన పవన్ కల్యాణ్ - కాపులకు అండగా కూటమి ఉండాలి**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రికార్డు స్థాయిలో గెలుపొందిన కూటమి ప్రభుత్వానికి బీజం వేసింది జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అని కాపు జేఏసి నేతలు కొనియాడారు. కాపు సామాజిక వర్గీయులు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి అత్యధిక శాతం మంది ఓట్లు వేశారని అందువల్లే భారీ విజయం సాధించినట్లు రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్, నల్లా విష్ణులు అన్నారు. శుక్రవారం కాకినాడలోని శుభం కాపు కళ్యాణ మండపంలో రాష్ట్ర కాపు జేఏసీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన విలేఖరుల సమావేశంలో జేఏసి నేతలు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్, నల్లా విష్ణు మాట్లాడుతూ అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడంలో కాపు సామాజిక వర్గీయుల పాత్ర మరువలేనని, ఏన్డీయే కూటమి మెజారిటీ ఇచ్చి కూటమి అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. అలాగే ప్రతిపక్ష వైసీపీ తరుపున ఎన్నికైన పదకొండు మందిలో ఏ ఒక్క కాపు సామాజిక వర్గానికి చెందిన వారిని ఎమ్మెల్యేగా గెలవనీయకుండా అడ్డుకోవడం పట్ల తామంతా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. తామంతా రాష్ట్రంలో జేఏసి తరుపున సుమారు 45 నియోజకవర్గాలలో వంద శాతం కూటమి అభ్యర్థుల కోసం ప్రచారం చేశామని వాటిలో 44 స్థానాల్లో అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం కాపు సామాజిక వర్గానికి అండగా ఉండాలని కాపు కార్పొరేషన్, రిజర్వేషన్ వంటి అంశాలపై దృష్టిసారించాలని వారు కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీలతో పాటు ఎమ్మెల్యే , ఎంపీ సభ్యులందరికీ రాష్ట్ర కాపు జేఏసీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా కాపు జేఏసి నాయకులు బిఎన్ మూర్తి, శ్రీకాకుళం జిల్లా రొక్కం సూర్యప్రకాష్, ప్రకాశం జిల్లా సంజీవ్‌కుమార్, కాపు నాయకులు




బిఎన్ మూర్తి, రొక్కం సూర్య ప్రకాష్, సంజీవ్ కుమార్, నలా పవన్, జానపాముల నాగబాబు, కాపు సద్భావన సంఘం సభ్యులు మాధవరపు పట్టాభి రామయ్య, గొల్లపల్లి లక్ష్మణరావు, రామదేవు సీతయ్యదొర, అడబాల సత్యనారాయణ, మాధవరపు తిరుమలరావు, సిద్దు నూకరాజు, వెంకటేష్ నాయుడు, రంగ నాయకులు, కోన ఉమేష్, బిందాన సురేష్, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, తుమ్మలపల్లి వాసు, సురేష్ నాయుడు, ఏసు సోమేశ్వరరావు, చంటిబాబు, కోటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

**క్యూలైన్లలో దర్శనానికి వేచివున్న భక్తులు**

**ఇంద్రకీలాద్రి, జూన్ 7, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను దర్శించుకోటానికి శుక్రవారం పెద్ద ఎత్తున భక్తులు వచ్చారు. ఈ సందర్భంగా వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సులభంగా దర్శనమయ్యేలా ఇఒ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు.
**- భక్తి పారవశ్యంతో భక్తమార్కండేయ:** శుక్రవారం దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై భక్త మార్కండేయ హరికథాగానాన్ని కట్టా జేజి నారాయణ భాగవతార్ శ్రావ్యంగా ఆలపిస్తూ భక్తజనాన్ని ఆకట్టుకున్నారు. ప్రభాకర్ మృదంగంతో సహకరించారు.



# వైఎస్సార్సీ వారు రెచ్చగొట్టినా.. సంయమనం పాటించండి

**-టిడిపి నేతలు, కార్యకర్తలకు చంద్రబాబు పిలుపు**

**అమరావతి, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల అనంతరం అక్కడక్కడా జరుగుతున్న వైఎస్సార్సీ కవ్వింపు చర్యలు, దాడులపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆరా తీశారు. కొన్నిచోట్ల వైఎస్సార్సీ, టిడిపి శ్రేణుల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, ఘర్షణల విషయంపై ఆయన పార్టీ నేతల ద్వారా సమాచారం తెప్పించుకున్నారు. వైఎస్సార్సీ కవ్వింపు చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్టీ కేడర్‌కు చంద్రబాబు సూచించారు. నాయకులు సైతం అలర్ట్‌గా ఉండి, ఎలాంటి దాడులు, ప్రతిదాడులు జరగకుండా చూడాలని పార్టీ ఎమ్మెల్యేలు, నేతలను ఆదేశించారు. ఈ విషయంలో పార్టీ కేడర్ పూర్తిసంయమనంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వైఎస్సార్సీ కార్యకర్తలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా..పూర్తి సంయమనం పాటించాలని అన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం: నారా లోకేష్

**- కేంద్రంలో టిడిపి మంత్రిపదవులు కోరుతోందనే ప్రచారంపై ఖండన**

**అమరావతి, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పారు. తమకు మంత్రి పదవులు ముఖ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన జాతీయ మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ పదవుల కోసం ఎపుడూ సంప్రదింపులు జరపలేదని అనాననరు. రాష్ట్రానికి విడుదలకావాల్సిన నిధుల విషయంలో మాత్రం కచ్చితంగా కేంద్రంతో సంప్రదింపులు జరిపి తీరుతామని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రిగా మోడీ ప్రమాణ స్వీకారం చేయనున్నారని, ఆ క్రమంలో లోక్‌సభ స్పీకర్ పదవితోపాటు కీలక మంత్రిత్వశాఖలు



టిడిపి పార్టీ కోరినట్టు జరుగుతున్న ప్రచారంపై అడిగిన ప్రశ్నకు లోకేష్ పైవిధంగా స్పందించారు. ఈమేరకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం రిజర్వేషన్లు కొనసాగిస్తామని తెలిపారు. వారికి రిజర్వేషన్ల కోసం 20 ఏళ్లుగా వారితోనే ఉన్నామని గుర్తుచేశారు. అయితే ముస్లీంలకు రిజర్వేషన్లు,, వారిని బుజ్జగించటానికి చేపట్టిన అంశం కాదని, వారి సామాజిక న్యాయం కోసంచేపట్టినవి అని స్పష్టం చేశారు. మైనారిటీల తలసరి ఆదాయం తక్కువగా ఉందని, దీంతో వారు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారనేది వాస్తవం అని లోకేష్ తెలిపారు. ఆ క్రమంలోనే వారిని పేదరికం నుంచి బయటకు తీసుకురావటమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తమ పార్టీ ఉద్యోగాల కల్పనకు, అట్టడుగువర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని లోకేష్ స్పష్టం చేశారు.

# నూతన ప్రభుత్వానికి సమతాదళ్ శుభాకాంక్షలు

**విజయవాడ, జూన్ 7, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి ఎస్ఎస్‌డి రాష్ట్రాధ్యక్షుడు పాలేటి మహేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలో నిర్వహించిన మీడియాస మావేశంలో ఆయనతో పాటు ఎస్ఎస్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు మాజీసైనికుడు మాట్లాడుతూ తెలుగుప్రజలు అందరూ గౌరవంగా చెప్పుకునేలా గొప్ప విజయాన్ని సాధించిన విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడుకు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గత 5ఏళ్ళ కాలంలో జగన్ ప్రభుత్వం ఎస్‌సిలపై పెట్టిన తప్పుడు కేసులు పెట్టిందని, వాటిపై విచారణ జరిపి చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వైసిపి నేతలు పాల్పడిన అక్రమ మైనింగ్‌లు, ఆర్థిక దోపిడీలపై, అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడుకు, పవన్ కళ్యాణ్‌లకు తమ సంపూర్ణసహకారం అందిస్తామన్నారు. అధికారంలోకి రాగానే ఎస్‌సి 27 పథకాలను తిరిగి కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యర్రం సుధీర్ కుమార్‌లతో పాటు సమతా సైనికులు పాల్గొన్నారు.


**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 19th June 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 05-06-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | VIZIANAGARAM | KOTLA MAHESH | 7373299 | 1 | 170652.65 | 36.3 |
| 2 | VIZIANAGARAM | DOWRLA NAVEEN KUMAR | 7480816 | 1 | 131767.25 | 32.9 |
| 3 | VIZIANAGARAM | REDDI SRINIVASA RAO | 7489539 | 1 | 165610.59 | 34.7 |
| 4 | VIZIANAGARAM | MUDUNURU VENKATA KRISHNA MURTY RAJU | 7565649 | 1 | 415118.81 | 87.4 |
| 5 | VIZIANAGARAM | GOTTIMUKKALA SUJATHA | 7810482 | 1 | 38092.14 | 8.9 |
| 6 | VIZIANAGARAM | PUDI UMAMAHESWARA RAO | 7818969 | 1 | 39365.7 | 8.3 |
| 7 | RAJAM | KOVAGANA RAMBABU | 4740321 | 1 | 25249.85 | 5.3 |
| 8 | RAJAM | SASAPU PENTANNAIDU | 7333186 | 1 | 718992.85 | 149.6 |
| 9 | RAJAM | KALISETTI BHAGYASRI | 7431068 | 1 | 16545.67 | 3.5 |
| 10 | RAJAM | PEDDINTI APPARAO | 7532359 | 1 | 286139.82 | 62.82 |
| 11 | RAJAM | PRASAD MUNAKALA | 7556578 | 1 | 1145239 | 238.99 |
| 12 | RAJAM | AMITI SIMMANNADORA | 7614936 | 1 | 381944.26 | 79.32 |
| 13 | RAJAM | DUMPALA NEERAJA | 7641357 | 1 | 1546478.6 | 323.21 |
| 14 | RAJAM | SUNKARA DHANUJAYA RAO | 7733801 | 1 | 303173.57 | 63.3 |
| 15 | RAJAM | KARNENA JAGADEESH | 7786992 | 1 | 23827.42 | 5.1 |
| 16 | RAJAM | LANKALAPALLI SURESH | 7820138 | 1 | 156597.99 | 32.92 |
| 17 | RAJAM | CHINTADA MALLESH | 7824903 | 1 | 362414.87 | 75.2 |
| 18 | SALUR | MULAGAPAKA VIJAYA | 7367102 | 1 | 683573.74 | 143.8 |
| 19 | SALUR | GORLI GOWRI | 7373827 | 1 | 248597.48 | 51.9 |
| 20 | SALUR | DOKALA SYAM KUMAR | 7391679 | 1 | 165262.64 | 35.9 |
| 21 | SALUR | KANIMERAKALA ROHITH | 7679788 | 1 | 339119.53 | 71.5 |
| 22 | S KOTA | SARAPATI SURESH KUMAR | 7381365 | 1 | 102403.49 | 23.3 |
| 23 | S KOTA | MUNAGAPAKA KISHORE | 7481723 | 1 | 82175.42 | 17.2 |
| 24 | S KOTA | KOLUSU KIRAN KUMAR | 7581179 | 1 | 256000.75 | 54.7 |
| 25 | S KOTA | CHIPPADA MUTYALA NAIDU | 7675203 | 2 | 400967.7 | 85.6 |
| 26 | S KOTA | THANGUDUBILLI DURGA BHAVANI | 7811655 | 1 | 263458.45 | 56 |
| 27 | KOTHAVALASA | SARIPALLI APPALARAJU | 7366991 | 1 | 44150.5 | 15.5 |
| 28 | KOTHAVALASA | GEDELA ANIL KUMAR | 7391592 | 1 | 72659.9 | 15.8 |
| 29 | KOTHAVALASA | PEDIREDLA GANESHU | 7397722 | 1 | 202725.72 | 45.1 |
| 30 | KOTHAVALASA | CHUKKA ESWARA APPARAO | 7523037 | 1 | 263118.95 | 68.9 |
| 31 | KOTHAVALASA | BHIMIREDDI RAJUBABU | 7546819 | 1 | 184230.52 | 38.8 |
| 32 | KOTHAVALASA | GORLE TRINADH RAO | 7567538 | 1 | 14825.02 | 4 |
| 33 | KOTHAVALASA | PALISETTI VENKATA SATYA DEVI | 7753936 | 1 | 109491 | 23 |
| 34 | KOTHAVALASA | BOJANKI DEMUDU NAIDU | 7766421 | 1 | 25161.56 | 5.3 |
| 35 | KOTHAVALASA | KAMAKULA GANESH | 7817866 | 1 | 30687.74 | 6.4 |
| 36 | SRIKAKULAM | POTNURU PYDI RAJU | 7362674 | 1 | 104529.9 | 30.1 |
| 37 | SRIKAKULAM | KELLI BHASKARARAO | 7382241 | 1 | 378690.56 | 79.1 |
| 38 | SRIKAKULAM | KAJA BHANU VENKAT | 7816943 | 1 | 911430.75 | 236.8 |
| 39 | SRIKAKULAM | DURGAPRASADARAO DASARI | 7818756 | 1 | 84523.71 | 17.6 |
| 40 | SRIKAKULAM | PUJARI RAJU | 7823586 | 1 | 541079.7 | 113.3 |
| 41 | SOMPETA | KORNANA RAJESH | 7545297 | 1 | 170303.8 | 43 |
| 42 | SOMPETA | CHEVITI MAHESH | 7561133 | 1 | 21913.99 | 5.6 |
| 43 | SOMPETA | NOOKOJU DEELIP KUMAR | 7712235 | 1 | 101037.59 | 21.5 |
| 44 | SOMPETA | DUNNA KOKILA | 7829150 | 1 | 113315.08 | 24 |
| 45 | SOMPETA | GARA LAXMINARAYANA | 7831746 | 1 | 648858.61 | 137.4 |
| 46 | AMADAVALASA | CHINTADA RAMANA | 4743635 | 1 | 112147.32 | 23.44 |
| 47 | AMADAVALASA | THONANGI NARASIMHULU | 7625382 | 1 | 77630.85 | 17.15 |
| 48 | AMADAVALASA | ANNEPU SUSEELA | 7629900 | 1 | 13590.52 | 3.1 |
| 49 | AMADAVALASA | YALAMANCHI BARATHI | 7816832 | 1 | 303151.33 | 64.2 |
| 50 | AMADAVALASA | MOGILI KALPANA | 7821265 | 1 | 1185450.1 | 249.6 |
| 51 | TEKKALI | KILLI APPARAO | 7691085 | 1 | 305937.32 | 63.9 |
| 52 | TEKKALI | GEDALA SANTHAMMA | 7818425 | 1 | 271667.5 | 58.8 |
| 53 | TEKKALI | CHEERAPU CHINNABABU | 7832229 | 2 | 536047.5 | 114.2 |
| 54 | BOBBILI | BOUROTU JANARDHANANAIDU | 7776397 | 1 | 14375.41 | 3.3 |
| 55 | GAJAPATHINAGARAM | YALAKALA SHANMUKHARAO | 4747486 | 1 | 109848.86 | 23.4 |
| 56 | ARASAVILLI ROAD | PINNINTI SURIBABU | 4746428 | 1 | 54417.03 | 11.62 |
| 57 | ARASAVILLI ROAD | CHINTADA KRISHNAVENI | 7799619 | 1 | 67729.87 | 14.11 |
| 58 | PALASA | AMBATI PRAVEEN | 7847375 | 1 | 390639.7 | 95.3 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

SRIKAKULAM | 08June 2024

## గంటాను కలసిన అనకాపల్లి జిల్లా దేశం నాయకులు

అనకాపల్లి, జూన్ 7, ప్రభాతవార్త



జరిగిన ఎన్నికల్లో బీమిలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా అతిపెద్ద మెజారిటీతో రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిన గంటా శ్రీనివాస రావుని శుక్రవారం అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన నివాసంలో కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్ మాట్లాడుతూ గంటా విజయం పార్టీ శ్రేణులకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం శ్రీ శిరిడి సాయినాధుని చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు డా. కేకేవి నారాయణ రావు, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ దొర, కాండ్రేగుల రవీంద్ర, శ్రీరామ్ మూర్తి ఉన్నారు.

## కొత్త ప్రభుత్వం ప్రతీ సామాన్య పౌరుడి ప్రభుత్వం

### జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి

వి.ఆర్.పురం, జూన్ 7, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల స్వప్నం నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వం, ప్రతీ సామాన్య పౌరుడికి ఉపయోగపడే ప్రభుత్వమని, ఆమేరకు అధికారులు తమవంతు కృషి చేయాలని జడ్.పి.టి.సి సభ్యులు వాళ్ళ రంగారెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం టిడిపికి చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు,ఆ పార్టీ నాయ కులు తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజీల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిపించటంతోపాటు, ఓటు హక్కు వినియోగం విషయంలో ప్రజలను చైతన్యవంతులను చేసినందుకు వారు తహశీల్దార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఓటింగ్ శాతం పెంచేందుకు మండుటెండలను లెక్క చేయకుండా, తహశీల్దార్ మౌలానా ఫాజిల్ చేసిన కృషిని వారు కొనియాడారు. ఎన్నికల విధులను విజయవంతంగా నిర్వర్తించిన తహశీల్దార్‌ను తాము ఎన్నటికి మరవ బోమని, ఆ పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావు లు అన్నారు. గోదావరి వరదల సమయంలో అధికారులు తమకు అన్ని విధములుగా సహకరించాలని, వరదలకు ముందస్తు చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా తహశీల్దార్‌కు గుర్తుచేశారు. గోదావరి వరదల పరిస్థితులను వారు తహశీల్దార్‌కు వివరించారు. తహసీల్దార్ ను కలిసిన వారిలో వైస్.ఎం.పి.పి వడ్డాణపు భాగ్యలక్ష్మి, ఎం.పి.టి.సి వాళ్ళ వేంకటేశ్వర రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యాదర్శి బురకా కన్నారావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, మండల నాయకులు బొర్రా నరేష్, ముత్యాల చంద్రశేఖర్ రావు, ముత్యాల సిద్దార్థ తదితర నాయకులు ఉన్నారు.

## మత్స్యకార భరోసా చెల్లింపులో ఇన్ని అడ్డంకులా...!

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విస్మయం

భీమునిపట్నం, జూన్ 7, ప్రభాతవార్త



మత్స్యకారుల వేట నిషేధ సమయంలో చెల్లించే మత్స్యకారుల భరోసా చెల్లింపులో గతంలో ఉండే వైసిపీ ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించి మానసిక క్షోభకు గురిచేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మత్స్యకారుల భరోసాకు సంబంధించిన విషయాలపై మాట్లాడారు. ప్రభుత్వ జిఓ ప్రకారం ప్రతీ ఏడాది ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు రెండు మాసాలు సముద్రంలో మత్స్యకారుల వేట నిషేధ సమయంగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ సమయంలో మత్స్యకారులు వేటకు వెల్లరు కాబట్టి ప్రభుత్వం ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి రూ.10వేల భృతి చెల్లిస్తుందని అన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లే సమయంలో ఉపయోగించవలసిన ఆయిల్ సబ్సిడీ కార్డును ఉపయోగించలేదనే కారణంతో జిల్లాలో ఉన్న 2061 మంది మత్స్యకారులకు మత్స్యకారుల భరోసా నిలిపివేశారని అన్నారు. ఇది అధికారుల తప్పిదం కాదా..? అని ప్రశ్నించారు. డీజిల్ ధరలు అధికంగా పెరగడం, ప్రభుత్వ సబ్సిడీ రూ.9 అని చెబుతున్నప్పటికి రూ.7-50పైసలు మాత్రమే ఇవ్వడంలాంటి కారణాలతో మత్స్యకారులు తక్కువ ధరకు వచ్చే డీజిల్ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా మత్స్యకారులకు భరోసా ఇవ్వడం జరుగుతుందని కానీ రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ఏ ముఖ్యమంత్రి అవలంభించని ద్వంద్వ వైఖరి వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిందని అన్నారు. ఎందుకు మత్స్యకారులంటే అంత అలుసని గంటా నూకరాజు ప్రశ్నించారు. టార్గెట్ సబ్సిడీ డీజిల్ కార్డు వాడలేదనే కారణంతో మత్స్యకారుల కళాశీలకు రావలసిన భరోసాను ఆపడం సరికాదని దీనిపై మత్స్యశాఖ కమీషనర్, జాయింట్ డైరెక్టర్ పునరాలోచన చేయాలని కోరారు. అదేవిధంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేయబోయే ప్రజా సంక్షేమ కూటమి ప్రభుత్వం అధికారులకు తక్షణం ఆదేశాలు ఇచ్చి మత్స్యకారులను ఆదుకోవాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు.

## ఇల్లు కూలిన వృద్ధురాలు కుటుంబానికి జమాల్ ఖాన్ ట్రస్ట్ చేయూత


చింతూరు, జూన్ 7, ప్రభాతవార్త



ఇల్లు కూలి తీవ్రంగా నష్టపోయిన వృద్ధురాలి కుటుంబానికి జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేయూతనిచ్చి ఆమెను ఆదుకున్నారు. వివరాల్లోకి వెళితే ఎటపాక మండలంలోని గౌరిదేవి పేట గ్రామానికి చెందిన అమరవరపు కుసుమ అనే వృద్ధురాలు ఇంటిపై గురువారం వచ్చిన పెద్ద గాలి దుమారం, భారీ వర్షం కారణంగా చెట్టు కూలి ఇంటిపై పడటంతో ఇల్లు కూలిపోయింది. ఆ సమయంలో కరెంట్ పోవటంతో కొవ్వొత్తి కోసం వృద్ధురాలి ఇంటి పక్కనే ఉన్న కిరాణా దుకాణానికి వెళ్ళింది. గాలి తాకిడికి ఇంటిపై చెట్టు విరిగిపడటంతో ఇల్లు పూర్తిగా నేలమట్టం అయ్యింది. ప్రాణాపాయం నుండి బయటపడింది కానీ నిలువ నీడ లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న చింతూరుకు చెందిన ప్రముఖ సామాజికవేత్త జమాల్ ఖాన్ శుక్రవారం గౌరీదేవిపేట గ్రామంలో బి.సి కాలనీలో ఉన్న కుసుమ నివాసాన్ని సందర్శించారు. బాధితురాలికి ధైర్యం చెప్పి తనవంతు సహాయంగా సాయిరాం జె.కే.సి.టి ట్రస్ట్ ద్వారా రూ.5వేల నగదును ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ప్రకృతి ప్రకోపానికి ప్రతి రోజూ ఎక్కడో ఒకచోట నష్టం వాటిల్లుతుందని మనం ధైర్యంతో నిలబడి ముందుకు వెళ్ళాలని బాధలను ఓర్చుకొని భగవంతుని సాయం కోరుతూ తోటి వారికి సహాయ పడాలని కోరారు. అనంతరం ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు, ఇనుప పైపులు పంపిని అందజేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జె.కే.సి.టి ట్రస్ట్ సభ్యులు ఎస్.కే. షాజహాన్, అమరవరపు నారాయణ, రాము, నరేష్ సత్యనారాయణ, కొప్పూరు ఇంద్రమ్మ, గొల్లపల్లి కృష్ణవేణి, చిలక ఈశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

డుంబ్రిగుడ రూరల్, జూన్ 7, ప్రభాతవార్త



మండలంలోని శాఖ గ్రంథాలయం వారోత్సవాలు సందర్భంగా రెండు వారాల నుండి జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ముగిసింది. రెండు వారాల నుండి క్రీడారంగంలో విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు వారి నైపుణ్యాలను గుర్తించి ఈ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల ఎంపీడీవో జయ ఉమా చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యత పట్టుకునేందుకు అవకాశం వచ్చిందని ఆమె అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణకుమారి, శాఖ గ్రంథాలయ అధికారి సునీత, ఉపాధ్యాయులు సింహాద్రి, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



**భీమిలి ఎమ్మెల్యేగా విజయం సాధించిన గంట శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపిన 50వ వార్డు టీడీపీ ప్రెసిడెంట్ సనపల వరప్రసాద్. శుక్రవారం ఎంవీపీ కోలనీలో గంటని కలసి శాలువా సత్కరించారు సనపల. (భీమునిపట్నం-ప్రభాతవార్త)**

## అయ్యన్నపాత్రుడుని, బండారుని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జానకి

మునగపాక, జూన్ 7, ప్రభాతవార్త



నర్సీపట్నం ఎమ్మెల్యేగా విజయం సాధించిన కూటమి తరుపున టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి చింతకాయల అయ్యన్న పాత్రుడును, మాడుగుల ఎమ్మెల్యేగా విజయం సాధించిన బండారు సత్యనారాయణమూర్తిని శుక్రవారం తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆడారి జానకి అబ్బాయి నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.

## చిన్న వయసు నుండే విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

### ఘనంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం




యలమంచిలి పట్టణంలో గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమాలను శాఖా గ్రంథాలయాధికారి వి.ఆనంద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పౌరసేవ సంఘం అధ్యక్షులు పూల్లా వెంకట్రావు అధ్యక్షత వహించారు, వివిధ పోటీల్లో, వ్యాసరచన, చిత్రలేఖనం, డిబేట్, డాన్స్, పాటలు, మ్యూజికల్ చైర్, విజేతలకు స్వర్గీయ రిటైర్డ్ కలెక్టర్ ఐ.ఎస్.రావు పేరున వారి కుమార్తె శ్రీమతి అనూరాధ (పదివేలు విలువ గల బహుమతులు) అందజేశారు. అనంతరం అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు లోనే విజ్ఞానాన్ని పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తదుపరి, అనూరాధకి, విద్యా ర్థులు శిక్షణ ఇచ్చినా వై.అప్పారావు, కె.దుర్గారావు ఫిజికల్ డైరెక్టర్ సన్మానించారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ ఆడారి పూరీ జగన్నాథ్, కె.పాపారావు సన్యాసిబాబు, షేక్ అబ్దుల్లా సూరిబాబు, గ్రంథాలయం సిబ్బంది కె.నాగరాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు గ్రంథాల యం తరుపున బహుమతి ప్రదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, పాఠకులు, పాల్గొన్నారు.

## ఏటికొప్పాక తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచలి, జూన్7, ప్రభాతవార్త

నేడు 33/11కె.వి దార్లపూడి సబ్ స్టేషన్ పరిధిలో గల 11కెవి ఏటికొప్పాక పరిధిలో ఫీడర్ లైన్ సంబంధించిన లైన్లు మెయింటినెన్స్ పనులు, చెట్టు కొమ్మలు తొలగించు పనులు నిమిత్తం ఉదయం 7 గంటలనుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఏటికొప్పాక గ్రామంలో కరెంటు సప్లై నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ తెలిపారు. అవసరం ఉన్నచోట ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయబడును వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ఉదయం నాలుగు గంటల నుండి 7గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా చేయబడును. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## ఘనంగా ముగిసిన విద్యార్థుల విజ్ఞాన వేసవి శిబిరం వేడుకలు

పాయకరావుపేట, జూన్ 7, ప్రభాతవార్త



పాయకరావుపేట శాఖా గ్రంథాలయంలో గత మే నెల 15 నుండి ప్రారంభమైన విద్యార్థుల విజ్ఞాన వేసవి శిబిరం వేడుకలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయని గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు పేర్కొన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిధులుగా స్ధానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.ఎస్.భవానీ హాజరయ్యారు. ఈ సందర్భంగా భవానీ మాట్లాడుతూ గ్రంథాలయా లపట్ల గ్రామాలు, పట్టణాలలో అవగాహన కల్పించే వివిధ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. వేసవి సెలవులను పురస్కరించుకుని గత కొంతకాలంగా గ్రంథాలయంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, కథలు చదవడం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు. రిసోర్స్ పర్సన్ సీతారామయ్య మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని సద్విని యోగం చేసుకుంటూ మేధోశక్తిని పెంపొందించుకోవాలన్నారు. పాయకరావుపేట శాఖా గ్రంథాల యంలో విద్యార్థులు కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించి పుస్తక పఠనం, స్పోకెన్ ఇంగ్లీషు, కుట్లు అల్లికలు, పద్యపఠనం, చదరంగం, కథలపోటీలు, వ్యాసరచన, వక్తృత్వం వంటి పోటీలను రిసోర్స్ పర్స న్‌ల పర్యవేక్షణలో నిర్వహించిన గ్రంథాలయాధికారి లక్ష్మణరావు సేవలు అభినందనీయమని ఆమె అన్నారు. జాతీయ అంతర్జాతీయ నాయకుల చరిత్రలు, మ్యాగజైన్, పోటీపరీక్షల పుస్తకాలును సద్విని యోగం చేసుకోవాలని లక్ష్మణరావు అన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు గ్రంథాల యాలను సద్వినియోగం వలన కలిగే ఉపయోగాలను చిన్నారులకు వివరించారు.

### రిసోర్స్ పర్సన్‌లకు ఘన సన్మానం

ఈ వేసవి శిబిరం వేడుకలలో విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్‌లు ఎస్.సీతా రామమూర్తి, వై.అచ్యుతరావు, ఎన్.టి.సీతారామమూర్తిలను గ్రంథాలయ సిబ్బంది సత్కరించారు.

### చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు..

ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన చిన్నారులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఆర్.వి.రత్నం మాష్టారు, యోగా టీచర్ ప్రసాద్, పాఠకులు సూర్యనారాయణ, తాళ్ళరావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ ద్వారా వరి విత్తనాలను పంపిణీ

### పంచాయితీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, జూన్7, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం దారేల పంచాయితీ పరిధిలో సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో రైతులకు 90%శాతం సబ్సిడీ ద్వారా వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ 90% సబ్సిడీ ద్వారా శ్రీకాకుళం సన్నాలు, శ్రీధృతి, ఇంద్ర, అమర వివిధ రకాల వరి విత్తనాలను పంచాయితీ రైతులకు 90% సబ్సిడీ ద్వారా అందిస్తున్నామని ఇదంతా రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇంకా ఎవరికీ అవసరం ఉన్న పంచాయితీ రైతు భరోసా కేంద్రం వద్ద వెళ్ళి రైతులు తీసుకోవాలని ఈ విత్తనాలు మూడు నెలల తక్కువ కాలంలో పంట చేతికి అందుతుందని పంట ఉత్పత్తి పెరుగుతుందని రైతులందరు గమనించి వరి విత్తనాలను తీసుకోవాలని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ అర్జున్న, హార్టికల్చర్ అసిస్టెంట్ చందు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో గేదెలు మృతి

ఎటపాక, జూన్ 7, ప్రభాతవార్త

విద్యుత్ ఘాతంతో ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఏర్పాటు చేసిన ఎర్త్ వైర్ తగిలి ఐదు గేదెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొల్లు గూడెం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన గార్లపాటి రామారావుకి చెందిన రెండు పెద్ద గేదెలు, గార్లపాటి శ్రావణికి చెందిన ఒక పెద్ద గేదె,అలాగే గార్లపాటి శ్రీమతికి చెందిన ఒక పెద్ద గేదె,ఒక చిన్న గేదె శుక్రవారం ఉదయం యాజమానుల ఇండ్ల నుంచి మేతకు బయటకు వెళ్ళాయి.ఈ క్రమంలో కొల్లుగూడెం వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌కి ఏర్పాటు చేసిన ఎర్త్ బిట్ తగిలి మృత్యువాత పడ్డాయి. సమాచారం అందుకొని ఘటనా స్థలికి చేరుకున్న విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ రాజ్‌కపూర్ పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటన విషయంలో తమ శాఖా పరంగా విద్యుత్ ప్రసరణకి సంభందించి టాంజెస్ట్ టెస్టింగ్ చేస్తామన్నారు.ఇలావుంటే పశువుల యాజమానులు మాట్లాడుతూ ఒక్కో పెద్ద గేదె రూ.లక్షా 20 వేల నుంచి లక్షా 50 వేల వరకూ అలాగే చిన్న గేదె విలువ రూ.60 వేల నుంచి రూ.70వేల విలువ ఉంటాయని వాపోయారు. తమ కుటుంబాలకు ఆర్థిక ఆదరువైన గేదెల మృతితో ఎంతో నష్టం వాటిల్లిందని తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం

### ప్రజలలో ఉన్న వ్యతిరేకతే ఈ మార్పు : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, జూన్ 7,ప్రభాతవార్త

ప్రజలలోను వ్యతిరేకత ఓటు ద్వారా మార్పు చూపించారని,ప్రజలు మార్పు కోరుకున్నారని అందుకనే ఇంతటి ఘన విజయాన్ని అందించారని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గాజువాక నియోజకవర్గం 76వ వార్డు భర్మా కాలనీలో వార్డు కార్పొరేటర్ గందం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అమ్మవారు మొక్కను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు కి పసుపు కుంకమలు సమర్పించి, 101 కొబ్బరికాయలు అమ్మవారి సమర్పించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ గదం శ్రీనివాసరావు మాట్లాడుతూ పల్లా శ్రీనివాసరావు ఎంఎల్ఏగా విజయం సాధించి, తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తే అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పిస్తామని మొక్కుకున్నామని, ఆ మొక్కును చెల్లించుకున్నామని తెలిపారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాక ప్రజలు అఖండ విజయాన్ని అందించారని వారికి ఎప్పుడూ రుణపడి ఉంటానని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను త్వరతిగతిన నెరవేరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బాసెట్టి అప్పారావు, తాటికొండ సుదర్శన్, కాతా బాలకృష్ణ, వెల్లంకి శివరాం ప్రసాద్, వియ్యప్ప వెంకన్న, రౌతు గోవింద్, ములకల పల్లి ఈశ్వర రావు, కూన వెంకట రావు, రాజా, సత్యారావు, శివ టీడీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత కోసం టచ్ ఫౌండేషన్ క్రీడా పోటీలు

### గిరి గ్రామంలో శోభ ఇమ్మాన్యుయల్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్

అరకులోయ, జూన్ 7, ప్రభాతవార్త



గిరిజన గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న టచ్ ఫౌండేషన్ గిరి యువతను ఉత్సాహ పరిచేందుకుగాను వాలీబాల్ టోర్నమెంట్లును నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా అరకులోయ నియోజకవర్గం, డుంబ్రిగుడ మండలం, గసభ పంచాయితీ పరిధిలోని గొంది వలస గ్రామంలో ఇటీవల శోభ ఇమ్మాన్యూయల్ అమ్మ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం కెప్టెన్ ఎస్ ఇమ్మాన్యుయల్ (కమాండ్, ఏపీ స్పెషల్ పోలీస్ రిటైర్డ్) ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులను అందజేశారు. అలాగే వాలీబాల్ టోర్నమెంట్లో విజేతగా నిలి చిన గొందివలస జట్టుకు, అదేవిధంగా ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు నిర్వాహకులు నగదు బహు మతిని కూడా అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఎస్.ఇమ్మాన్యుయల్ మాట్లాడుతూ యువత ను క్రీడల్లో ప్రోత్సహించి వారి నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఇటువంటి టోర్నమెంట్లు దోహద పడతాయని చెప్పారు, గిరిజన గ్రామాల్లో చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్న టచ్ ఫౌండేషన్ నిర్వాహ కులు లక్ష్మోజి రావు, టచ్ ఫౌండేషన్ చైల్డ్ కేర్ నేషనల్ డైరెక్టర్ బి.షెబిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కాగా వాలీబాల్ నిర్వహణకు ఆర్థిక సహకారం అందించిన సుజిత్ ఇమ్మాన్యుయల్ కు టచ్ ఫౌండేషన్ నిర్వాహకుడు లక్ష్మోజి తన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అప్పారావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్.జగన్‌ను కలిసిన నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం, జూన్ 7,ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్. జగన్ మోహన్ రెడ్డిని శుక్రవారం నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కలిశారు. తాడేపల్లిలో జగన్‌ను కలిసి ఈ ఎన్నికల్లో జరిగిన పరిణామాలపై సమీక్షించారు. పోలింగ్ విధానం, పోలైన ఓట్లపై జగన్ తీరా తీశారు.

## బ్లాక్మెయిలర్ అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అప్పులు తీర్చుకోవడానికి ఓ యువకుడు బ్లాక్మెయిలర్‌గా అవతారం ఎత్తాడు. తాను ఎవరి దగ్గరైతే పని చేశాడో వారినే టార్గెట్ చేశాడు. వాట్సాప్ కాల్స్ ద్వారా వారిని బెదిరిస్తూ ప్రాణ భయం చూపించాడు. చివరిగా రియల్ ఎస్టేట్ వ్యాపారిని బ్లాక్మెయిల్ చేయగా బాధితుల ఫిర్యాదు మేరకు పీఎంపాలెం, టాస్క్ ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగి చాకచక్యంగా నిందితుడిని అరెస్టు చేశారు. శుక్రవారం సాయంత్రం పిఎంపాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నార్త్ ఏసీపీ సునీల్ కుమార్ వివరాలను తెలిపారు. పీఎంపాలెం, కారుషెడ్ జంక్షన్ ప్రాంతంలో పోతిన వెంకటరావు తన భార్య, ఇద్దరు కుమారులుతో నివాసం ఉంటున్నారు. పోతిన వెంకటరావు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండగా, అతని భార్య చార్టర్డ్ అకౌంటెంట్ ప్రాక్టీస్ చేస్తున్నారు.ఈ మేరకు ఈ నెల 2వ తేదీ రాత్రి 9.30గంటల సమయంలో గుర్తుతెలియని వాట్సాప్ నెం.7416384335 నుండి పోతిన వెంకటరావు నెంబర్‌కు కాల్ వచ్చింది. అతని ఇద్దరు కుమారులలో ఒకరిని చంపమంటూ డీల్ వచ్చిందని, అడిగిన డబ్బులు ఇవ్వకపోతే డీల్ ప్రకారం పని పూర్తి చేస్తామని బెదిరించారు. దీంతో పోతిన వెంకటరావు భయపడి ఆ వాట్సాప్ నంబర్‌ని బ్లాక్ చేశాడు. బ్లాక్మెయిల్ కాల్ కారణంగా వెంకటరావు కుటుంబంతో సహా రెండు రోజులు ఇంట్లోనే ఉండిపోయాడు. తర్వాత బ్లాక్మెయిలర్‌తో మాట్లాడడానికి గాను వెంకటరావు ఈ నెల 5న మధ్యాహ్నం సుమారు 1గంటకు వాట్సాప్ నంబర్‌ను అన్లాక్ చేశాడు. మధ్యాహ్నం 1.35 గంటలకు అతనికి ఆ నంబర్ నుండి వాట్సాప్ కాల్ వచ్చింది, కాల్ లిఫ్ట్ చేయగా ఎవరూ మాట్లాడలేదు. తన కొడుకుని చంపకుండా ఉండటానికి రూ.20 లక్షలు ఇవ్వాలని రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకటరావు కు వాట్సాప్ మెసేజ్‌లు వచ్చాయి. దీంతో భపడిపోయిన రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకటరావు బ్లాక్మెయిలర్‌కి రూ.5 లక్షలు ఇస్తానని అంగీకరించాడు. డబ్బులను సాంకేతిక కాలేజీ గేటు నెం.2 వద్ద ఇవ్వాలని బ్లాక్‌మెయిలర్ చెప్పడంతో తన కుటుంబానికి హాని జరిగుతుందేమోనని భయపడి బాధితుడు పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే కేసు నమోదు చేసి పిఎంపాలెం, టాస్క్‌ఫోర్స్ పోలీసులు కలిసి స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. పిఎంపాలెం సిఐ రామకృష్ణ అతని సిబ్బంది మాటువేసి, రియల్ ఎస్టేటర్‌ని డబ్బులుతో సాంకేతిక కాలజీ గేటు నెం.2 వద్దకు పంపించారు. డబ్బులు తీసుకో డానికి బ్లాక్‌మెయిలర్ ఏపీ 31 బికె 4040 కారులో వచ్చి డబ్బులు తీసుకొంటుండగా పోలీసులు చాక చక్యంగా నిందితుడు శివకోటి నాగ వెంకట పవన్‌ను అదుపులోకి తీసుకొన్నారు. నిందితుడిని విచారిం చగా తనకు రూ. 15 లక్షలు వరకు అప్పులు ఉన్నాయని, వాటిని తీర్చేందుకుకే బెదిరింపులకు పాల్పడి నట్లు నిందితుడు విచారణలో తెలిపాడు. నిందితుడి నుండి రూ.2,45,000లు బటన్ నైఫ్, కారు, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.


### ముగ్గురికి వాట్సాప్ కాల్స్ ద్వారా బెదిరింపు..

రియల్ ఎస్టేట్ వ్యాపారిని బెదిరించి పోలీసులకు చిక్కిన నిందితుడు శివకోటి నాగ వెంకట పవన్ రాం బిల్లి మండలంలోని ఒక గ్రామానికి చెందిన వాడని 2017 నుండి పిఎంపాలెంలో నివాసం ఉంటున్నట్టు నార్త్ ఏసీపీ సునీల్ కుమార్ తెలిపారు. గతంలో నిందితుడు మొబైల్ షో రూమ్ లోను సాఫ్ట్‌వేర్ ఆఫీసు లోను, డీ-మార్ట్ మేనేజర్ దగ్గర పనిచేసినట్టు చెప్పారు. అలాగే జుమాటో, రాపిడోలోనూ నిందితుడు పనిచేశాడని తెలిపారు. అప్పులు తీర్చుకోవడానికి తాను పనిచేసిన వారిలో బడా వ్యక్తులను టార్గెట్ చేసి బెదిరింపులకు పాల్పడినట్టు ఏసీపీ తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారితో పాటుగా నిందితుడు డి-మార్ట్ మేనేజర్‌ని, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను కూడా బెదిరించినట్టు చెప్పారు. ఈ ఫిర్యాదులో వారిని కూడా బాధితులుగా చేర్చి తదుపరి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలనీ ఏసీపీ సూచించారు. ఈ సమావేశంలో పిఎంపాలెం సిఐ రామకృష్ణ, ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు మోదకొండమ జాతర విజయ వంతం చేయండి

### భక్తులకు సౌకర్యవంతమైన ఏర్పాట్లు -5 రోజులు భారీ వాహనాలు నిషేధం : జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత

పాడేరు, మే7, ప్రభాతవార్త



ఈనెల 9,10, 11 తేదీలలో నిర్వ హించనున్న ఉత్తరాంధ్రా ఇలవేల్పు, గిరిజన ఆరాధ్య దైవం మోదకొండమ్మ జాతరను విజవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదేశించారు. అమ్మవారి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అమ్మవారి ఘటాలు శతకం పట్టుకు తరలింపు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, విద్యుతు సదుపాయాలు, భోజన వసతి సౌకర్యాలు ఏర్పాట్లు, వైద్య సేవలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. తాగునీటి సమస్య లేకుండా మంచి నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు సూచించారు. క్లోరినేషన్ చేసిన మంచినీటిని సరఫరా చేయాలని చెప్పారు. వంటగ్యాస్ సమస్య లేకుండా వినియోగదారులకు గ్యాస్ సరఫరా చేయాలని చెప్పారు. జాతర సంద్భంగా అదనపు సిబ్బందిని నియమించి మెరుగైన పారిశుద్ధ్యపు పనులు నిర్వహించాలని జిల్లా పంచాయితీ అధికారులను ఆదేశించారు. తగినన్ని బస్సులను నడపాలని ఆర్టీసి అధికారులకు చెప్పా

### భారీ వాహనాలు నిషేధం...

జాతర సమయంలో భారీ వాహనాలు ఘాట్‌రోడ్డులో ప్రయాణం నిషేధించామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నాలుగైదు రోజులు భారీ వాహనాలను అనుమతించవద్దని పోలీసు, రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రైవేటు వాహనాలు పరిమితికి మించి రవాణా చేయకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆర్టిఓ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 750 మంది పోలీసులతో పోలీసు బంధోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆలయం వద్ద, శతకం పట్టు, సినిమాహాలు సెంటర్లలో పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు. కంట్రోల్ రూమ్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

### వాహనాల పార్కింగ్..

ఉత్సావాలకు వచ్చే భక్తుల వాహనాలకు మూడు ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు ఎస్పీ ధీరజ్ స్పష్టం చేసారు. విశాపట్నం నుండి పచ్చే వాహనాలకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సమీపంలోను, చింతపల్లి, జి.మాడుగుల మార్గంలో వచ్చే వాహనాలకు స్థానిక సెంటాన్స్ స్కూలు సమీపంలోను, అరకు వ్యాలీ, పెదబయలు మార్గంలో వచ్చే వాహనాలకు తలారిసింగ్లోను పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డి.ఆర్.ఓ, పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ విశ్వామిత్ర, గిరిజన సంక్షేమశాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం.రాజు, డి.డి.ఐ. కొండలరావు, జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ లీలాకుమార్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, పలువురు జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ అధ్యక్ష కె.రామారావు, సెక్రటరీలు టి.ప్రసాద నాయుడు, వై.శ్రీను, కె.రమణ తదితరులు పాల్గొన్నారు.



టిడిపి జాతీయ అధ్యక్షుడు, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్‌ను శుక్రవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అలాగే తన మామ, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణను కూడా అభినందించారు.

- ప్రభాతవార్త, విశాఖపట్నం



# గంటాను కలిసిన అనకాపల్లి టిడిపి నాయకులు



6లో



టిడిపి ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ని మంగళగిరిలో శుక్రవారం మర్యాదపూర్వంగా కలిసిన పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు.
- ప్రభాతవార్త, విశాఖపట్నం



టిడిపి ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ని శుక్రవారం మర్యాదపూర్వంగా కలిసిన నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్న తనయుడు విజయ్. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు.
- ప్రభాతవార్త, విశాఖపట్నం

# పోరాట యోధుడు..వంశీకృష్ణ

- తెలుగుశక్తి అధ్యక్షుడు బివి రామ్



8లో

# ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం

- గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



6లో



# పాడేరు సెబ్ స్టేషన్‌కు బెస్ట్ స్టేషన్ అవార్డు

పాడేరు, జూన్ 7, ప్రభాతవార్త:

పాడేరు సెబ్ స్టేషన్ సిఐ, ఎస్ఐలు, సిబ్బంది అత్యుత్తమ విధులు అందిస్తున్నందుకు స్టేషన్‌కు బెస్ట్ స్టేషన్ అవార్డు, అలాగే ఎస్ఐ టి.సురేష్‌కుమార్‌కు బెస్ట్ ఎఫెక్టివ్ ఎన్‌ఫోర్సుమెంట్ అవార్డును సెబ్ కమిషనర్ చేతుల మీదుగా శుక్రవారం విజయవాడలో అందుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో సూపరింటెండెంట్ ఎస్.శ్రీని వాసరావు అసిస్టెంట్ ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ నాగ రాహుల్ ఆధ్వర్యంలో.. సెబ్‌కమీషనర్ ఎం.రవిప్రకాష్ చేతుల మీదుగా పాడేరు సెబ్ స్టేషన్‌కు బెస్ట్ స్టేషన్ అవార్డు, పాడేరు ఎస్ఐ టి.సురేష్‌కుమార్‌కు బెస్ట్‌ఎన్‌ఫోర్సుమెంట్ అవార్డును అందజేసారు.

# వంశీకృష్ణకు ఘన స్వాగతం పలికిన కూటమి శ్రేణులు



8లో



# బొత్సపై కేసు పెట్టాలి

- టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ



8లో

# కూటమికి ఏపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అభినందనలు

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ విశాఖ జోన్ - 2024 అసెంబ్లీ ఎన్నికలలో అఖండ విజయాన్ని సాధించినందుకు టీడీపీ దాని మిత్రపక్షాల ఎంపి, ఎమ్మెల్యేలకు తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, సౌత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజుకు ఏపీ ఛాంబర్స్ అభినందనలు తెలిపారు. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, నియోజకవర్గాలలో విజయం సాధించారు. ఏపీ ఛాంబర్స్ రాష్ట్రంలో అతిపెద్ద పరిశ్రమల సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాని సభ్యులతో ఆంధ్రప్రదేశ్‌లో బలమైన ఉనికిని కలిగి ఉంది. పరిశ్రమను పురోగమింపజేయడానికి కేంద్రం, రాష్ట్ర స్థాయిలో కొత్తగా ఎన్నికైన ప్రతినిధులతో ఏపీ ఛాంబర్స్ పని చేస్తుంది. చైర్మన్ శ్రీనాథ్ చిత్తూరి, ఉపాధ్యక్షుడు పి. శోభన్‌ప్రకాష్ తెలిపారు.

# బ్లాక్ మెయిలర్ అరెస్టు

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన నార్త్ ఏసిపి సునీల్‌కుమార్



6లో

# ఏయూ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఆచార్య నాగరాజ మృతి

సెలవులకు కర్ణాటకలోని స్వస్థలానికి వెళ్లి ...

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

ఆంధ్రాయూనివర్సిటీ మరో అచార్యుడ్ని కోల్పోయింది 2014లో స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియమితులై అంచెలంచెలుగా ఎదిగి అసిస్టెంట్ ప్రిన్సిపాల్‌గా పని నాగరాజు మృతి చెందారు. వేసవి సెలవులకు కర్నాటకలోని తనస్వస్థలానికి వెళ్లి అనుకోని విధంగా ఆయన అనంత లోకాలకు వెళ్లిపోయారు. ప్రొఫెసర్ నాగరాజు మితభాషి, నిగర్వి, మృదుస్వభావి అని సహచరులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆయనకు భార్య నాలుగేళ్ల కుమార్తె ఉన్నారు. బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా కూడా ఆయన పని చేశారు. న్యాక్ ఫీర్ టీంలో సభ్యుడిగా ఉన్నత్ భారత్ డైరెక్టర్‌గా కూడా పని చేస్తున్నారు. సీఏఎస్ - మిగతా 8లో



# మోదకొండమ్మ జాతరను విజయవంతం చేయండి


- అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశంలో అల్లూరి జిల్లా కలెక్టర్ విజయసునీత



6లో

# 11 మంది అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతు

భీమిలి నియోజకవర్గంలో అభ్యర్థుల ఓట్లను అధిగమించిన నోటా..



ఆనందపురం, జూన్ 7, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఒక స్వతంత్ర అభ్యర్థిని మినహాయిస్తే మిగతా పార్టీల స్వతంత్ర అభ్యర్థులకు పడిన ఓట్ల కంటే నోటాకే అధికంగా పడ్డాయి. దీంతో 11 మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. భీమిలి నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మొత్తం 27,75,747 ఓట్లు పోలయ్యాయి. అందులో టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు 1,76,230 ఓట్లు వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు 83,829 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి అడ్డాల వెంకటవర్మ రాజుకు 5147 ఓట్లు స్వతంత్ర అభ్యర్థి బుత్తల రాముకు 4032 ఓట్లు , నోటాకు 3061 ఓట్లు పోలయ్యాయి. కాగా పోటీ చేసిన అభ్యర్థికి డిపాజిట్లు దక్కాలంటే పోలైన ఓట్లలో 1/6 వంతు ఓట్లు సాధించాలి .. కానీ 11 మంది అభ్యర్థులు 1/6 వంతు సాధించలేదు సరికాదా వారికి నోటా కంటే తక్కువ ఓట్లు పడ్డాయి. బీఎస్పీ అభ్యర్థి -మిగతా 8లో

# మందేసి... చిందేసిన హోంగార్డు

మద్యం సేవించి

బైకు నడుపుతూ హల్‌చల్

డ్రంక్ అండ్ డ్రైవ్ నుంచి తప్పించడానికి పోలీసుల యత్నం

8లో

## పోరాటయోధుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట ఇచ్చి మడమ తిప్పినా ప్రజలు మాత్రం మాట తప్పకుండా వైఎస్ జగన్‌ను గద్దె దించి తగిన విధంగా బుద్ధి చెప్పారని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్ అన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ను అబినందించారు. డాబాగార్డెన్స్ సమీపంలో ఉన్న కృష్ణా గార్డెన్స్‌లోని ఆయన కారా ్యలయంలో వంశీని కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఆయన ఒక యోదుడిగా ఉత్తరాంధ్ర ప్రజల ఆత్మగౌరవం నిలిపే విధంగా పోరాటం చేసి ప్రజా విజయం సాధించారన్నారు ఎప్పుడో ఎమ్మెల్యే కావాల్సిన వంశీపట్ల వైసీపీకి అవమానాకరంగా వ్యవహరించి కార్పొరేటర్ పదవికి పరిమితం చేయాలని భావించిందన్నారు. మరోవైపు మేయర్ పదవి ఇస్తామని చెప్పి మరో మోసం చేసిందన్నారు. ప్రత్యక్ష రాజకీయాలలో కొనసాగడం వంశీకి ఇష్టం అయినప్పటికి ఎమ్మెల్సీ పదవిని కేటాయించిందన్నారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీ పదవి మరో నాలుగేళ్ళు ఉన్నప్పటికి వైసీపీ నుంచి బయటికి వచ్చి తన సత్తా ఏమిటో చూపించారన్నారు. మరోవైపు ప్రజలు కూడా వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌కు తిరుగులేని మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారన్నారు. ఏది ఏమైనప్పటికి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తనకు మంచి మిత్రుడుని భవిష్యత్తులో ప్రజలకు మరింతగా సేవలను అందించాలని బివి రామ్ ఆకాంక్షించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్దిగా వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే అని అన్నారు.

## బొత్స సత్యనారాయణపై కేసు పెట్టాలి

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

బొత్స సత్యనారాయణ పై కేసు పెట్టాలి అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జి అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌లో ఎటువంటి బదిలీ చేయకూడదని చెప్పారు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పెద్ద దోపిడి దారుడు అతని గత చరిత్ర ద్వారా తెలుస్తుందన్నారు. టీచర్లను బదిలీ చేస్తామని 3నుంచి 6లక్షలు వసూలు చేశారు. అక్రమంగా 50 నుంచి 100కోట్లు కొట్టేశారు టీచర్లు ఇప్పటికే చాలామంది ఫిర్యాదు చేశారన్నారు. బొత్స అండ్ టీమ్‌పై కేసు కట్టాలి ఈ కుంభకోణంలో ఉన్న వారిని బదిలి పెట్టేది లేదు అని హెచ్చరించారు. గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎపీ ప్రజలు కూటమి చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా విజయం అందించారని ఆనందం వ్యక్తం చేశారు. గాజువాక ప్రజలు నాకు రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో అత్యధిక మెజారిటీ ఇచ్చారు అని తెలిపారు. టీచర్ల బదిలీ కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన బొత్స సత్యనారాయణ సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. టీచర్ల తరపున మేము కూడా పోలీసులకు ఫిర్యాదు చేస్తాం తప్పనిసరిగా బొత్సా టీమ్ పై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం అని చెప్పారు. అన్ని డిపార్ట్మెంట్‌ల్లోనూ ఈ తరహా కుంభకోణాలు జరిగాయి. వాటిపైనా దృష్టి పెడతాం అని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వంశీకృష్ణకి ఘన స్వాగతం పలికిన అభిమానులు

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

విజయవాడ పర్యటన ముగించుకొని విశాఖ నగరానికి చేరుకున్న జనసేన విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి విశాఖ రైల్వే స్టేషన్‌లో కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. విజయవాడలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో పాటు పలువురు ముఖ్య నేతలను కలిసి శుక్రవారం అర్ధరాత్రి విశాఖ నగరం వంశీకృష్ణ శ్రీనివాస్ చేరుకున్నారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులతో పాటు అధిక సంఖ్యలో అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఆచార్య నాగరాజు మృతి

7వ పేజీ తరువాయి..

కమిటీ మెంబర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఈ అనుకోని సంఘటన పట్ల స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అధ్యాపకులు రీసెర్చ్ స్కాలర్స్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. నాగరాజు మృతి పట్ల వారి విభాగంలో గురువారం సంతాపం సభ కూడా ఏర్పాటు చేశారు. ఆయనకు కన్నీటి నివాళులర్పించారు. చిన్న నాటి నుంచి కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నారని ఆయన కుటుం బ సభ్యులకు తమవంతు సహకారం అందిస్తామని ఏయూ అధ్యాపకులు తెలిపారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. నరసింహారావు ఎకనామిక్స్ విభాగాధిపతి ఎస్. పుల్లారావు వివిధ విభాగాల అధ్యాపకులు చైతన్య సుధా వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ డాక్టర్ జి. సుమతి హాజరై నివాళులర్పించారు.

## 11 మంది అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతు

7వ పేజీ తరువాయి..

భాగం గోపాలరావుకు 2523 ఓట్లు జైభరత్ నేషనల్ పార్టీ అభ్యర్థి ఇల్లిపిల్లి అనిల్ కుమార్‌కు 6వేలు స్వతంత్ర అభ్యర్థి బావిశెట్టి రమణబాబు కు 512 మేకా సత్యకిరణ్ కు 482 రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి కోలా హరిబాబుకు 349 స్వతంత్ర అభ్యర్థి బొప్పర్ల శరవణ్ గణేష్ కు 393 , నూకల సూర్యప్రకాష్, 288, నాగోతు నాగమణి కు 259జాతీయ జనసేన పార్టీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు కు 183, స్వతంత్ర అభ్యర్థి నందికొల్ల సంధ్య కు 164సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థి వోడిపల్లి రాజుకు 134 చొప్పున ఓట్లు పడ్డాయి దీంతో వీరందరూ డిపాజిట్లు కోల్పోయారు.

## మందేసి చిందేసిన హోం గార్డు

### మద్యం సేవించి బైకు నడుపుతూ హల్చల్ -డ్రంక్ డ్రైవ్ నుండి తప్పించుకోవడానికి పోలీసుల ప్రయత్నం.. ! -ప్రజలు ఎదురు తిరగడంతో అడ్డం తిరిగిన కథ -పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రంకెన్ పరీక్షలు నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

మద్యం మత్తులో కళ్ళు తేలిపోతున్నా.. కాళ్లు నిలబడలేకపోతున్నా ఏం ధైర్యమో ఏమో ఒక హోం గార్డు బైకు మీద ప్రయాణిస్తూ హల్చల్ సృష్టించాడు. పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి కార్ షెడ్ జంక్షన్ దగ్గర శుక్రవారం రాత్రి సుమారు 9గంటల ప్రాంతంలో సదరు హోం గార్డు మద్యం మత్తులోనే బైకును నడుపుతూ సిగ్నల్ పాయింట్ వద్ద ఆపాడు. బండి మీద ఉంటూనే సదరు హోం గార్డు ఊగుతూ తేలుతూ ఉన్నాడు. ఆ సంఘటన తోటి వాహనదారులందరూ గమనిస్తూనే ఉన్నారు. ఇదిలా ఉండగా ఆ సమయంలో పోలీసులు డ్రంక్ డ్రైవ్ తనిఖీలను పోలీసులు నిర్వహిస్తున్నారు. పోలీసులు అందరినీ చెక్ చేసి సదరు హోం గార్డును చెక్ చేయకపోవడంతో ప్రజలు పోలీసులను ప్రశ్నించారు. ప్రజలకు ఒక రులు పోలీసులకు ఒక రూలా అంటూ నిలదీశారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న హోం గార్డు అక్కడ ఊగుతూ పడుతూ హల్చల్ సృష్టించాడు. ఆ సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ట్రాఫిక్ సిఐ అడిష్నల్ మేరకు అక్కడికి ఒక ఎస్సై చేరుకొని పోలీస్ జీపులో సదరు హోం గార్డు కిపోలీసు స్టేషన్‌కు తరలించి డ్రంక్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. పోలీసుల పరువు పోయే విధంగా ప్రవర్తించిన హోం గార్డును చూసి అందరూ ముక్కున వేలేసుకున్నారు.

## పాండ్రంగిలో అత్యధిక మెజార్టీ తెచ్చిపెట్టిన ఆర్ఎస్‌డిపి అప్పల నరసింహ రాజుకు సన్మానం

భీమునిపట్నం, జూన్ 7, ప్రభాతవార్త



భీమిలి శాసనసభ ఎన్నికలలో విశాఖ పార్లమెంట ఎన్నికలలో పాండ్రంగి గ్రామం నుండి అత్యధిక మెజార్టీ అని తెచ్చిపెట్టి అభ్యర్థుల గెలుపుకు కారణమైన ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి ఆర్ఎస్ డిపి అప్పల నరసింహ రాజును శాలువతో గ్రామంలో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడు తూ శాస సభ పార్లమెంట ఎన్నికలలో భీమిలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు 92401 ఓట్ల మెజా రిటీతో భరత్ కు 5 లక్షల నాలుగు వేల ఓట్ల మెజార్టీతో రాష్ట్రంలో కూటమి నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పురం దేశ్వరి నాయకత్వంలో ఎమ్ఎల్ఏ 164, ఎంపీ 21తో విజయం సాధించినందుకు అభి నందనలు తెలుపుతూ అలాగే పాండ్రంగి గ్రామ పంచాయతీలో 1324 ఓట్లు మెజారిటీ రావడంతో అం దరి కృషికి అభినందించినందుకు ఈ సందర్భంగా తెలిపారు. పని చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి రామకుటుల రామారావు, మహంతి అప్పలరమణ (శ్రీనివాస్) కోరాడ కృష్ణ, పిన్నింటి సాధి, పిన్నింటి రమణ పిన్నింటి వెంకటరావు గంతకోరు శ్రీనివాస రావు బొబ్బిలి సంతు కర్రి ప్రేమ్, తాటిపూడి కృష్ణ, బి.సన్యాసిరావు, కామరాజు, శేఖర్, పాలారి కృష్ణ బత్తిన పెంటయ్య, చిన్నయ్య, అర్జీరామ్, దొంతల రాజేష్, బంక పెద్దినాయుడు, కోన గణేష్‌బాబు కోనబాబు, కే.రమణ, పల్లంటి పాపారావు వెన్ని అప్పలరాజు, వెన్ని బంగారునాయుడు, మధు, గణేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన మండల విద్యాశాఖాధికారిణి ఎం.శివరాణి

భీమునిపట్నం, జూన్7, ప్రభాతవార్త



స్థానిక శశి పాఠశాల, సంగివలస, సాయి రవీంద్ర పాఠశాల, తగరపు వలసను మండల విద్యాశాఖాధికారిణి ఎం.శివరాణి సందర్శించి పాఠశాల లో ఉన్న రికార్డులు, రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు పట్టికలు, ఉపాధ్యాయుల వివరాలను పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులను, టాయిలెట్లను పరిశీలించి తగిన సూచనలు, సలహాలను ఇచ్చారు. విద్యార్థులకు పాఠశాల కల్పిస్తున్న వివిధ సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.శశి పాఠశాల ప్రిన్సిపాల్ పురంజయరావు, సాయి రవీంద్ర పాఠశాల ప్రిన్సిపల్ వాన్రసి సతీష్ పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌ను కలిసిన నర్సీపట్నం జనసేన నాయకులు



నర్సీపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

తెనాలి ఎమ్మెల్యేగా గెలిచిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ను నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్య చంద్ర శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహరు తన కార్యకర్తలతో కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అది నుంచి నాదెండ్ల మనోహర్ ఉండి రాష్ట్ర భవిష్యత్తు కోసం కార్యకర్తలను సమన్వయం చేసి నడిపించిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో కార్యకర్తలను ఉత్తేజపరిచి సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో 21 మంది ఎమ్మెల్యేలు రెండు పార్లమెంటు సభ్యులను ఘన విజయం సాధించడానికి ఎంతో శ్రమించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బోడపాటి

నక్కపల్లి, జూన్ 7, ప్రభాతవార్త



జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మాజీ స్పీకర్, ప్రస్తుత తెనాలి శాసనసభ్యులుగా ఎన్నికైన నాదెండ్ల మనోహర్‌ను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు మర్యాదపూర్వకంగా తెనాలిలో తన ఇంటి వద్ద గురువారం సాయంత్రం కలిసి విజయంపై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోడపాటి నాదెండ్ల మనోహర్‌కు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. పార్టీ అధినేత భారతదేశ చరిత్రలో తనకంటూ ఒక స్థానం సంపాదించిన పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీలో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని ,మీరు చూపించే బాటలో రానున్న కాలంలో కష్టపడి పని చేస్తామని మనోహర్‌తో బోడుపాటి అన్నారు. కష్టపడ్డావ్ పార్టీ ఎప్పుడు కష్టపడిన వారిని మర్చిపోదని బోడపాటిని అభినందించారు. శివదత్తోపాటు జనసేన పార్టీ కార్యకర్తలు పిక్కి స్వామి, బత్తిని గోవిందు, సాయి, వెంకట రాము, నాగ సత్యనారాయణ ఉన్నారు.

## రక్త దానం చేయండి - ప్రాణాలు కాపాడండి : సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి


పాడేరు, జూన్ 7, ప్రభాతవార్త



పాడేరు పట్టణంలో రక్తదానం చేయాలన్న ఆసక్తి గల ప్రజలు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. అత్యవసర సమయంలో రక్తం లభించక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్న విషయం దృష్టిలో పెట్టుకుని ఈ నెల 9,10,11 తేదీల్లో జరగనున్న మోదకొండమ్మ పండుగ సమయంలో పాడేరు సబ్ కలెక్టర్ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని సబ్ కలెక్టర్ తెలిపారు. గిరిజన ప్రాంతాలలో గల గిరిజన సముదాయాలలో రక్త కొరతల సమస్య పరిష్కారంకై రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ శిబిరం జూన్ 09 నుండి మే 11 వరకు పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందన్నారు. ప్రతి ఏటా మన ప్రాంతంలో రక్త కొరత వలన అత్యవసర వైద్య సేవలు ప్రభావితమవుతున్నాయని, మోదకొండమ్మ పండుగ సమయంలో ప్రజా సముదాయం ఒక్కటిగా చేరి గొప్పగా వేడుకలను జరుపుకుంటున్న సమయంలో, జీవనదానం అందించడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి రక్తదానం మూడు ప్రాణాలను కాపాడగలదని ఆమె చెప్పారు. మరిన్ని వివరాలకు 94409 33450 నంబరుకు సంప్రదించాలని ఆమె సూచించారు.

## ఎన్డీఏ అధినేతగా మోదీ ఏకగ్రీవ ఎన్నికపై హర్షం వ్యక్తం చేసిన బీజేపీ నేతలు

పాడేరు,జూన్7,ప్రభాతవార్త




మొట్ట మొదటి దేశ ప్రధాన మంత్రి నెహ్రూ రికార్డును వికసిత్ భారత్ నిర్మాత నరేంద్ర మోదీ సమం చేయబోతున్నారని బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు పేర్కొన్నారు. ఎన్డిఎ అధినేతగా నరేంద్ర మోదీ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం పాడేరు బీజేపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ అద్భుత విజయానికి హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి, నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం అయన మాట్లాడుతు నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని కొనియాడారు. కరోనా వంటి మహమ్మారికి ప్రపంచ దేశాలు సైతం బయపడగా నరేంద్ర మోదీ జీ భారత దేశం లోని వైద్య బృందంతో కోవిడ్ వ్యాక్సిన్ తయారు చేయించి 120 కోట్లకి పైగా ప్రజలకి ఉచితంగా అందజేసి కరోనా రక్కసినీ ప్రారదోల రని అన్నారు. ఇదే కాక సుమారు 100 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ అందజేసి ప్రపంచ దేశాల్లో భారత దేశ ఖ్యాతిని పెంచారాని అన్నారు. దేశ సరిహద్దు భద్రతను పెంచడమే కాక సర్జికల్ స్ట్రైక్ వంటి దాడులతో శత్రుదేశాలకు ముచ్చేమటలు పట్టించారాని, అభినందన్ వంటి జవాన్‌ను అలాగే విధేశాల్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకురావటంలో మోదీ ప్రపంచ దేశాల మైత్రి ఉపయోగ పడిందన్నారు. మేక్ ఇన్ ఇండియా వంటి సంస్కరణలు, పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం దిశగా పాలన కొనసాగించడమే కాకుండా అయోధ్య వంటి దేశ వారసత్వ సంపాదను పునరుజివం చేయడంలో అయన ఆలోచనకు సలాం చెయ్యాలని అన్నారు. స్వాతంత్ర దేశ చరిత్రలో ఒక ఆదివాసీ మహిళను దేశ రాష్ట్ర పతిగా చేసిన ఘనత మోదీ, బీజేపీ పార్టీల గొప్పతనం అన్నారు. దేశంలో ఉన్న ప్రతి మారుమూల గిరిజన గ్రామాలు నేడు అభివృద్ధి చెందాయంటే అది మోదీ విజన్ అని అన్నారు. ఇక మూడోసారి ప్రధాన మంత్రి కాబోతున్న నరేంద్ర మోదీ గారికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపి దేశంలో మరిన్ని సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రపంచ దేశాల్లో విశ్వగురువు గా చెయ్యాలన్నా మోదీ కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష నెరవేరాలని ఆశించారు. ఎన్డిఏ కూటమిలో ఉండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలిపారు అలాగె ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి గెలిచినా ఎన్డిఏ ఎంపి, ఎంఎల్ఏ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాఘవేంద్ర రావు, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవి కుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందోలి ఉమా మహేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, జిల్లా కోశాధికారి కే.ఆనంద్, కే.రాంబాబు, మహిళా నేతలు మఠం శాంత కుమారి శ్రీలక్ష్మి, భాగ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వేమన, బీజేపీ జిల్లా కార్యదర్శి వీ.అబ్బులు, త్రినాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితుడు కుటుంబానికి ఆసరాగా నిలబడిన తోటి స్నేహితులు

### మేమున్నామంటూ భరోసా ఇచ్చిన స్నేహశీలు

పాడేరు, జూన్7, ప్రభాతవార్త



పాడేరు మండలం, లగిసపల్లి గ్రామం.. పార్వతీపురం కాలనీకి చెందిన తమ స్నేహితుడు 2011బ్యాచ్‌కు చెందిన తలారి శ్రీకాంత్ అనతను ఇటీవల కాలంలో తనువు చాలించి మాకు దూరంగా ఉన్నాడనే బాధతో తోటి స్నేహితులు కన్నీరు పర్వంతరం చెంది, తమ కుటుంబానికి మేమున్నామనే దృఢ సంకల్పంతో ఆమె భార్య, పిల్లలు ఎట్టి పరిస్థితిలోను చింతించకుండా ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే తెలియజేసే ప్రయత్నం చేయాలని తమకు చెప్పడం జరిగింది. అదే కోణంలో తమవంతు సహాయంకై తోటి వారంతా పూనుకొని మేము సైతం ఉన్నామంటూ నిధి భరోసా ఇస్తూ ధైర్యంగా ఉండాలని తామంతా సమకూర్చిన రూ.23,220 నగదు రూపేణా భార్య విమల సాయి, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అందించి వారి స్నేహితుడు కుటుంబానికి ఆసరాగా నిలబడి వారి స్నేహానికి అర్థం చెప్పారు.

## స్టీల్‌ప్లాంట్లో గుర్తింపు యూనియన్ ఎన్నికలు నిర్వహించాలి

గాజువాక, జూన్ 7,ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్లో గుర్తింపు యూనియన్ ఎన్నికలు నిర్వహించేందుకు యాజమాన్యం ముందుకు రావాలని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత గుర్తింపు యూనియన్ అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు కార్మికుల సంక్షేమానికి ఏమి చేయలేదని ఆరోపించారు. ఇంటక్ గుర్తింపులో ఉన్న సమయంలో చేసిన కార్మిక సంక్షేమం తప్పా నేటి వరకు కార్మికులకు ఏమి చేయలేదన్నారు. అయితే ఉన్న వాటిని తీసేసిన ఘనత వామపక్షాలు చెందుతందని విమర్శించారు. కార్మిక సంక్షేమ విషయంలో ఇంటక్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఉక్కు పరిరక్షణకు నూతన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్ర రావు, నాయకులు కారు రమణ, అప్పలస్వామి, బీఎన్.రాజు, కొమ్ము ప్రసాద్, పాత్రాజు, జి.ప్రభాకర్రెడ్డి, నాయుడు, డి.మోహన్, కొవిరి అవతారం, బీఎంకె.నాయక్, రమణమూర్తి, మంత్రి గోపినారాయణ పాల్గొన్నారు.

## అమ్మవారి జాతరకు భారీ బందోబస్తు

### ట్రాఫిక్ ఆంక్షలు -భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు -మద్యం దుకాణాలు మూడు రోజులు బంద్ -పాడేరు ఘాట్‌లో ఇవీ వాహనాలకు అనుమతులు లేవు



పాడేరు, జూన్7, ప్రభాతవార్త

ఈ నెల 9,10,11 తేదీల్లో జరగనున్న పాడేరు శ్రీ మోదకొండమ్మ జాతరలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పాడేరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నవీన్ కుమార్ మాట్లా డారు. జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యా లు కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. జాతరకు వచ్చే భక్తులకు అయన పలు సూచనలు చేశారు. జాతరలో ఎటువంటి వాహనాలను పట్టణంలో అనుమతులు లేవన్నారు. ఇవీ వాహనాలు శనివారం నుంచి పాడేరు ఘాట్‌లో అనుమతులు లేవన్నారు.

### ట్రాఫిక్ నిబంధనలు...

పాడేరు జాతరకు అరుకు, పెదబయలు, ముంచింగుపుట్టు నుండి విశాఖపట్నం, జి మాడుగల వెళ్ళవలసిన వాళ్ళు ఆడారి మెట్ట వద్ద నుండి వంతాడపల్లి మీదుగా వెళ్ళాలనీ, జి.మాడుగుల నుండి విశాఖపట్నం, ఆరుకు వెళ్ళ వలసిన వాలు సెయింట్ అన్నా స్కూల్ మీదుగా నక్కలపుట్టు నుండి వెళ్ళాలని, విశాఖపట్నం నుండి అరుకు, పెదబయలు వెళ్ళ వలసిన వాళ్ళు వంతాడపల్లి నుండి అడారిమెట్ట నుండి వెళ్ళాలని, విశాఖపట్నం నుండి జి.మాడుగుల వెళ్ళవలసిన వాళ్ళు నక్కలపుట్టు నుండి ఎంపిడిఓ స్కూల్ మీదుగా వెళ్ళాలని, పాడేరు గ్రామస్తులకి సంబంధించిన వాహనాలు ఎంపిడిఓ ఆఫీస్ నుండి డిగ్రీ కాలేజీ మీదుగా సినిమా హాల్ జంక్షన్ నుండి వెళ్ళాలని, హెవీ లోడ్ వెహికల్స్ ఏవి కూడా ఈ నెల 8వ తేదీ నుంచి 11వరకూ పాడేరు ఘాట్ రోడ్డు నుండి రావటానికి అనుమతి లేదన్నారు.

### పార్కింగ్ ప్రదేశాలు...

జి.మాడుగుల నుండి వచ్చే భక్తులు సిఎహెచ్ స్కూల్ ఎదురుగా వున్న స్థలంలో మీ వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని, విశాఖపట్నం, చోడవరం నుండి వచ్చే భక్తులకు బిస్మిల్లా ఫంక్షన్ హాల్ ఎదురుగా వున్న ఖాళీ స్థలం, పెట్రోల్ బంక్ పక్కన వున్న ఖాళీ స్థలంలో మీ వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని, అరకు, హుకుంపేట, పెదబయలు నుండి వచ్చే భక్తులు సిఎహెచ్ స్కూల్ లోపల వున్న స్థలంలో మీ వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని, భక్తులు మీ వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లోనీ మాత్రమే పార్కింగ్ చేయాలని లేని ఎడల మీ వాహనం చోరీ అయ్యే అవకాశం ఉందన్నారు.

### ముఖ్య సూచనలు..

జాతరకు వచ్చే భక్తులు ఎవరు కూడా విలువైన అభారణములు ధరించకూడదనీ, జాతరలో మద్యం సేవించి ఎవరు ఆలయం లోపలి కి, జాతరలోకి రాకూడదనీ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్ స్పష్టం చేశారు. జాతరకు వచ్చే భక్తులు చిన్న పిల్లలతో వచ్చినప్పుడు పిల్లల జేబులో మీ ఫోన్ నెంబర్ రాసి వున్న స్లిప్‌ను పెట్రాలని, పిల్లల్ని ఒంటిరిగా విడిచి పెట్టరాదనీ, పోలీసు వారు ఇచ్చే సూచనలు పాటించాలని, జాతరలో ఎవరు ఎటువంటి తగాదాలకు వెళ్ళకూడదన్నారు. మహిళలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించకూడదని, ఈ నిబంధనలు అతిక్రమించిన ఎడల వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్ హెచ్చరించారు. మద్యం షాపులు ఉత్సవాలు మూడు రోజులు మూసివేయడం జరుగుతుందన్నారు. కాన్వెంట్, తలార్సింగి, ఎంపీడీఓ కార్యాలయాలు వద్ద పోలీసు తనిఖీలు నిర్వహించనున్నామనీ, వృద్దులకు అమ్మవారి దర్శనానికి ఆయా ప్రాంతాల్లో ఆటోలు ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో పాడేరు పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ జి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

## జనసేన పోటీ చేసిన ప్రతి చోట 100% స్ట్రైక్ రేట్

### అంగరంగ వైభవంగా పవన్ కళ్యాణ్ గెలుపు, విజయోత్సవ వేడుక

పాడేరు, జూన్ 7, ప్రభాతవార్త





అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.గంగు లయ్య మాట్లాడుతూ ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ విజయం ప్రజల గెలుపు అని, కచ్చితంగా ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన, ప్రజలకు, అందుతుందని, అలాగే స్వచ్ఛమైన నిజాయితీగా గల పరిపాలన అందే విధంగా మేము ప్రజలకు అండగా ఉంటాం అని తెలిపారు. అలాగే అధినేత గెలుపు పురస్కరించుకొని పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో కూల్ డ్రింక్ కేక్ కట్టింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య, విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ, ఐటీ టీమ్ కో-ఆర్డినేటర్ సాలేబు అశోక్, ఉపాధ్యక్షులు సీసా భూపాల్, ఉపాధ్యక్షులు సుర్ల సమన్‌బాబు, పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి నగేష్ కుమార్, కార్యనిర్వహణ సభ్యుడు వంపూరు సురేష్, మండల నాయకులు మజ్జి సత్య నారా యణ, ప్రసాద్, ఐటీ టీమ్ కో-ఆర్డినేటర్ సీ. హెచ్. అనిల్ కుమార్, జి.మాడుగుల మండల అధ్యక్షులు మాసాడి భీమన్న, మండల సీనియర్ నాయకులు, మసాడి సింహాచలం, కార్యనిర్వహణ సభ్యులు తాంగుల రమేష్, సీనియర్ నాయకులు టీవీ వెంకట రమణ, రాజారావు, మండల యూత్ అధ్యక్షులు మస్తాన్, సంతోష్, జనసైనికులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

గాజువాక, జూన్ 7, ప్రభాతవార్త




చిన్నారులు క్రమ శిక్షణతో విద్యనభ్యసించాలని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ ప్రేమకుమారి అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో గత మూడు వారాలుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ చిన్నారులు గ్రంథాలయాలను ఉపయోగించుకుని జ్ఞానాన్ని పెంపొందించు కోవాలని అన్నారు. విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణంలో వారు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. మంచి అలవాట్లను, విలువలను చిన్నతనం నుండి అలవర్చుకోవాలని అన్నారు. సమావేశంలో సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, ప్రముఖ పాత్రికేయులు ఎస్. చలపతిరావు, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వెంకట్రావు, ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, ప్రముఖ కార్మిక నాయకులు బి.సత్యానందం, చిత్రకారులు ద్వారపూడి శ్రీనివాసు మనోహర్, సెంట్రల్ డిప్యూటీ లైబ్రేరియన్ నూకరాజు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి తదితరులు ముగింపు సమావేశంలో మాట్లాడారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. అతిథులను గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ ఘనంగా సత్కరించారు. అన్ని పోటీలలో ప్రతిభ కనబరిచిన సునీత, సంజన, జ్యోతిర్మయి, కుందన, సమత తదితరులను అంతా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ సమన్వయ పరిచారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలు

### విద్యార్థులకు బహుమతులు ప్రధానం

గాజువాక,జూన్ 7,ప్రభాతవార్త



ఈ గ్రంథాలయం అన్ని వర్గాలకు అందు బాటులో ఉంటుందని, నిరుద్యోగులు చిన్నారులు సాహిత్య ప్రియులు, వృద్ధులు, ఇలా అందరినీ అలరిస్తూ విజ్ఞానాన్ని వినోదాన్ని అందిస్తూనే ఉంటుందని, పోటీ పరీక్షలకు వెళ్లే నిరుద్యోగులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వర రావు అన్నారు. గాంధీ గ్రామ్ షిప్యార్డ్ కాలనీలో శుక్రవారం శాఖ గ్రంథాలయాధికారి బి.కనకరాజు ఆధ్వ ర్యంలో నిర్వహించిన ముగింపు వేసవి విజ్ఞాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుండపు నాగేశ్వర రావు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో షిప్యార్డ్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి పైలా శ్రీరామమూర్తి, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు చంటి బాబు, మీసాల సత్యనారాయణ, గ్రంథాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# విదేశీ విద్యార్థులు... గీతం రాయబారులు

## ప్రత్యేక పట్టభద్రుల దినోత్సవంలో ప్రొ.వై సి గౌతమ్‌రావు

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో స్టడీ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రవేశాలు పొందిన వివిధ దేశాల విద్యార్థులను అంతర్జాతీయంగా గీతం పేరు ప్రఖ్యాతులను విస్తరింపచేసే గీతం రాయబారులుగా పరిగణిస్తామని విశ్వవిద్యాలయం గీతం ప్రొ.వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పేర్కొన్నారు. గీతంలో వివిధ కోర్సులు విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశాలకు తిరిగి వెళుతున్న విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పట్టభద్రుల కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యుర్థుల కోసం ప్రణాళికాయతంగా చర్యలు తీసికుంటోందని, చదువుతో పాటు సాంస్కృతిక క్రీడా కార్యక్రమాల ద్వారా తీర్చిదిద్దుతోందన్నారు. విద్యార్థులు దేశానికి సమాజానికి ఉపయోగపడేలా తమ మేధస్సును ఉపయోగించాలని పిలుపు నిచ్చారు. స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య పరిశోధనల ద్వారా తమ దేశాలకు ప్రయోజనం కలిగించే మానవ వనరులుగా మారాలని కోరారు. గీతం అంతర్జాతీయ విద్యా వ్యవహారాల విభాగం డైరక్టర్ కె పి సి కిషన్ మాట్లాడుతూ 25దేశాలకు చెందిన 400మంది విదేశీ విద్యార్థులు గీతం విశాఖ హైదరాబాద్ బెంగళూరు ప్రాంగణాలలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని తెలిపారు. ఏటా విదేశీ విద్యార్థుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో తదనుగుణంగా సౌకర్యాలపై దృష్టి సారించామన్నారు. భారతీయ సంస్కృతి విద్యావిధానం పట్ల విదేశాలలో ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఏడాది గీతం విశాఖ ప్రాంగణం నుంచి 51మంది విదేశీ విద్యార్థులు ఇంజనీరింగ్ ఫార్మశీ, లా సైన్స్ పారామెడికల్ కోర్సులతో పాటు మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తి చేసుకున్నారని తెలిపారు. కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులను ప్రొ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ సర్టిఫికేట్‌లను అందజేశారు. కార్యక్రమంలో గీతం న్యాయ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశన్ బాలు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆనందపురం, జూన్ 7, ప్రభాతవార్త



ప్రమాదంలో కుటుంబ పెద్ద మరణించగా ఆ కుటుంబానికి దాతలు ఆర్థిక సాయం అందజశారు. మండలంలోని కణమాం గ్రామానికి చెందిన గండ్రెడ్డి భాస్కరరావు ఇటీవల ప్రమాదంలో మరణించారు. ఆయనకు భార్య లక్ష్మీ ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఇంటి పోషణ భారంగా మారి ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో స్వచ్ఛంధ సేవకులు ఘట్టమనేని సుభాషచంద్రబోష్ రూ. 50వేలు ఆర్థిక సాయాన్ని మృతుడు భార్య లక్ష్మికి అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆబోతు అప్పలరాజు, గణిశెట్టి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల పిల్లల గుర్తింపు

ఆనందపురం, జూన్ 7, ప్రభాతవార్త



సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మండలములోని పలు గ్రామాలలో ప్రత్యేక అవసరాల పిల్లల గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని దుక్కవాని పాలెం తదితర గ్రామాలలో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి వివరాలను సేకరించారు. ఇలాంటి పిల్లలకు భవిత కేంద్రంలో అందిస్తున్న ఫిజియోథెరఫీ విద్యాభోదన వంటి సౌకర్యాలతోపాటు అవసరమయ్యే వారికి అందించే సైకిళ్లు, వినికిడి పరికరాలు వంటి వాటి గురించి వివరించారు. తల్లిదండ్రులు పిల్లలను భవిత కేంద్రంలో చేర్పించి ఆ సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరా రు. ఈకార్య క్రమంలో జిల్లా సహిత విద్యా విభాగం సమన్వ యకర్త బి గీత మండల ఉపాధ్యాయులు కలమటి శ్రీనివాస్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం మసీదు నిర్వహణకు జమాల్‌ఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



కూనవరం, జూన్ 7, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కూనవరంలో నున్న ముస్లింల ఆరాధ్య ఆలయమైన మసీదు నిర్వహణకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని జమాల్‌ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జమాల్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం రోజున మసీదు కమిటీ సభ్యులు నిర్వహణ విషయాన్ని వివరించడం జరిగింది. ఆయన వెంటనే స్పందిస్తూ ప్రతీనెలా మసీదు నిర్వహణ నిమిత్తం 5వేల రూపాయలను ట్రస్ట్ ద్వారా అందించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి మసీదు గురువు బ్యాంక్ అకౌంట్ నెంబర్‌కు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ పెద్దలు సుఫీ, మసీదు గురువు సద్దాం, భాషా, ముస్ఫ తదితరులు పాల్గొన్నారు.

# ఐసీసీతో నాలుగేళ్లు భాగస్వామం పునరుద్ధరన

ఆరిలోవ, జూన్ 7, ప్రభాతవార్త

మరొక నాలుగేళ్ల కోసం సీగ్రామ్ రాయల్ స్టాగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)తో తన సంబంధాన్ని విస్తరించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. క్రికెట్‌తో క్రీడల అంతర్జాతీయ అభిమా నుల వర్గంతో బ్రాండ్‌కు గల నిబద్ధతను శక్తివంతం చేసిం దని 2027 చివరి వరకు కొనసాగే ఈ భాగస్వామం వెస్ట్ ఇండీస్ యుఎస్ఏలో జరిగే ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్‌తో అధికారిక మద్దతుదారుగా రాయల్ స్టాగ్ హెూదాను విస్తరించిందని, బ్రాండ్ 2018 నుండి 2023 మధ్య ఐసీసీతో విజయవంతమైన అయిదేళ్ల భాగస్వామ్యం తరువాత ఈ విస్తరణ జరిగిందన్నారు. క్రికెట్ ఎల్లప్పుడూ రాయల్ స్టాగ్ కోసం కీలకమైన వినియోగదారులు నిమగ్నమవడానికి ఐసీసీతో బ్రాండ్‌తో ప్రపంచ ఉత్తమమైన క్రికెటర్స్ రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ తో నిరంతర సంబంధానికి మూలస్థంభంగా నిలిచిందన్నారు. కార్తీక్ మోహింద్ర, ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, పెర్నాడ్ రికార్డ్ ఇండియా మాట్లాడుతూ రాయల్ స్టాగ్ ఎల్లప్పుడూ తన బ్రాండ్ సిద్ధాంతం 'లివ్ ఇట్ లార్జ్' సిద్ధాంతాన్ని అను సరించిందని ప్రజలు పెద్ద కలలు కని, తమ సొంత అదృష్టానికి తామే బాధ్యులుగా ప్రేరేపించిందని, ఐసీసీతో మా ఆనంద కరమైన భాగస్వా మాన్ని పునరదరి ంచడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. ఐసీసీ ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అను రాగ్ దహి యా మాట్లాడుతూ ఐసీసీ మరొక నాలుగేళ్ల వరకు రాయల్ స్టాగ్‌తో తన భాగస్వామాన్ని విస్తరించడానికి ఆనందిస్తోందన్నారు.

# అమెజాన్ ప్రైమ్ సభ్యత్వంతో అనేక ప్రయోజనాలు

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

అమెజాన్ గత 15నెలలుగా వివిధ ప్రైమ్ సభ్యత్వం ధరల ప్రణాళికలను పరీక్షిస్తోంది అందువలన భారతదేశంలోని కస్టమర్స్ ఇబ్బందులు లేని కస్టమర్స్ షాపింగ్ ప్రాధాన్యతలకు అనుగుణమైన విజయవంతంమైన షాపింగ్ అనుభవాన్ని పొందగలరు వివిద కస్టమర్ అవసరాలకు సేవలు అందించే వివిధ సభ్యత్వ టియర్స్ ఆదాయం విభాగాలు ఉన్నాయి తమ అవసరాలకు ఉత్తమంగా సరిపోయే ప్రైమ్ టియర్‌ను అర్హులైన అమేజాన్ కస్టమర్స్ ఎంచుకోవచ్చు సరికొత్త చేరిక షాపింగ్ ఎడిషన్ ను పరిచయం చేసింది. ఇది ఆండ్రాయిడ్ మొబైల్ యూజర్స్ కోసం వార్షిక సభ్యత్వ ప్రణాళిక కేవలం షాపింగ్ ఎడిషన్ ప్రస్తుతం ప్రత్యేకించి పరీక్షించబడింది.

# సెంట్రల్ బ్యాంక్ నూతన శాఖ కార్యాలయం ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త



సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన శాఖ ద్వారకానగర్‌లో ఏర్పాటు చేసారు. ఈ శాఖను ప్రముఖ వైద్యుడు ఆర్.శేషకుమారి ఈ శాఖను ప్రారంభించారు. ఈ సభకు హైదరాబాద్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం కె.ధారాసింగ్ నాయక్ పాల్గొనగా, గౌరవ అతిధిగా విచ్చేసిన సెంట్రల్‌బ్యాంక్ రపాంతీయ అధిపతి ఎఎస్ఎన్ మూర్తి సభాధ్యక్షతవహించారు. విశాఖపట్నం ప్రాంతం ఛీఫ్ మేనేజర్లు రవీంద్ర, అధిల్, చందన్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 21.12.1911లో స్థాపించబడిందని, ఇది మొదటి స్వదేశీ బ్యాంక్, ఇది 19వతేదీ జూలై 1969లో జాతీయ చేయబడిందని వివరించారు. ఈ బ్యాంకు సుమారు 4,600 శాఖలతో సమాజానికి సేవలతో సమాజానికి సేవలు అందిస్తుంది. మెట్రో, అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించిందన్నారు. సాధారణ వ్యాపారం ప్రజల నుండి డిపాజిట్లను అంగీకరించడం, అవసరమైన వారికి రుణాలు ఇవ్వడం వంటి కార్యకలాపాలునిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 98వ వార్డులో టిడిపి గెలుపు సంబరాలు

సింహాచలం జూన్ 7 ప్రభాతవార్త



98వార్డు అడవివరంలో శుక్రవారము సాయంత్రం 98వార్డు కార్పొరేటర్ పి.వి. నరసింహం ఆధ్వర్యంలో టిడిపి విజయోత్సవ వేడుకలు జరాగాయి. స్థానిక కార్పొరేటర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణి చేశారు. అనంతరం వార్డు కార్పోరేటర్ మాట్లాడుతూ గెలుపు కృషి చేసిన కార్యకర్తలు అందరికి ధన్యవాదాలు తెలుపుతూ గత 5సంవత్సరాలు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సామన్య ప్రజలకు అందుబాటులో లేని ధరలు పెంచారు అని, విద్యుత్ చార్జిలు పెంపు, సామన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేశారు. అదే విధంగ్గా గంటా.శ్రీనివాసరావుకి 4300 ఓట్లు మెజార్టి అందించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియపరిచారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పంచదార్ల. శ్రీనివాసరావు, అవినాష్, జనసేన అధ్యక్షుడు మజ్జి.సూరిబాబు, రౌతు.రాంబాబు, రాజనాల సత్యారావు, బంటుబిల్లి.మహేష్, సిరిపురపు. సురేష్ తదితరలు పాల్గొన్నారు.



గంటాకి అభినందనలు తెలిపిన 42వ వార్డు టీడీపీ నేతలు ఇటీవల జరిగిన ఎన్నికలలో ఎన్నికైన గంటా శ్రీనివాసరావు ఆయన స్వగృహంలో శుక్రవారం 42వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కన్నం వెంకటరమణారావు ప్రధాన కార్యదర్శి ముక్కి రామకృష్ణ నాయకులు ఎం శ్రీకృష్ణజనపాల కృష్ణ ఎంఎల్ఎన్ రావు ఒబగరి నవీన్ కుమార్ తదితరులు శాలువ కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు కాబోయే ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత కలిసారు. మీరు ఇచ్చిన ప్రోత్సాహం జీవితంలో మర్చిపోలేనిది భువనేశ్వరితో అనిత అన్నారు. ఈ మేరకు ఆమె అభినందించారు.

(నక్కపల్లి-ప్రభాతవార్త)

# గంటాకు అభినందనలు తెలిపిన వైజాగ్ ఫిల్మ్ సొసైటీ



జగదాంబ, జూన్ 7, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఎన్నికలల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన గంటాశ్రీనివాసరావును వైజాగ్‌ఫిల్మ్ సొసైటీ సభ్యులు శుక్రవారం ఎంవిపి కాలనీలో గల ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికీ తన సహకారం ఉంటుందని, భవిష్యత్‌లో ఫిల్మ్ ఫెస్టివల్‌స నిర్వహించడానికి తన వంతు సహకారం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి నరవప్రకాశరావు, వైస్ ప్రెసిడెంట్ కాశీవిశ్వేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్ దంపతులు

జగదాంబ, జూన్ 7, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీనూకాంబిక అమ్మవారిని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సహాయ కమిషనర్ ఆలయ ఇఒ బందారుప్రసాద్ సూచనల మేరకు ఆలయ అర్చకులు అమ్మవారి సన్నిధిలో పేరు గోత్రనామాలతో అర్చన నిర్వహించి, శేషవస్త్రాలతో సత్కరించి, వేదమంత్రాలతో ఆశీర్వచనం ఏసి తీర్థప్రసాదాలు అందచేసారు. ఈ సందర్భంగా లోకమంతా శాంతి, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.

# పరిమళించిన 'మట్టిపరిమళం' నాటిక



జగదాంబ, జూన్ 7, ప్రభాతవార్త

మద్దిలపాలెం కళాభారతిలో నిర్వహించిన మట్టిపరిమళం నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ నాటికలో శివజ్యోతి, జబర్థస్త్ ప్రకాష్, శివజ్యోతి తదితర కళాకారులు వారి పాత్రల్లో జీవించి వారి పాత్రలకు జీవం పోసారు. విచ్చేసిన ప్రేక్షకులు మట్టిపరిమళం నాటికను చూసి ఆనందించారు. ఈ కార్యక్రమంలో రంగసాయి నాటకసంఘం వ్యవస్థాపకుడు, నటుడు బాదంగీరుసాయి, సీనియర్ పాత్రికేయుడు ఎన్.నాగేశ్వరరావు, జెఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు మోదకొండమ్మ వారి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు



పాడేరు, జూన్ 7, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 9,10,11వ తేదీల్లో ఘనంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ కొట్టగుల్లి రామారావు వెల్లడించారు. శుక్రవారం 'ప్రభాతవార్త ప్రతిని ధి'తో ఉత్సవ కమిటీ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు ఉత్స కమిటీ చేస్తుందన్నారు. ఈనెల 9వ తేదీన ప్రారంభం కానున్న అమ్మవారి ఉత్సవాలు మూడు రోజులుపండుగ అత్యంత వైభవంగా జరిగేలా అన్నివర్గాల ప్రజలు భాగస్వామ్యంతో సహకారంతో అమ్మవారి ఉత్సవాలు మూడు రోజు పాడేరు పట్టణంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే పట్టణంలో ఉన్నఅన్ని రహదారులకు ఇరువైపులా విద్యుత్ దీపాలతో పట్టణంలో భారీ విద్యుత్ కటౌట్‌లనే ఏర్పాట్లు చేసినట్లు చైర్మన్ తెలిపారు. ఉత్సవాల్లోభాగంగా పాడేరు మెయిన్‌రోడ్డు సతకంపట్టు వద్ద అమ్మవారి ఆలయం వద్ద సినిమాహాలు జంక్షన్ వద్ద, పాతబస్టాండ్ వద్ద మూడు రోజులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉత్సవాలు సందర్భంగా ఈనెల 9వ తేదీన ఆదివారం సతకంపట్టు వద్ద మెగా డ్యాన్స్ హంగామా, సినిమా హాలు సెంటర్ వద్ద స్టైలీష్ స్టైల్ డ్యాన్స్, పాతబస్టాండ్ వద్ద కింగ్ ఈవెంట్స్, అమ్మవారి గుడి వద్ద పలు కార్యక్రమాలు అలాగే 10వ తేదీన సతకంపట్టు వద్ద క్లాసికల్ డ్యాన్స్ మరియు డ్యాన్స్ బేబీ డ్యాన్స్, సినిమా హాలు సెంటర్ వద్ద మీనాక్షి క్లాసికల్ నృత్య విభాగం కార్యక్రమం, పాతబస్టాండ్ వద్ద పల్సర్ బైక్ ఝాన్సీ మెగా సినీ ఈవెంట్స్, 11వ తేదీన సతకంపట్టు వద్ద చంటి మెగా ఈవెంట్స్ నెల్లూరు చిన్ను గ్రూప్ ఆధ్వర్యంలో మెగా ఈవెంట్స్, సినిమా హాలు సెంటర్ వద్ద డ్యాన్స్ బేబీ డ్యాన్స్, పాతబస్టాండ్ వద్ద రాజెమెగా ఈవెంట్స్ డ్యాన్స్ బేబి డ్యాన్స్ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. శ్రీ మోదకొండమ్మఅమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా తొలిరోజు ఆదివారం ఉదయం అమ్మవారి ఆలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి, ఘటాలకు, పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మందుగుండు సామాగ్రి కాల్చుతూ డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయం నుంచి సతకం పట్టు వరకూ భక్తులతో ఊరేగింపుగా వెళ్లి సతకం పట్టు వద్ద అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, ఘటాన్ని, పాదాలను పటిష్టించడం జరుగుతుందని దీంతో అమ్మవారి మూడు రోజుల జాతర ప్రారంభం కానుందని ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు తెలిపారు. ఆది, సోమవారాల్లో అమ్మవారి ఘటాలు పట్టణంలో ఊరేగింపుగా వెళ్లాయన్నారు. మూడవ రోజు చివరి రోజు మంగళవారం సతకం పట్టులో కొలువుదీరి ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహానికి, పాదాలకు, ఘటాలనకు ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ మందుగుండు సామాగ్రి కాల్చుతూ డప్పువాయిద్యాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, ఘటాలను, పాదాలను బయటకు తీసి పాడేరు పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహిస్తూ అమ్మవారి ఆలయం వరకూ వెళ్లి ఆలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, పాదాలు, ఘటాలను ఉంచడంతో అమ్మవారి మూడు రోజులు జాతర ముగియనుందని కావునా ఉత్సవాలకు అన్నివర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు రామారావు విజ్ఞాప్తి చేసారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలుకలగకుండా ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి యాదగిరి శ్రీనివాస్, కొమ్మోజు వెంకటరమణ, తమర్భ ప్రసాదనాయుడు, బాలన్న మాస్టార్.

# మాగ్నిఫ్లెక్స్ ఇండియా నుంచి మాగ్నిజియో ఆవిష్కరణ

విశాఖపట్నం, జూన్ 7, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విలాసవంతమైన పరుపుల బ్రాండ్ అయిన మాగ్నిఫ్లెక్స్ పర్యావరణ సుస్థిరతకు ప్రాధాన్యతనిస్తూ అత్యుత్తమ సౌకర్యాన్ని అందించే మాగ్ని జియోను మార్కెట్లోకి విడుదల చేసింది. ఈసందర్భంగా మాగ్నిఫెక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ నిచాని మాట్లాడుతూ ప్రపంచవా ్యప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు పర్యావరణ క్షీణతతతో భూగోళం నేడు క్లిష్ట సవాళ్లను ఎదుర్కొంటూ కీలక దశలో ఉందని మాగ్నిజియో ఆవిష్కరంతో మాగ్నిఫ్లెక్సి ఇండియా సుస్థిర భవిష్యత్తు వైపు ప్రయాణంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుందన్నారు. మాగ్నిజియో ప్రతీ కొనుగోలుపై కొనుగోలుదారు పేరు లేదా వారి నామినీ పేరు మీద సర్టిఫికేట్ జారీ చేస్తుందన్నారు. వృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు వినూత్నతలను ప్రోత్సహించడానికి కస్టమర్ సంతృప్తిని నిర్ధారించడానికి మాగ్నిఫ్లెక్స్ కట్టుబడి ఉందన్నారు. కొనుగోలుదారు విభిన్న అవసరాలను తీర్చే ప్రీమియం స్లీప్ సొల్యూషన్‌ల విస్తృత శ్రేణిని అందిస్తున్నందుకు మేం గర్విస్తున్నాం స్లీప్ సొల్యూషన్స్ తీసుకువచ్చామన్నారు. ఇది సౌకర్యాన్ని అందించడమే కాకుండా పర్యావరణ బాధ్యతను కూడా నెరవేరుస్తుంది అని అన్నారు.


**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**

ఎన్.ఎ.డి కొత్త రోడ్డు బ్రాంచ్, డోర్ నెం.58-1-348, బుచ్చిరాజుపాలెం మెయిన్ రోడ్డు, ఎన్.ఎ.డి జంక్షన్, విశాఖపట్నం-530009, ఆం.ప్ర. ఫోన్ : 0891-2549168, ఇ-మెయిల్ : nadvis@bankofbaroda.com

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ భువనేశ్వరి ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీమతి కల్లక్కూరి ప్రశాంతి, డోర్ నెం.55-28-18, కాకానినగర్, ఎన్.ఎ.డి పోస్ట్, విశాఖపట్నం, (ఆం.ప్ర)-50009..

విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎన్.ఎ.డి కొత్త రోడ్డు బ్రాంచ్ నుండి మంజూరు చేయబడిన టెర్మ్ లోన్ ఖాతా నెం.36560600015707 & క్యాష్ క్రెడిట్ ఖాతా నెం. 36560500000850

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.15.05.2024** న మీకు తిరుగు రశీదులతో కూడిన **డిమాండ్ నోటీసు** మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.09.04.2024** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **రూ.16,39,076.69** పై **(అక్షరాల పదహారు లక్షల ముప్పై తొమ్మిది వేల డెబ్బై ఆరు రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే) ప్లస్ వసూలు చేయని వడ్డీ రూ.36,099.90 పై ప్లస్ తేది.09.04.2024** నుండి వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు పైన పేరా 1లో పేర్కొన్న విధంగా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు**

మిషనరీ యొక్క హైపోథికేషన్ అనగా ఆటోమేటిక్ ఫుడ్ మరియు ఫ్లోర్ మేకింగ్ మిషన్ సెట్, హైడ్రాలిక్ 10హెచ్‌పి ఎయిర్ కంప్రెసర్ & కంట్రోల్ వాల్వ్‌లు, గార్డ్ వాల్వ్‌లతో కూడిన ఆటోమెటిక్ డౌ బాల్ మేకింగ్ మిషన్ మరియు గూడ్స్ క్యారేజ్-LMV బడా దోస్ట్ 14TNDD అశోక్ లేలాండ్ లిమిటెడ్, మోడల్ మరియు 2022 తయారీ

ప్రస్తుత ఆస్తుల హైపోథికేషన్ అనగా పిండి, చక్కెర మొదలైన బేకరీ వస్తువులు కలదు.

తేది : 07.06.2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**

విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్

మెయిన్ రోడ్డు, దాబాగార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్ : 0891-000000
ఇ-మెయిల్ : visakh@bankofbaroda.co.in

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీతలు : 1) **శ్రీ కరిపిన శివ గోవింద చౌదరి,** ఫ్లాట్ నెం.9, జి.కె.నగర్, సుజాత నగర్, చినముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం-531173.

మరొక చిరునామా : ఫ్లాట్ నెం.504, 4వ అంతస్తు, అంజనాద్రి హిల్స్, ఆర్.ఎస్.నెం.246/4, డివిజన్ నెం.71, బాలాజీ నగర్, శివాలయం దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం-531173.

2) **శ్రీమతి కరిపన సౌజన్య,** ఫ్లాట్ నెం.9, జి.కె.నగర్, సుజాత నగర్, చినముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం-531173.

మరొక చిరునామా : ఫ్లాట్ నెం.504, 4వ అంతస్తు, అంజనాద్రి హిల్స్, ఆర్.ఎస్.నెం.246/4, డివిజన్ నెం.71, బాలాజీ నగర్, శివాలయం దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం-531173.

హామీదారు : **శ్రీమతి గుత్తా అనంత లక్ష్మీ,** ఫ్లాట్ నెం.9, జి.కె.నగర్, సుజాత నగర్, చినముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం-531173.

విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, మా విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్ నుండి మంజూరు చేయబడిన ఖాతా నెం.05150400000070, శ్రీ కరిపిన శివ గోవింద చౌదరి మరియు శ్రీమతి కరిపిన సౌజన్య గారి పేరున కలదు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.18.04.2024** న మీకు తిరుగు రశీదులతో కూడిన **డిమాండ్ నోటీసు** మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మేము మీకు పంపిన రిజిష్టర్డ్ నోటీసు యొక్క ఎక్‌నాలెడ్జ్‌మెంట్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా అందజేయబడలేదు కావున, మేము ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.12.04.2024** నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **రూ.17,72,455.91 పై ప్లస్ జమకూడని వడ్డీ రూ.65,768.71 పై ప్లస్ తేది.12.04.2024 నుండి వర్తించని వడ్డీతో** పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు పైన పేరా 1లో పేర్కొన్న విధంగా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తుల వివరములు**

**ఆస్తి నెం.1 :** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, చినముషిడివాడ గ్రామం, పెందుర్తి మండలం, గోపాలపట్నం ఎస్.ఆర్.ఓ, విశాఖపట్నం డి.ఆర్.ఓ, సర్వే నెంబు. 157/2B, 157/2D, 157/5A, 157/5E, 157/5Fpart, 157/6A, 157/6BI, 157/6C, 157/6D, 157/6E, 157/6F, 157/7A, 157/7B, 157/8B, 157/8A&7C, 157/14B ప్రకారం విస్తీర్ణం 350 చ॥గ॥లు లేదా 292.600 చ॥మీ॥లులోని ఖాళీ ఫ్లాట్ నెం.10 స్థలం. **హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం.9, **పడమర** : ఫ్లాట్ నెం.11, **దక్షిణం** : ఇతరుల భూమి, **ఉత్తరం** : 30 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు : తూర్పు వైపున** : 78.0 అ॥లు లేదా 23.78 మీటర్లు, **పడమర వైపున** : 78.75 అ॥లు లేదా 24.00 మీటర్లు, **దక్షిణం వైపున** : 40 అ॥లు లేదా 12.19 మీటర్లు, **ఉత్తరం వైపున** : 40 అ॥లు లేదా 12.19 మీటర్లు.

**ఆస్తి నెం.2 :** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, చినముషిడివాడ గ్రామం, పెందుర్తి మండలం, గోపాలపట్నం ఎస్.ఆర్.ఓ, విశాఖపట్నం డి.ఆర్.ఓ, సర్వే నెంబు. 157/2B, 157/2D, 157/5A, 157/5E, 157/5Fpart, 157/6Apart, 157/6BI, 157/6Cpart, 157/6D, 157/6E, 157/6F, 157/7A, 157/7B, 157/8B, 157/8A, 157/8C, 157/14B ప్రకారం విస్తీర్ణం 340 చ॥గ॥లు లేదా 284.240 చ॥మీ॥లులోని ఖాళీ ఫ్లాట్ నెం.9 స్థలం. **హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం.8, **పడమర** : ఫ్లాట్ నెం.10, **దక్షిణం** : ఇతరుల భూమి, **ఉత్తరం** : 30 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు : తూర్పు వైపున** : 75.0 అ॥లు లేదా 22.86 మీటర్లు, **పడమర వైపున** : 78.0 అ॥లు లేదా 23.77 మీటర్లు, **దక్షిణం వైపున** : 40 అ॥లు లేదా 12.19 మీటర్లు, **ఉత్తరం వైపున** : 40 అ॥లు లేదా 12.19 మీటర్లు.

తేది : 07.06.2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## అధికార్లు పోస్టింగులకు పైరవీలు వద్దు : బీబినాయన

బొబ్బిలి, జూన్ 7, ప్రభాతవార్త



అధికార్లు ట్రాన్స్‌ఫర్‌లకు పైరవీలు చేయ వద్దు మన నియోజకవర్గంలో ఎవరు బాగా పనిచేస్తారు అంటే వారినే నియమించు కొందాం. వారికోసం నాపై మీరందరు వత్తిడి తెచ్చిపని చేయనివాడిని నియమించి కొంతే తరువాత మనమే నష్టపోతామని ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయణ) తన ఉమ్మడి ప్రతినిధులు ను కోరారు. శుక్రవారం స్థానిక కోటలో విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల ఎన్నికలలో నియోజకవర్గప్రజలు నాకు ఇంత ఘణవిజయం ఇచ్చారని అందరికి నేను ఎల్లవేళల రుణపడి ఉంటామని అన్నారు. వైఎస్ఆర్ సిపి నాయకుడు జగన్ మెహనరెడ్డి మొట్టమొదటి తప్పు చేసింది ప్రజా వేదిక కూల్చివేత తోనే ఆయన పతానానికి నాంది పలికిందని అన్నారు. ఇంత తీర్పువచ్చిందింటే పవన్‌కళ్యాణ్‌కి నాయొక్క దన్య వాదం తెలియజేసారు. ప్రజా సమసస్యలునాయొక్క దృష్టిపెడతాని మీరు నాకు సహాకరించడండి అని అన్నారు. కలిసి నడుద్దా అభివృద్ది చేద్దాం కలిసి రండి అని అన్నారు. ఈసందర్బంగా మాజీ ఎమ్మెల్యే తెంటులక్ష్మనాయుడు మాట్లాడూతూ ఊహలుకు అందని తీర్పుఇచ్చారు. ఇక అభివృద్ది పనులు పై దృష్టిపెడదామని అన్నారు. బిజేపినాయకుడు మరిశర్ల రామారావు నాయుడు మాట్లాడుతూ అంచనాలు మించి మెజారిటీవచ్చింది. అరమెరకలు లేని ప్రజాసమస్యలు తీర్చాలని అన్నారు. జనసేన బాబుపాలూరి మాట్లాడుతూ మాకూటమి కృషి, వైఎస్ఆర్‌పార్టీ ప్రజావ్యతిరేక చర్యలు రాష్ట్రస్థాయిలో సునామీవలే తెలుగు దేశంపార్టీకి ఘణవిజయంతో పట్టం కట్టారు. ఇంకేమి ఉంది ప్రజలు చేయవలిసింది చేసారు. ఇకమనందరు బేబినాయన అడుగు జాడలలో నడుద్దామని అన్నారు. మనోజ్‌మాట్లాడుతూ ప్రజలు విజేతలను చేసారు. ఇక మన వంతే ఉంది నియోజక వర్గాన్నిఅభివృద్దిపదంలో నడిపించి ప్రజల మస్సు చూరకొనాలని అన్నారు.

## ఇండోర్ స్టేడియం పనులు వేగవంతం చేయండి

బొబ్బిలి, జూన్ 7, ప్రభాతవార్త



అప్పటి గనులుశాఖమంత్రిగా ఉన్నపుడు ప్రారంభించిన ఇండోర్‌స్టేడియం పనులు ఆయన శంకుస్థాపనపనులు చేపట్టారు. ఆ ప్రభుత్వం మారి వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన ఇంతవరకు పనులు పూర్తికాలేదని వాటిని ఇకనైనా వేగవంతం చేయాలని అన్నారు. రూ115తో బుడానిధులుతో ప్రారంబించారు. పూర్తిచేడానికి ఏమైన సమస్యలు ఉన్నాయా అదికార్లు, మున్సిపల సిబ్బందిని అడిగి తెలుసు కొన్నారు. అనంతరం బొబ్బిలి ఆర్‌టీసి కాంప్లెక్స్‌లో వసతులు పై ఆరాతీసారు. బేబినాయనను అభినందనలతో ముంచేత్తారు. బొబ్బిలి ఎమ్మెల్యేగా ఎన్నికైనందుకుగాని నియోజకవర్గస్థాయి ప్రజలు తండోపతండాలుగా కోటకువచ్చి అభినందనులు తెలియజేస్తున్నారు. బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావుతోపాటు సిబ్బంది, పోలీస్, రెవిన్యూశాఖ, ఉపాది హామీ, వెలుగు, మెప్మా, అన్నిశాఖలు అదికార్లు, అనదికార్లు పాల్గోన్నారు. పలు రాకీయకులు, అభిమానులు, గురానఅయ్యలు దంపతులు, తదితరులు పాల్గోన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల బకాయి వేతనాలు కోసం సమ్మె నోటీసు

సాలూరు, జూన్ 7, ప్రభాతవార్త



మున్సిపల్ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శు క్ర వారం శానిటరీ ఇన్స్పెక్టర్ పకీరురాజుకు నోటీసు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నెలకు పండుగ ఖర్చులకు ప్రభుత్వం విడుదల చేసిన వెయ్యి రూపాయలు అలాగే బకాయి వేతనం వెంటనే చెల్లించాలన్నారు. అంతేకాకుండా చనిపోయిన కార్మికుల కుటుంబాలు ఉద్యోగం ఇవ్వాలని కౌన్సిల్ తీర్మానం అమలు చేయినందుకు, డ్రైవర్లకు పెంచిన వేతనం 24,500 చెలి ంచాల్సి ఉన్న ఇవ్వనందుకు, నిరసనగా సమ్మె చేపడతామని హెచ్చరించారు. అధ్యక్షుడు రాముడు, కార్యదర్శి శంకరరావు కమిటీ సభ్యుడు శ్రీను, రవి, మధు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

**కొసమెరుపు...**

కార్మికుల సమస్యలు తెలియజేయడానికి వెళితే కమిషనర్ నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం సరికాదని, దీనిని యూనియన్ త్రీవంగా ఖండిస్తుందని తెలిపారు.

## అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు

పార్వతీపురం, జూన్ 7, ప్రభాతవార్త



సాధారణ ఎన్నికల విజయ వంతంగా నిర్వహించడం జరిగందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో పనిచేసిన, సహకరించిన అధికారులకు, సిబ్బందికి జిలా ్ల కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఎన్నికల విదుదలలో పాల్గొన్న సిబ్బందిని అభినందిస్తూ జిలా ్ల కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వ హణలో రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖతో సహా జిల్లా అధికారులు సమన్వ యంతో పని చేశారని, వారికి శాఖాపరంగా వ్యక్తిగతంగా అప్పగించిన విధులను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడం చాలా సంతోషదాయకమని ఈ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ప్రతీ ఉద్యోగికి అభినందలు తెలిపారు. మీడియా చక్కటి సహకారాన్ని అందించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సూపరింటెండెంట్ విక్రాంత్‌పాటిల్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బన్సాల్, జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవనాయుడు, పార్వతీపురం ఆర్‌డిఓ కె.హేమలత, పాలకొండ ఆర్డీఓ వి.వి.రమణ, జిల్లా అధికారులు తహశీల్దార్లు, మండలాభివృద్ధి అధికారులు కలెక్టర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

గుర్ల, జూన్ 7, ప్రభాతవార్త



స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం తరగతుల శుక్రవారంతో ముగిశాయి. ఇరవై రెండు రోజులు పాటు జరిగిన శిబిరాలకు విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారు. పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీషు, మ్యాథ్స్ తరగతులు, క్యారమ్స్, చదరంగం, ఆటలు, క్విజ్ పాటలు తదితర పోటీలు నిర్వహణలో గెలుపొందిన వారికి మండల విద్యాశాఖాధికారి భానుప్రకాష్ మాట్లాడుతూ వేసవిలో విజ్ఞాన శిబిరాలను ఏర్పాటు చేయటం వలన పిల్లలకు నైపుణ్యాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు. స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్ రీడర్స్‌కి ఫ్యాన్, ప్రాంక్స్ వితరణ చేశారు. హిందీ ఉపాధ్యాయరాలు చిన్న దేవి కేజీవిబివి ఎస్.ఒ జానకి, ఫుడ్ విజిలెన్స్ సభ్యురాలు పద్మలత, మాతృభూమి సేవా సంఘం అధ్యక్షులు బూర్లె పైడినాయుడు, తదితరులు పాల్గొని ప్రసంగించారు. అలాగే వేసవి తరగతులు నిర్వహణకు సహకరించిన లైబ్రేరియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదోతరగతి సత్తా చాటిన డివిఎల్ స్కూల్ విద్యార్థులు

శృంగవరపుకోట, జూన్ 7, ప్రభాతవార్త



మండలంలోని భవానీ నగర్‌లో ఉన్న డీవీఎల్ సిబిఎస్ఈ పదోతరగతి విద్యార్థులు మంచి ప్రతిభను చాటారు. 2023-24 పదోతరగతి బ్యాచ్‌కు సంబందించి మొత్తం 18 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 12 మంది విద్యార్థులు డిస్టెక్షన్ ఆరుగురు విద్యార్థులు ప్రథమస్థానం లో నిలిచారు. మొత్తం వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ విజయాన్ని అందించిన స్కూల్ విద్యార్థులను, ఉపాధ్యాయులను స్కూల్ యజమాన్యం డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి, రాజేంద్రప్రసాద్ శుక్రవారం అభినందించారు.

## పాలవలస ఫీల్డ్ అసిస్టెంట్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

గుర్ల, జూన్ 7, ప్రభాతవార్త



మండలంలో పాలవలస గ్రామ ఫీల్డ్ అసిస్టెం ట్‌పై సస్పెన్షన్ ఎత్తివేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ గేదెల సత్యనారాయణ ఆరోపణల మీద గతంలో సస్పెండ్ చేశారు. తనపై అదికారులు విధించిన సస్పెన్షన్ అన్యాయమంటూ ఆయన హైకోర్టుని ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ తరువాత సస్పెన్షన్ ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఉపాధి హామీ అధికారులకు హై కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ ఉమా పరమేశ్వరి సస్పెన్షన్ ఎత్తివేసి శుక్రవారం జాయినింగ్ ఆదేశాలు ఇచ్చారు. సంబందిత ఆదేశాల మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ శుక్రవారం విధుల్లోకి చేరారు.

## ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటా : పీడిక రాజన్నదొర

పాచిపెంట, జూన్ 7, ప్రభాతవార్త



అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటానని, వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటానని మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. శుక్రవారం ఆయన మండలంలో ఒక శుభకార్యానికి వచ్చిన సందర్భంగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటములు సహజమని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలు అధైర్య పడోద్దని మీ అందరికీ అండగా ఉంటానని ధైర్యాన్ని ఇచ్చారు. తాము ఓడిపోతే ఏదో మూలకూర్చొని భయపడే వ్యక్తిని కాదని, ఎల్లప్పుడూ ప్రజల్లో వారి కష్టసుఖాల్లో పాల్గొనే వ్యక్తినన్నారు. తాను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పదవి చేపట్టి సాలూరు నియోజకవర్గం అభివృద్ధి చేపట్టి విజయవంతమయ్యానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, వారి మేనిఫెస్టోను అమలపరిచి సుపరిపాలన అందించాలని కోరారు. హామీలు నెరవేరిస్తే మా సహకారం అందిస్తామన్నారు. ఆయనతో పాటు జడ్పీ వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహాచలం, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నబాబు, వైసీపీ మండల పార్టీ అధ్యఓఉడు గొట్టాపు ముత్యాలనాయుడు, వైస్ ఎంపిపి ప్రతినిధి మీసాల చంటి, మాజీ వైస్ ఎంపిపి గౌరీష్ పలువురు ఎంపిటిసిలు సర్పంచ్‌లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బీబీనాయనకు అభినందనల వెల్లువ

బొబ్బిలి, జూన్ 7, ప్రభాతవార్త

బొబ్బిలి ఎమ్మెల్యేగా ఎన్నికైన బేబీ నాయనకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గస్థాయి ప్రజలు తండోపతండాలుగా కోటకువచ్చి ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు, తోపాటు సిబ్బంది, పోలీస్, రెవిన్యూశాఖ, ఉపాది హామీ, వెలుగు, మెప్మా, అన్నిశాఖలు అదికార్లు, అనదికారులతో పాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు, గురానఅయ్యలు దంపతులు, తదితరులు బేబీ నాయనను అభినందించిన వారిలో ఉన్నారు.

## సేవలకు తగ్గ ప్రతిఫలం దక్కడం ఆనందంగా ఉంది..

రామభద్రపురం, జూన్ 7, ప్రభాతవార్త



ప్రజల కోసం నిరంతరం శ్రమించి పేదల కోసం పాటు పడే వ్యక్తి బేబి నాయన అని రామభద్రపురం సంఘ నేతలు యువకులు, పెద్దలు శుక్ర వారం ఆయనను కలిసి పూలమాలతో సత్కరించి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నాయన పేరు ఒక వైబ్రేషన్ అని అధికార పార్టీ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా మ గ్రామంలో సుమారు రెండు వేలుపై చిలుకు ఓట్లు వచ్చాయన్నారు. ఇందుకు ఆయన సేవే నిదర్శనమన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుని కలిసిన రాష్ట్ర తెలుగు యువత ప్రతినిధి

కురుపాం, జూన్ 7, ప్రభాతవార్త



రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ అఖండ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర తెలుగు యువత ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కురుపాం నియోజకవర్గం కురుపాం గ్రామానికి చెందిన కోలా రంజిత్‌కుమార్ మాటా డుతూ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే ప్రజలు గుర్తించారని దాంతోనే అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. ఈ సందర్భంగా కురుపాం నియోజకవర్గానికి సంబందించి పలు విషయాలు పార్టీ అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన తెలిపారు.

## టిబి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

లక్కవరపుకోట, జూన్ 7, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ టి.బి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపి టి.బి నివారణ సెక్షన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ అన్నారు. శుక్రవారం ఎల .కోట పిహెచ్‌సి టి.బి కంట్రోల్ యూనిట్ అధికారిణి డాక్టర్ రాణితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యులు సిబ్బందితో సమావేశం నిర్వహించి టి.బి వ్యాధిగ్రస్తులు పెరగకుండా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఎలా నిర్వహించాలో సూచించారు. పొగతాగడం మద్యపానం తాగడం కలుషిత వాతావరణంలో జీవించడం పౌష్టిక ఆహారం తీసుకోకపోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గి ఊపిరితిత్తులు బలహీన పడటం వల్ల టి.బి వస్తుందని తెలిపారు. మంచి మందులు వాడటం ద్వారా మంచి ఆహార నియమాలు పాటించడం వల్ల టిబి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన నాగార్జున

చీపురుపల్లి, జూన్ 7, ప్రభాతవార్త



అద్బుత విజయాన్ని సొంతం చేశారు ప్రజల్లో ఉన్న ఆదరణను అదేవిధంగా కొనసాగించం డంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ కోరారు. శుక్రవారం నాడు తాడేపల్లిలోని నారా లోకేష్ స్వగృహం లో చీపురుపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం అద్యక్షుడు కిమిడి నాగార్జున తెలుగుదేశంపార్టీ విజయం అనంతరం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ఆయనను అలింగనం చేసుకుని పార్లమెంటరీ పరిధిలో అన్ని అసెంబ్లీ నియోజవర్గాల్లో అంకితభావంతో పనిచేసే తెలుగుదేశంపార్టీకి కూటమి అభ్యర్థులకు ఘన విజయం తీసుకుఆవడం పట్ల ఆయన అభినందించారు. ప్రజా సంక్షేమ కోసం తెలుగుదేశంపార్టీ అంకిత భావంతో పని చేస్తుందని ఇదే పందాను తమ పరిధిలో కొనసాగించాలంటూ నాగార్జున అభినందించారు.

## సాంబశివరాజును పరామర్శించిన రామ్‌మల్లిక్ నాయుడు

గుర్ల, జూన్ 7, ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు కొలుకులూరి సాంబశివరాజు కొద్దిరోజులుగా అనారోగ్యం కారణంగా విజయనగరం హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేలు కళావెకంటరావు తనయుడు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు శుక్రవారం విజయనగరంలో చికిత్స పొందుతున్న సాంబశివరాజును పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని కోరారు. ఆయనతో పాటు రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు, మండల పార్టీ అద్యఓఉడు చనమల్లు మహేష్, సంచాన సన్యాసినాయుడు తదితరులు పరామర్శించారు.

## జనసేన నాయకులు సంబరాలు

బలిజిపేట, జూన్ 7, ప్రభాతవార్త

మండలంలో తమరాడులో జనసేన వేడుకలు జరుగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో జనసేన సాధించిన 21 స్థానాలకు 20 స్థానాన్ని శతశాతం విజయం సాధించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. మండలంలో జనసేన సైనికులు, తెలుగుదేశం కార్యకర్తలు కలిసి తమరాడ గ్రామంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. దీనిలో ముఖ్య అతిథిగా జిల్లా జనసేన కుమార్ మాస్టారు సోమ నాయుడు, విద్యాభారతి, శ్రీభారతి విద్యాసంస్థల అదినేత రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు కోరాడ రామ్మోహనరావు పాల్గొన్నారు.



# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## టీడీపీ శ్రేణులు సంబరాలు

మక్కువ, జూన్ 7, ప్రభాతవార్త



మక్కువ మేజర్ పంచాయతీలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకొన్నారు. తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడును మండల కేంద్రంలోని కాపు వీధిలో టీడీపీ శ్రేణులు సన్మాన కార్యక్రమాలు చేపడుతున్నారు. కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## సునీలా గజపతి రాజుకి అస్వస్థత...!

విజయనగరం, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి

కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు సతీమణి సునీలా గజపతి రాజు అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం ఆమె అస్వస్థతకు గురవడంతో వెంటనే విజయనగరంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ప్రాథమిక చికిత్స తో పాటు పలు రకాల పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమె మెదడులో రక్తం బ్లీడింగ్ అవుతున్నట్లుగా గుర్తించారు. దీంతో వెంటనే ఆమెను మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖలోని మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. శనివారం ఆమెకు సర్జరీ నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, సునీలా గజపతి అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు విశాఖకు తరలి వెళ్ళారు.

## పార్టీని బలోపేతం చేసుకుందాం...!

### వైసీపీ నేతలు చిన్ని శ్రీను, కోలగట్ల




విజయనగరం, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి

భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేసుకుని మళ్ళీ జగన్‌ని ముఖ్యమంత్రిగా చేసుకుందామని వైసీపీ నేతలు చిన్న శ్రీను, కోలగట్ల వీరభద్ర స్వామి కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా



కేంద్రంలో నిర్వహించిన విజయనగరం నియోజకవర్గ వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఇరువురూ మాట్లాడుతూ పార్టీ పూర్వ వైభవానికి పునరంకితం కావాలని క్యాడర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఎన్నికల్లో ఓటమి చెందినా ఎవరూ అధైర్య పడవద్దని ధైర్యం చెబుతూ నిరంతరం తాము అందుబాటులో ఉంటామని పునరుద్ఘాటించారు. ఎన్నికల్లో గెలుపొందిన వారిని చూసి అసూయ పడవద్దని, సామరస్యంగా ఉంటూ సంయమనం పాటించాలని హితవు పలికారు. ఎన్నికల ఫలితాలు నిరాశ కలిగించినప్పటికీ గెలుపు ఓటములు సహజమేనన్న దోరణితో ప్రజా తీర్పును శిరసావహించాలని సూచించారు. రాష్ట్రంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులను ఈ సందర్భంగా గర్హించారు. అయితే, ప్రతీకార దాడులకు మాత్రం దిగవద్దని హితవు పలికారు.

## ప్రభుత్వ ఆస్తులపై దాడులు దురదృష్టకరం : మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి



రాష్ట్రంలో ఇంకా ప్రభుత్వం ఏర్పాటు కాకముందే కొన్ని అసాంఘిక శక్తులు ప్రభుత్వ ఆస్తులపై దాడులకు పాల్పడడం దురదృష్టకరమని వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో విధాన పరమైన చర్యలు ఉండాలే తప్పించి విధ్వంసకర చర్యలకు తావులేదని ఆయనన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తవలస మండలం ఉత్తరాపల్లి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రంలో శిలా ఫలకాల ధ్వంసం చేసి ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చడం విచారకరమన్నారు. అలాగే విజయనగరంలోని సర్వజన ఆస్పత్రిలో కూటమి నాయకులు విధ్వంసకర సంఘటనలకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. ఈ సంఘటనలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్ళామని చెబుతూ భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరామన్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కూడా కోరామన్నారు. ఇలాంటి చర్యల వల్ల భయానక వాతావరణం నెలకొనడమే కాకుండా శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ కార్యకర్తలను అదుపులో పెట్టుకోవాలని కూటమి నాయకులకు సూచిస్తూ ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడినప్పటికీ సంయమనం పాటించాలని తమ నాయకులు, కార్యకర్తలకు తెలియచేశామని చిన్న శ్రీను పేర్కొన్నారు.

## గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



గరివిడి, జూన్ 7, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గరివిడి మండల విద్యాశాఖాధికారి పి.రామారావు కోరారు. గ్రంథాలయాలు ద్వారా విద్యార్థులు తమ విజ్ఞాన పెంపొందించుకోవాలని ఉద్బోదించారు. గరివిడి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి ప్రత్యేక శిబిర ముగింపు వేడుకలు శుక్రవారం గ్రంథాలయంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ అతిధిగా పాల్గొన్న ఎంఈఓ రామారావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఏ సత్యశ్రీనివాస్ మాట్లాడుతూ విజ్ఞాన వికాసానికి వేదికగా నిలిచి గ్రంథాలయాల్లో విద్యార్థులు పుస్తక పఠనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పోటీల్లో విజేతలకు రామారావు సత్య శ్రీనివాస్‌లు బహుమతులు అందజేశారు. విజేతలకు ముఖ్య అతిధులుగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయ అధికారి ఎం.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవాలి..



సంతబొమ్మాళి, జూన్ 7, ప్రభాతవార్త

గ్రంథాలయాలను అందరూ వినియోగిం చుకుని విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని ఎంఈఓ జలుమూరు చిన్నవాడు అన్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విజ్ఞానం అత్యంత శక్తివంతమైందని, విద్యార్థి దశ నుంచే పోటీ తత్వం ఉంటే ఉన్నత స్థానాలు పొందే అవకాశం ఉందని అన్నారు. ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి చదువుకోలేని విద్యార్థులకు సూచించారు. అనంతరం వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలమైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముగింపు కార్యక్రమం విద్యార్థుల సందడితో ఘనంగా జరిగింది. అలాగే నౌపడ శాఖ గ్రంథాలయంలో కూడా వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ ఆసుపత్రి డాక్టర్ పి.మాధవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పుస్తకాలు చదవడం ప్రతి ఒక్కరూ దినచర్యగా మార్చుకోవాలని డాక్టర్ మాదవి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, భవిత పాఠశాల ఉపాధ్యాయులు అచ్చుతరావు, ప్రసాదరావు, గ్రంథాలయ అధికారులు రామకృష్ణ, రూపావతి, పాఠకులు, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజాం పురపాలక సంఘం పరిధిలో పారిశుధ్య కార్మికుల కొరత

### నత్తనడకన సాగుతున్న ఇంటింటా చెత్త సేకరణ పనులు

రాజాం, జూన్ 7, ప్రభాతవార్త



రాజాంలో గతంలో కంటే ప్రస్తుతం జనసాంద్రత అధికమవ్వ డంతో ఒకప్పుడు నగర పంచాయతీగా ఉన్న రాజాం పట్టణ పురపాలక సంఘంగా మారింది. రాజాం అర్బన్ పరిధిలో ఉన్న కొండంపేట, సారధి, పొనుగుటివలస, గోపాలపురం, మరి కొన్ని ప్రాంతాలు పురపాలక సంఘ పరిధిలో చేర్పులు చేయడంతో పారిశుధ్య కార్మికులు కొరత ఉండడం చేత ప్రతిరోజు జరిగే ఇంటింటికి చెత్త సేకరణ పనులు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులను వారిని కోరగా ప్రస్తుతం పురపాలక సంఘంలో పారిశుధ్య కార్మికుల కొరత ఉండడం వాస్తవమని, గతంలో కూడా ఈ విషయాని ్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లామని కాని ఎటువంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో ఈ సమస్య మరలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పారిశుధ్య కార్మికులు సిబ్బందిని అధిగమించేటట్లుగా ఏర్పాట్లు చేస్తామని మున్సిపాలిటీ అధికారులు తెలిపారు.

## 17వ వార్డులో కూటమి సంబరాలు



ఇచ్ఛాపురం, జూన్ 7, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 17వ వార్డులో కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా భారీ మెజార్టీతో బెందాళం అశోక్ ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు గెలిచినందుకు కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్న నేపథ్యం లో భారీ ఊరేగింపు నిర్వహించారు. 17వ వార్డు ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన కార్యకర్తలు బాణాసంచా కాల్పులతో తీన్‌మార్ వాయిద్యాలతో లాలాపేట జంక్షన్ నుంచి రైల్వేస్టేషన్ రోడ్డు, బంగ్లారోడ్డు, మెయిన్‌రోడ్డు, ముత్యాలమ్మపేట, లాలాపేట, తదితర ప్రాంతాల్లో ఊరేగింపు నిర్వహించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి



ఇచ్ఛాపురం, జూన్ 7, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి చెప్పారు. ఈ నెల 18 నుంచి ఆన్‌లైన్ అప్లికేషన్లు తీసుకుంటున్నట్లు చెప్పారు. బిఎ, బికాం, బిఎస్సీ కోర్సులలో చేరేందుకు విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ మేరకు డిగ్రీ కళాశాలలో చేరాలని కోరుతూ బ్రోచర్‌ను విడుదల చేశారు.

## ఎన్టీఆర్, ఎర్రన్న విగ్రహాలకు పాలాభిషేకం చేసిన తెదేపా నాయకులు



సంతబొమ్మాళి, జూన్ 7, ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్, దివంగత కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు తెదేపా నాయకులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నాయకులు విగ్రహాలకు ముసుగులు వేసి ఉంచారు. అయితే ఎన్నికల కోడ్ గురువారంతో ముగిసింది. ఈ మేరకు తెదేపా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు విగ్రహాలపై ముసుగులు తొలగించి శుభ్రపర్చి పాలాభిషేకం చేయమని తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సంతబొమ్మాళి పంచాయతీకి చెందిన నాయకులు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న నందమూరి తారక రామారావు, కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు ముసుగులు తొలగించి పాలాభిషేకం చేశారు. అనంతరం విగ్రహాలకు పూలదండలు వేసి పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం కూచెట్టి కాంతారావు, చల్ల జగ్గారావు, అల్లు రమేష్‌కుమార్, కూచెట్టి భానుప్రకాష్, తంగి భాస్కరరావు, పప్పు కృష్ణారావు, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## అమ్మవారి కాలనీలో వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమం

రాజాం, జూన్ 7, ప్రభాతవార్త



కాలుష్యం నివారణలో భాగంగా అమ్మవారి కాలనీలో రాజాం పరిరక్షణ సమితి ఆధ్వర్యం లో వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెంకి చైతన్య కుమార్, ఆర్.వి.నాయుడు, వెంకట్ నాయుడు, గౌరీశ్వరరావు మాస్టర్, బాబ్జి, శశి కుమార్, జగన్నాధరావు, వాసుదేవ రావు, సతీష్, కార్తీక్, ఆయా ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల సమక్షంలో నవధాన్యాల కిట్లు తయారీ



కంచిలి, జూన్ 7, ప్రభాతవార్త

కంచిలి మండలం అంపురం గ్రామంలో శుక్రవారం రైతుల సమక్షంలో నవధాన్యాలు కిట్లు తయారు చేయడం జరిగింది. అదే విధంగా పంపారం గ్రామంలో ఖరీఫ్ ముందుగా సజ్జలు సాగు చేయమని రైతులకు డెమో రూపంలో ఒక పది కేజీలు సజ్జలు గడ్డం కృష్ణారావు, గడ్డం మేఘన, గడ్డం దండాసి, గడ్డం శ్రీను, పసుపులేటి నీలకంఠరావు రైతులచే డెమో రూపంలో సభ్యులు వేయించడం జరుగుతుంది. కిట్స్ అందివ్వడం జరిగింది. ఈ విధంగా చేయడం వలన వర్షాలకు లేటుగా పడటం వలన రైతులు వరి పంట నాట్లు వేయడం బాగా లేట్ అవుతుంది. ఈ సమయంలో అదనపు ఆదాయంగా వరి పంటకు ముందుగా సజ్జలు సాగు చేయడం వలన అధిక ఆదాయం వస్తుందని మండల యాంకర్ శివానందం రైతులకు చెప్పడం జరిగింది. గతంలో నేను విశాఖపట్నంలో పని చేసేటప్పుడు ఆ ఏరియాలో వరి పంటకు ముందుగా ఈ సజ్జలు సాగు చేయడం చూడడం వలన అక్కడ రైతులు ఆచరించే విధంగా మన రైతులు కూడా ఆ పద్ధతి చేస్తే బాగుంటుందని డెమోగా అంపారం గ్రామంలో మొట్టమొదటిగా ఈ సంవత్సరం ఈ రైతులతో స్టార్ట్ చేయించడం జరిగింది. వెలుగు ఏపీఎం పి.ఉమాదేవి, కామరాజు, ఐసిఆర్ పి.మీనా, భవాని హాజరయ్యారు.

## సామాజిక కార్యక్రమాలతో ఆనందం



ఆముదాలవలస, జూన్ 7, ప్రభాతవార్త

సామాజిక కార్యక్రమాలతో ఆనందం కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి చిన్ను అన్నారు. పూజారిపేట వార్డుకు చెందిన సనపల సుశ్మిత పుట్టిన రోజు సందర్భంగా కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 మంది అనాధలకు,వృద్ధులకు, వికలాంగులకు అన్న ప్రసాదం చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు మరెన్నో చేపట్టేట్లు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.రామారావు, ఆనంద్, రాము, సంతోష్, స్వరూప్, బిపిన్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎంజీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కొత్తూరు సిఐ వేణుగోపాల్



కొత్తూరు, జూన్ 7, ప్రభాతవార్త

2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పాతపట్నం నియోజకవర్గం తెదేపా తరపున పోటీ చేసి ప్రప్రథమంగా శాసనసభ్యులుగా ఘన విజయం సాధించిన మామిడి గోవిందరావును శుక్రవారం కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణుగోపాల్ తన సిబ్బందితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఎంజీఆర్‌ను కలిసిన వారిలో కొత్తూరు సీఐ ఆర్.వేణుగోపాల్ వెంట హిరమండలం ఎస్సై నారాయణస్వామి కూడా ఉన్నారు. ఇదిలా ఉండగా నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన మామిడి గోవిందరావుకు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రభుత్వ ప్రభుత్వేతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నుంచి పెద్దఎత్తున ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## వీరఘట్టానికి అరకొరగా వస్తున్న పుస్తకాలు



వీరఘట్టం, జూన్ 7, ప్రభాతవార్త

వీరఘట్టం మండల స్టాక్ పాయింట్‌కి విద్యా కానుకలో భాగంగా పాఠ్యపుస్తకాలు అరకొరగానే వస్తున్నాయి. ఇప్పటికీ ఒకటి, రెండు, ఆరు, ఎనిమిది, తొమ్మిది తరగతులకు పూర్తిస్థాయిలో పుస్తకాలు వచ్చాయని, మూడో తరగతికి మూడు టైటిల్స్, ఐదో తరగతికి రెండు టైటిల్స్ పుస్తకాలు వచ్చినట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. నాలుగో తరగతికి సంబంధించి పూర్తిగా పుస్తకాలు రాలేదని, అన్ని తరగతులకు నోటు పుస్తకాలు వచ్చినట్లు తెలిపారు.

## జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలు

### తక్షణమే 11 మంది రాజీనామా చేసి వైసీపీ కార్యాలయాలను మూసి వేయాలి -అభివృద్ధి ఏమిటో టీడీపీ చేసి చూపుతుంది -టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు



కోటబొమ్మాళి, జూన్ 7, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని, ప్రజలను అడ్డంగా దోచుకున్న జగన్‌కు ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తీర్పు నిచ్చారని, తక్షణమే వైసీపీ ఎమ్మెల్యేలుగా గెలిచిన 11 మంది రాజీనామా చేసి వైసీపీ కార్యాలయాలను మూసివేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, టీడీపీ సీనియర్ నాయకులు బోయిన గోవిందరాజులు అన్నారు. శుక్రవారం ఆయన స్వగృహంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులపై, ప్రశ్నించే ప్రజలపై అక్రమ కేసులు పెట్టి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారన్నారు. భారతదేశంలో ఉన్న రాజకీయ నాయకులకు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల తీర్పు గుణపాఠం కావాలని, 2019లో 175 స్థానాలకు గాను వైసీపీకి 151 స్థానాలను గెలిపించిన ప్రజలు నియంతలాగా పరిపాలించిన జగన్‌కు గుణపాఠం చెప్పారన్నారు. 3 రాజధానులని మూడు ముక్కలాట ఆడించిన ఘనుడని ఇంటికి సాగనంపారన్నారు. రాష్ట్రానికి అవసరమైన పోలవరం, విశాఖ రైల్వేజోన్, కడప స్టీల్‌ప్లాంట్, ఈ రాష్ట్రానికి సంపద సృష్టించే అమరావతి ఎంతో మంది కన్నీటికి కారణమయ్యారన్నారు. టెక్కలి అసెంబ్లీకి, శ్రీకాకుళం పార్లమెంట్‌కు పోటీ చేసిన కింజరాపు అచ్చెన్నాయుడు, కింజరాపు రామ్మోహన్‌నాయుడులను అఖండ విజయంతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాతో పాటు టెక్కలి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతారని, అభివృద్ధి ఏమిటో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు చూపుతారని ఆయన తెలిపారు. కాగా కోటబొమ్మాళి గ్రామానికి చెందిన పలువురు గోవిందరాజులుకు కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు.

## ఎమ్మెల్యే రవికుమార్‌కు అభినందనలు

ఆముదాలవలస, జూన్ 7, ప్రభాతవార్త



ఇటీవల ఎన్నికల్లో ఆముదాలవలస నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కూన రవికుమార్‌ను పలు వురు టీడీపీ నాయకులు అభినందిం చారు. అక్కివరం గ్రామానికి చెందినమ ఆజీ నీటి సంఘం అధ్యక్షుడు తాండ్ర హరినారాయణ, సీనియర్ నాయకుడు బెండి రాము ఆధ్వర్యంలో ఈ పంచాయతీకి చెందిన కార్యకర్తలు పెద్దసంఖ్యలో వచ్చి అభినందనలు తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## కవితల పోటీల్లో రాజారావుకు బహుమతి



ఆముదాలవలస, జూన్ 7, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన కవి, సాహితీవేత్త కుప్పిలి వెంకట రాజారావు మాస్టారుకు కవితల పోటీల్లో ప్రథమ బహుమతి లభించింది. కెనడాకు చెందిన కవితా వేదిక సంస్థ ఈ సంవత్సరం మార్చిలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన జాతీయస్థాయి కవితల పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో కుప్పిలి వెంకట రాజారావు పాల్గొని తాను రచించిన అనురాగం అస్తమిస్తున్న వేళ కవితకు అందజేశారు. పోటీల్లో వచ్చిన కవితలను పరిశీలించిన నిర్వాహకులు ఎంపిక చేసి ప్రథమ బహుమతిని ప్రకటించారు. రాజారావు మాస్టారుకు ఈ విషయాన్ని సంస్థ నిర్వాహకులు నవీన్‌చంద్ర ఆన్‌లైన్ సమాచారం అందించారు. త్వరలో జరగనున్న జూమ్ సమావేశంలో కవితా పఠనం, పురస్కారం ఆన్‌లైన్‌లో అందజేస్తారని కె.వి.రాజారావు తెలిపారు. అలాగే కవితా పఠనం యూట్యూబ్ ద్వారా ప్రసారం కానున్నట్లు నిర్వాహకులు తెలిపినట్లు రాజారావు చెప్పారు.

## నేడు కూడా మంచినీటి సరఫరాకు అంతరాయం

రాజాం, జూన్ 7, ప్రభాతవార్త



రాజాం పురపాలక సంఘ పరిధిలో గల వెలుగు కార్యాలయం ఎదురుగా ఉన్న పైపులైన్ కొద్ది రోజులుగా మరమ్మతులకు గురి కావడంతో మాదిగవీధి, చాకలివీధి, ఆదర్శ్‌నగర్ ఖ, అమ్మవారు కాలనీ, గోపాలపురం తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా అంతరాయం ఏర్పడింది. ఈ విధంగా మరమ్మతుకు గురైన పైపులైన్‌ను సరి చేసే క్రమంలో మళ్లీ సాంకేతిక సమస్య ఏర్పడడంతో నేడు కూడా ఆయా ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం వాటిల్లుతుందని ఏఈ వెంకట్ తెలిపారు. మరలా సాంకేతిక లోపంతో నిలిచిన పైప్‌లైన్‌ను నిపుణుల బృందంతో సరి చేసి యధావిధిగా నీటి సరఫరాకు అంతరాయం వాటిల్లకుండా చేస్తామని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో నీటి ఎద్దడికి ఇబ్బందులకు గురి కాకుండా ట్యాంకులు సహాయంతో నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ఆయా ప్రాంత వాసులు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## వాడవాడలా ఎర్రన్నాయుడు విగ్రహాలకు పాలాభిషేకాలు



కోటబొమ్మాళి, జూన్ 7, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల కోడ్ గురువారం సాయంత్రంతో ముగియడంతో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు దివంగతనేత మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు ఉన్న ముసుగును తొలగించి పాలాభిషేకం చేశారు. టెక్కలి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ ఆధ్వర్యంలో మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో ఉప్పాడ జయరాం, హనుమంతు అప్పలరాజు, గంగిట్ల అప్పన్న, కోట అప్పన్న, ఉప్పాడ అయ్యప్ప తదితరులు ఎర్రన్నాయుడు విగ్రహానికి ముసుగును తొలగించి పాలాభిషేకం చేశారు. అలాగే చీపుర్లపాడు పంచాయతీ, ఊడికలపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ గొండు లక్ష్మణరావు టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి ఎర్రన్న విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అలాగే టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో కోటబొమ్మాళిలో గల ఎర్రన్నాయుడు పార్కులో ఉన్న ఎన్‌టిఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు ముసుగులు తొలగించి పాలాభిషేకం నిర్వహించారు. మండలంలో వాడవాడల ఉన్న ఎన్‌టిఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు టీడీపీ శ్రేణులు ముసుగులు తొలగించి పాలాభిషేకం చేశారు.

## పూరీలో నృత్యప్రదర్శనకు అవకాశం



ఇచ్ఛాపురం, జూన్ 7, ప్రభాతవార్త

పూరి క్షేత్రంలో జగన్నాథుని సన్నిధిలో కూచిపూడి నాట్యానికి అరుదైన అవకాశం వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులకు దక్కింది.

పూరి దైవ క్షేత్రంలో నాట్యం చేసే అరుదైన అవకాశాన్ని భారత్ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో జగన్నాథ నృత్యోత్సవం అన్నపూర్ణ రంగమంచి ఆడిటోరియం లో ఈ నెల 9న జరగనున్న కార్యక్రమానికి నాట్య గురువు శృతి పట్నాయక్, అకాడమీ అధ్యక్షులు వెంకటేశ్వర పట్నాయక్ (చిన్నా గురుస్వామి) దట్టి కావ్య, నీలాపు శైలు, సిల్ల పూజశ్రీ, ఆశీపు శ్వేతారాణి, దీక్షిత, రమ్యశ్రీ, నిఖిత, సింధు, పల్లవి, ప్రణవి, జైత్రీ, కాత్యాయని, మౌనిక మధుశ్రీలకు అవకాశం దక్కింది. భారత్ ఆర్ట్స్ యాజమాన్యం లలితారావు పర్యవేక్షణ లో కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

**CHANGE OF NAME**

I, **KALLI RUPA** spouse of Army No: 15500490N, Rank DFR Name : **BHASKARA RAO KALLI** R/at D.No: 3-2-79/a, Kotabommali Village & Post, Kotabommali Mandalam, Srikakulam - Dist, Pin-532195. Andhra Pradesh have changed my name from **RUPA** to **KALLI RUPA** vide Affidavit Date: 07.05.2024 for all purpose.

# భారత్ ప్లేయర్లే టీమిండియా ప్రత్యర్థులు

## ఇతర దేశాల జట్లకు ప్రాతినిధ్యం

## టి20 వరల్డ్ కప్‌లో విచిత్ర పరిస్థితి



**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఐసిసి టీ 20 ప్రపంచ కప్-2024, ఎడిషన్ 9లో టీమిండియా విచిత్ర పరిస్థితులను ఎదుర్కొంటోంది. భారత్‌లో పుట్టిన ప్లేయర్లతోనే ఇప్పుడు టీ 20 ప్రపంచకప్ టోర్నీల్లో టీమిండియా ఢీ కొడుతోంది. భారత్‌లో పుట్టి ఇతర దేశాల జట్ల తరపున వరల్డ్ కప్ టోర్నీలో ఆడుతున్న వారే ఈ టోర్నీలో రోహిత్ సేన ప్రత్యర్థులుగా ఉన్నారు. అటువంటి వారిలో నిసర్గ్ కీర్తన్‌కుమార్ పటేల్ ఒకడు. అహ్మదాబాద్‌లో పుట్టిన నిసర్గ 2018 నుండి అమెరికా తరపున ఆడుతున్నాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్, రైట్ హ్యాండెడ్ బ్యాటర్ అయిన అతడు అమెరికా జట్టు నుండి 41 వన్డేలు, 21 టీ 20లు ఆడాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐసిసి టీ 20 వరల్డ్ కప్‌లో అమెరికా జట్టులో ముఖ్యమైన ప్లేయర్‌గా ఉన్నాడు. అలాగే అమెరికా జట్టు కెప్టెన్ మోనాంక్ పటేల్ కూడా భారత దేశానికి చెందిన వ్యక్తే కావడం విశేషం. గుజరాత్‌కు చెందిన అతడు వికెట్ కీపర్ కూడా. ఇప్పటి వరకూ 23 టీ 20లు ఆడిన పటేల్ 457 పరుగులు చేశాడు. అందులో రెండు హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి.

ఇక ముంబాయిలో పుట్టిన సౌరభ్ నేత్రావల్కర్ లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. 32 ఏళ్ల సౌరభ్ 2010 అండ్-19 వరల్డ్ కప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, సందీప్‌శర్మతో కలిసిఆడాడు. ముంబయి తరపున దేశవాళీ క్రికెట్‌లోకూడా ఆడినా టీమిండియాలో అవకాశాలు రాకపోవడం వల్ల యుఎస్‌కు వెళ్లి అక్కడ ఇంజినీరింగ్ చదువు కున్నాడు. అక్కడ క్రికెటింగ్ కెరీర్ బాగుండటంతో అమెరికా టీమ్‌లో సీనియర్లతో కలిసి ఆడుతున్నాడు.

కాగా టీ20 ప్రపంచ కప్ 2004తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి కెనడా టీమ్ ఎంట్రీ అయ్యింది. ఈ కెనడియన్ జట్టులో ఉన్న కొద్ది మంది క్రికెటర్లలో నవనీత్ ధాలీవర్ ఒకడు. చండీగఢ్‌లో పుట్టిన నవనీత్ మిడిలార్డర్ బ్యాటర్, రైట్ ఆర్మ్ మీడియం పేసర్. టీ20 వరల్డ్ కప్ 2024లో తొలి మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోదిగి 61 పరుగులతో రాణించాడు. అమెరికాతో పాటు, ఉగాండ కూడా ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్‌లో అరంగ్రేటం చేసింది. అందులో కూడా ఇతర దేశాల ప్లేయర్లను చేర్చుకుంది. ఉగాండ టీమ్‌లో దినేశ్ నక్రానీకూడా గుజరాత్‌కు చెందిన ఆటగాడు. ఇతడు చెతేశ్వర్ పూజారాతో దేశీవాలీ క్రికెట్ కూడా ఆడిన వారిలో ఉన్నాడు.



## టీ 20లో స్కాట్లాండ్ తొలి విజయం

### 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసిన నమీబియా

**న్యూఢిల్లీ:** ఐసిసి టి 20 వరల్డ్ కప్-2024లో స్కాట్లాండ్ తొలి విజయారంభం చేసింది. ఈ మెగా టోర్నీలో భాగంగా బార్బోడస్ వేదికగా శుక్రవారం నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో 157 పరుగులు చేసి స్కాట్లాండ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నమీబియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. నమీబియా బ్యాటర్లలో కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ 31 బంతుల్లో 52 పరుగులు, 5 ఫక్షర్లు, 2 సిక్సులతో ఆఫ్ సెంచరీ చేశాడు. జెనీ గ్రీన్ 27 బంతుల్లో 28 పరుగులు, ఒక ఫోర్, ఒక సిక్స్, నికో డావిన్ 12 బంతుల్లో 20 పరుగులు, 4 ఫోర్లతో రాణించారు. స్కాంట్లాండ్ బౌలర్లలో న్రబాడ్ వీల్ 3 వికెట్లు పడగొట్టగా, బ్రాడ్లే కుర్రీ 2 వికెట్లు, చరిస్ సోలే, చరిస్ గ్రీవ్స్, మిచెల్ లీస్క్ తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం 156 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్కాట్లాండ్ కెప్టెన్ రిచెల్ బెర్రింగ్‌టన్ 35 బంతుల్లో 47 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో ఆఖరి వరకూ క్రీజులో నిలబడి మ్యాచ్‌ను విజయ తీరాలకు తీసుకెళ్లాడు. అతడితో పాటు, ఆల్ రౌండర్ మైఖేల్ లీస్క్ 17 బంతుల్లో 35 పరుగులు, 4 సిక్స్‌లు బాదాడు. వీరితో పాటు జార్జ్ మున్సీ 15 బంతుల్లో 7 పరుగులు, మిచెల్ జాన్స్ 20 బంతుల్లో 26 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, బ్రాండన్ మిక్‌ముల్లెన్ 17 బంతుల్లో 19 పరుగులు, 2 ఫోర్లు, మాత్సవ్ క్రాస్ 3 పరుగులు, చరిస్ గ్రీవ్స్ 4 పరుగులతో నాటౌట్‌గా నమీబియాను ఓడించారు.

### ఇండొనేసియా ఓపెన్

## ఫైనల్లోకి లక్ష్యసేన్



**న్యూఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్ సూపర్-1000 టోర్నీలో భారత్ స్టార్ షట్లర్ లక్ష్యసేన్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. జకర్తాలో జరిగిన మెన్స్ సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 21-9, 21-15తో జపాన్‌కు చెందిన కెంటా నిషిమోటోపై గెలిచాడు. 45 నిముషాల మ్యాచ్‌లో ఇండియన్ ప్లేయర్ స్మాష్‌లు, ర్యాలీస్‌లో ఆకట్టుకున్నాడు. మరో మ్యాచ్‌లో ప్రియాన్షు రజావత్ 21-10, 21-17తో థాయ్‌లాండ్‌కు చెందిన కున్లావట్ విదిత్ సరన్‌పై గెలిచాడు. విమెన్స్ డబుల్స్‌లో ట్రీసా జోలీ-గాయత్రీ గోపీచంద్ 21-19, 19-21, 19-21తో జపాన్‌కు చెందిన మయు మట్సుమోటో-వాకనా నగహర చేతిలో, తనీషా క్రాస్టో-అశ్విని పొనప్ప 13-21, 21-19, 13-21తో చైనీస్ తైపీకి చెందిన బీక్ హాన-లీ సోహి చేతిలో, మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమితరెడ్డి-సిక్కిరెడ్డి 9-21, 11-21తో చైనాకు చెందిన జెంగ్ సీ వీ-హుయాంగ్ యు క్వియాంగ్ చేతిలో ఓడారు.

### దేశవాళీ సీజన్-2024-25

## షెడ్యూల్ విడుదల

### సెప్టెంబరు నుండి ఏప్రిల్ వరకూ జరగనున్న మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** దేశవాళీ సీజనుకు సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రకటించింది. ఈ సీజను సెప్టెంబరు నెల 5వ తేదీతో ప్రారంభయ్యే దులీప్ ట్రోఫీతో మొదలై 2025 ఏప్రిల్ 1న జరిగే సీనియర్ మహిళల ఛాలెంజర్ ట్రోఫీతో ముగుస్తుంది. ఈ మేరకు వీటికి సంబంధించి శుక్రవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ మధ్యలో సీనియర్ పురుషులు, మహిళలకు సంబంధించిన పలు మల్టీ ఫార్మాట్ ట్రోఫీలతో పాటు, పలు జూనియర్ స్థాయి టోర్నీలు జరగనున్నాయి. దేశవాళీ క్రికెట్‌లో ప్రముఖ టోర్నీలైన రంజీ ట్రోఫీ ఈ ఏడాది అక్టోబరు 11న మొదలై, వచ్చే ఏడాది మార్చి 2తో ముగుస్తుంది. అలాగే ఈ రంజీ ట్రోఫీకి ముందుకు దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్, రంజీ ట్రోఫీ మధ్యలోనే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హాజారే ట్రోఫీ జరగనున్నాయి.

## హై ఓల్టేజ్ మ్యాచ్‌లో ఆ నలుగురికి నో ఛాన్స్

### బెంచ్‌కే పరిమితం చేసే అవకాశాలు

### టీ 20 వరల్డ్ కప్‌లో పాక్‌తో ఢీకి రోహిత్ పకడ్బందీ ప్లాన్



**న్యూఢిల్లీ:** ఐసిసి టీ 20 వరల్డ్ కప్-2024 ఛాంపియన్‌పై కన్నేసిన టీమిండియా ఈ సారి ఎలాగైన సాధించి తీరానే కసితో ఉంది. దీనికి తగినట్లుగా చిరకాల ప్రత్యర్థులైన భారత్, పాకిస్థాన్‌లు ఒకే గ్రూపులో ఉండటంతో రోహిత్‌కు పక్కలో బల్లెంలా తయారైంది. ఈ నేపథ్యంలో టీమిండియా సారధి రోహిత్ శర్మ పగడ్బందీ ప్లాన్‌తో ముందుకు వెళుతున్నాడు. దీంతో ఇప్పటికే ప్రపంచ కప్‌లో భారత్ శుభారంభం చేసింది. ఐర్లాండ్‌తో న్యూయార్క్‌లోని నసావూ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన రోహిత్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. రోహిత్, విరాట్ కోహ్లీ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. అయితే ప్లేయింగ్ 11లో యశస్వి జైస్వాల్, సంజు శాంసన్‌లకు చోటు దక్క లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తర్వాతి మ్యాచ్‌లో కూడా ఇదే తరహా ప్లే 11 ఉండేలా రోహత్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎందుకంటే భారత్ తదుపరి రెండు మ్యాచ్‌లూ నసావూ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలోనే జరగనున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని టీమిండియా సారధి రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ 11 మంది ఆటగాళ్లను జాగ్రత్తగా ఎంపిక చేయడం జరిగింది. భారత్ ప్లేయింగ్ లెవన్ ఆల్ రౌండర్లతో నిండినట్లు జాగ్రత్తలు తీసుకున్నారు. కఠిన సమయాల్లో నూ బౌలింగ్, బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఈ ఆటగాళ్లకు ఉంది. అయితే యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్ ఇద్దరూ బౌలింగ్ చేయడం లేదు. అందుకే వీరిని ప్లేయింగ్ ఎలెవన్ నుండి పక్కన పెట్టినట్లు తెలుస్తోంది బ్యాటింగ్ భారం మొత్తం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, సూర్యకుమార్ భుజాలపై ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక శివమ్ దూబే, హార్థిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్ రౌండర్ల పాత్రలో విధ్వంశాలను సృష్టించి, ప్రత్యర్థులకు చెమటలు పట్టించే వ్యూహంతో ముందుకు వెళుతున్నారు. ఇక బౌలింగ్ విషయానికి వస్తే జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ కీలకం కానున్నారు. వీరినే తదుపరి మ్యాచ్‌ల్లోనూ కొనసాగించాలని రోహిత్ శర్మ నిర్ణయించుకున్నట్లు సమాచారం.

# రెపోరేట్లు యధాతథం..


**ముంబై, జూన్ 7:** మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్ ముగింపు నేపథ్యంలో వడ్డీ రేట్లపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కీలక ప్రకటన చేశారు. కీలక వడ్డీరేట్లను యధాతథంగా ఉంచుతున్నట్లు శుక్రవారం వెల్లడించారు. మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్‌లో ఆరుగురు సభ్యులు ఉంటారు. ఈ సారి కూడా వడ్డీరేట్లను యధాతథంగా ఉంచాలని ఆరుగురిలో నలుగురు ఓటువేశారని ఆర్‌బిఐ గవర్నర్ స్పష్టం చేశారు. ఫలితంగా వరుసగా 8వసారి రెపో రేటును 6.5శాతంగా ఉంచింది ఆర్‌బిఐ. 2023ఏప్రిల్ నుంచి రెపోరేటును ఆర్‌బిఐ యధాతథంగా కొనసాగిస్తూ వస్తోంది. రెపో రేటు తగ్గితే ఆర్‌బిఐకి బ్యాంకులు ఇచ్చే వడ్డీ కూడా తగ్గుతుంది. తద్వారా ప్రజలకు బ్యాంకులు ఇచ్చే రుణాలపై వడ్డీరేట్లు దిగొస్తాయి. ఇక రెపో రేట్లు మారకపోవడంతో ప్రస్తుతం దేశంలో ఉన్న వివిధ లోన్లపై వడ్డీ రేట్లు కూడా పెద్దగా మారే అవకాశం లేదు. ద్రవ్యోల్బణం, వృద్ధిమధ్య మంచి సమతుల్యత కొనసాగుతోందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ అన్నారు. ద్రవ్యోల్బణాన్ని 4శాతం వద్ద ఉంచడానికి ఆర్‌బిఐ కట్టుబటి ఉందని పేర్కొన్నారు. అయితే ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. నైరుతి రుతుపవనాలు ఖరీఫ్ సీజన్‌లో పంటల ఉత్పత్తిని పెంచుతాయని ఆశిస్తున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రిటైల్ ద్రవ్యోల్బణం 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 4.9 శాతం, రెండోత్రైమాసికంలో 3.8శాతం, మూడోత్రైమాసికంలో 4.6శాతం, నాలుగో త్రైమాసికంలో 4.5శాతం ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. అనుకున్నట్లుగా సకాలంలో మంచి వర్షాలు పడితే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.5శాతం ఉండొచ్చు. ఒకవేళ ఇలా జరగకపోతే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని ఆర్‌బిఐ గవర్నర్ పేర్కొన్నారు.



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రిటైల్ ద్రవ్యోల్బణంలో కొంత మేరకు దిద్దుబాటు జరగవచ్చని శక్తికాంత దాస్ అన్నారు. ప్రపంచ రెమిటెన్స్‌ల్లో 15.2శాతంవాటాతో ఇండియా అతిపెద్ద రిసీవింగ్ దేశంగా కొనసాగుతోందని శక్తికాంత దాస్ తెలిపారు. ఇండియన్ రూపాయి సాపేక్ష స్థిరత్వంతో కొనసాగుతోంది. ఇది మన దేశ బలమైన, స్థితిస్థాపక ఆర్థిక మూలాలకు నిదర్శనంగా ఉందని శక్తికాంత దాస్ అన్నారు. ఎఫ్‌వై 2024 వార్షిక ఆర్థిక ఫలితాలు మన దేశ బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా, స్థితిస్థాపకంగా ఉన్నాయని సూచిస్తున్నాయని ఆర్‌బిఐ పేర్కొంది. 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అత్యవసర రిస్క్ బఫర్ 0.5 శాతం పెంచడం వల్ల ఆర్‌బిఐ బ్యాలెన్స్ షీట్ మరింత మెరుగుపడుతుందని శక్తికాంత దాస్ అన్నారు. 2024 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం నాటికి కరెంట్ ఖాతా లోటును మోడరేట్ అవుతుందని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు బలంగా ఉన్నాయి.

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1,618 పాయింట్లు పెరిగి 76,693 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 468 పాయింట్లు పెరిగి 23,290 పాయింట్ల వద్ద నిలిచింది. విప్రో 5 శాతానికిపైగా పెరగ్గా, టెక్ మహీంద్రా 4శాతం, ఇన్ఫోసిస్ 3శాతం చొప్పున పెరిగాయి. బిఎస్ఇ ఇండెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టిపిసి, టైటాన్ కంపెనీ, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్‌ఫార్మా, రిలయన్స్ ఇండస్ట్రీస్ హెచ్‌సిఎల్ టెక్, ఎస్‌బిఎస్, టిసిఎస్, యాక్సిస్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అన్ని రంగాల సూచీలు ఆటో, ఐటి, పవర్, టెలికం, మెటల్ 2-3శాతం చొప్పున వృద్ధి చెందాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం లాభపడగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2శాతం పెరిగింది. నిఫ్టీ 50లో ఎస్‌బిఐ లైఫ్, టాటా కన్స్యూమర్ నష్టపోగా, మిగతా స్టాక్‌లన్నీ లాభాల్లో ముగిసాయి.



ముత్తూట్ మైక్రోఫిన్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాతో వ్యూహాత్మక సహ రుణ భాగస్వామ్యం కాబోతున్నట్లు తెలిపింది. ఈ సహకారంతో ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ తన ఆర్థిక సేవలను భారతదేశంలోని గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లోని మహిళా పారిశ్రామికవేత్తలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఇకపై రూ.3కోట్ల వరకు రిటైల్ డిపాజిట్లే!

**ముంబై, జూన్ 7:** బల్క్ ఫిక్స్‌డ్ డిపాజిట్ నిర్వచనాన్ని సవరించాలని 'రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా' ప్రతిపాదించింది. రూ.3 కోట్లు ఆపై చేసే మొత్తాన్ని ఈ పరిధిలోకి తీసుకురానున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలకు త్వరలోనే జారీ చేస్తామని గవర్నర్ శక్తికాంతదాస్ శుక్రవారం ప్రకటించారు. ప్రస్తుతం రూ.రెండు కోట్లు ఆపైన చేసే మొత్తాన్ని బల్క్ డిపాజిట్‌గా పరిగణిస్తున్నారు. ఇకపై రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను కూడా రిటైల్ ఎఫ్‌డిగానే లెక్కలోకి తీసుకుంటారు. సాధారణంగా బ్యాంకులు రిటైల్‌తో పోలిస్తే బల్క్ ఎఫ్‌డిలపై తక్కువ వడ్డీ రేటును ఆఫర్ చేస్తుంటాయి. తాజా నిర్ణయం ఎఫ్‌డిల్లో ఇన్వెస్ట్ చేసే వారికి గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. గతంతో పోలిస్తే రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ లభించనుంది. కొన్ని బ్యాంకులు కాలవ్యవధిని బట్టి బల్క్ డిపాజిట్లపై కూడా ఆకర్షణీ యమైన వడ్డీరేటును అందిస్తున్నాయి. కొత్త మార్పు షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకులకు వర్తించనున్నాయి. మరోవైపు 'రీజినల్ రూరల్ బ్యాంకుల' విషయంలో రిటైల్ డిపాజిట్ల పరిమితి రూ.కోటికి పెంచారు. ఆర్‌ఆర్‌బిల్లో రూ.కోటి,ఆపై మొత్తాన్ని బల్క్‌ఎఫ్‌డిగా పరిగణిస్తారు.




# వాణిజ్యం

## యుపిఐ లైట్ బ్యాలెన్స్ ఇక ఆటో లోడ్..ఫాస్టాగ్‌కూ వర్తింపు

**ముంబై, జూన్ 7:** చిన్న మొత్తాల్లో చేసే డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరో కీలక నిర్ణయం తీసుకుంది. యుపిఐ లైట్‌లో ఆటోమేటిక్‌గా సొమ్ములు లోడ్ చేసుకునే సదుపాయాన్ని ప్రతిపాదించింది. దీనివల్ల ఈ విధానంలో చెల్లింపులు మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో పాటు ఫాస్టాగ్‌కు కూడా ఇదే విధానాన్ని ఆర్‌బిఐ సూచించింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్‌కు చెందిన సులభతరమైన వెర్షనే ఈ యుపిఐ లైట్. వ్యాలెట్‌లా ఇది పనిచేస్తుంది. దీంతో చేసే చెల్లింపులకు పిన్ అవసరం లేదు. దీనిలో గరిష్టంగా రూ.2వేల వరకు లోడ్ చేసుకోవచ్చు. ఒకరోజులో రూ.2వేలు మాత్రమే లావాదేవీలు చేయాల్సి ఉంటుంది. ఒకసారి గరిష్టంగా రూ.500 మాత్రమే పేమెంట్ చేయగలం. ఆర్‌బిఐ పరపిత విదాన సమీక్ష నిర్ణయాల వెల్లడిలో భాగంగా యుపిఐ లైట్‌లో కొన్ని మార్పులు చేస్తున్నట్లు గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. దీని వినియోగాన్ని మరింత విస్తృత పరిచేందుకు ఇ-మ్యాండేట్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఇందులో నిర్దిష్ట లిమిట్ కంటే సొమ్ములు తగ్గినప్పుడు ఆటోమేటిక్‌గా బ్యాంకు అకౌంట్ నుంచి ఫండ్స్ లోడ్ అవుతాయి. లిమిట్‌ను యూజర్వే సెట్ చేసుకోవాల్సి ఉంటుంది. చిన్న చిన్న లావాదేవీలను ప్రోత్సహించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. రికరింగ్ పేమెంట్స్‌కు ఇ-మ్యాండేట్ వాడకం పెరిగిందని ఈ సందర్భంగా దాస్ తెలిపారు. రికరింగ్ పేమెంట్స్‌కు ఇ-మ్యాండేట్ వాడకం పెరిగిందని ఈ సందర్భంగా దాస్ చెప్పారు. ఇందులో భాగంగా ఫాస్టాగ్, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ వంటి వాటికి కూడా ఆటో లోడ్ సదుపాయాన్ని ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. యూజర్ సెట్ చేసుకున్న పరిమితి కంటే నిధులు తగ్గినప్పుడు ఇ-మ్యాండేట్ సదుపాయం ద్వారా ఆటోమేటిక్‌గా ఫండ్స్ లోడ్ అవుతాయి. దీని వల్ల ప్రయాణంలో అవరోధాలు ఉండబోవని పేర్కొన్నారు.




## పేటిఎం షేర్ల ర్యాలీ




**ముంబై, జూన్ 7:** భారతీయ ఫిన్ టెక్ పరిశ్రమలో ఓ వెలుగు వెలిగిన పేటిఎం అత్యంత హీన స్థితికి దిగజారిపోయింది. ఆర్‌బిఐ ఆంక్షలతో మొదలైన పతనం క్రమంగా పెరుగుతూ వచ్చింది. దాని మాతృ సంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ మార్కెట్ కేపిటలైజేషన్ దాదాపు సగానికి పడిపోయింది. తన పేమెంట్స్ బ్యాంకు వ్యాపారాన్ని ముగించాల్సి వచ్చింది. నియంత్రణ సంస్థ ఆదేశాలతో అలా చేయక తప్పలేదు. అయితే అకస్మాత్తుగా శుక్రవారం పేటిఎం షేర్లు 10 శాతాన్ని టచ్ చేశాయి. ఇందుకు కారణం లేకపోలేదు. ఆర్‌బిఐ ఆంక్షలతో భారీ కుదుపునకు లోనై, స్టాక్ విలువ అంతకంతకు పడిపోయింది. ఈ సంక్షోభం నుంచి పెట్టుబడిదారులను గట్టెక్కించేందుకు నేషనల్ స్టాక్ ఎక్చేంజీ సర్క్యూట్ ఫిల్టర్‌ను అప్పట్లో 5 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా ఇప్పుడు తిరిగి దాన్ని 10 శాతానికి సవరించడంతో కంపెనీ షేర్లలో మంచి మొమెంటం కనిపించింది. పేటిఎం షేర్లు శుక్రవారం 10శాతం పెరిగి 381 మార్కును టచ్ చేశాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 25 వేల కోట్ల చేరువలోకి ఎగ బాకింది. స్టాక్ ధర ఒక నెల గరిష్ట స్థాయికి చేరింది. సుమారు 166కోట్ల విలువైన 45 లక్షలకుపైగా షేర్లు మొదటి సెషన్ లోనే ట్రేడయ్యింది. దీంతో సదరు స్టాక్‌లో భారీ ర్యాలీ ఏర్పడింది. గతేడాది చివరి త్రైమాసికంలో సుమారు 250 కోట్ల లాభాలను పోస్ట్ చేసిన పేటిఎం, మార్చి 2024 నాటికి 550 కోట్లకుపైగా నష్టాలను చవిచూసింది. ఆర్‌బిఐ ఆంక్షల వల్ల తలెత్తిన సంక్షోభమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంది. ఇది తాత్కాలికం కాగా రానున్న రోజుల్లో గత వైభవాన్ని తిరిగి పొందుతామని చెబుతోంది.

## హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి భారీ డివిడెండ్

**ముంబై, జూన్ 7:** అసెట్ మేనేజ్‌మెంట్‌కంపెనీ హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి తన వాటాదారులకు పెద్ద బహుమతిని అందించింది. మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటిస్తూ కంపెనీ శుక్రవారం ప్రకటన చేసింది. జూన్, 2024న స్టాక్ మార్కెట్‌కు అందించిన సమాచారం ప్రకారం, కంపెనీ బోర్డు సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. కంపెనీ లిస్టింగ్ తర్వాత వాటాదారులు ఇప్పటి వరకు అతిపెద్ద డివిడెండ్‌ను పొందబోతున్నారు. ఈ కంపెనీ 2018 సంవత్సరంలో మార్కెట్లో లిస్ట్ అయింది. 2024 ఆర్థిక సంవత్సరానికి వాటాదారులకు హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి ఒక్కో షేరుకు రూ.70 చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. దీంతో పాటు రికార్డ్ తేదీ గురించి కూడా కంపెనీ తెలిపింది. డివిడెండ్ రికార్డు తేదీని జూన్ 18, 2024 మంగళవారంగా నిర్ణయించినట్లు కంపెనీ స్టాక్ మార్కెట్‌కు తెలియచేసింది. దీంతో జూన్ 30, 2024 నాటికి డివిడెండ్ సొమ్ము ఇన్వెస్టర్ల ఖాతాల్లో జమ అవుతుది. రూ.5 ముఖ విలువతో కంపెనీ ఈ డివిడెండ్‌ను జారీ చేస్తోంది. డివిడెండ్ ప్రకటించిన తర్వాత జూలై 25న జరిగే కంపెనీ ఎజిఎం లో వాటాదారులకు ఇచ్చే డివిడెండ్ ఆమోదం తీసుకోనున్నారు. హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి గత యేడాది ఒక్కో షేరుకు రూ.48 డివిడెండ్ ప్రకటించింది. 2022లో కంపెనీ వాటాదారులకు రూ.42 డివిడెండ్ ఇచ్చింది. 2021 సంవత్సరంలో హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి ఒక్కో షేరుకు రూ.34 డివిడెండ్ ఇచ్చింది. 2020లో రూ.28 డివిడెండ్ ప్రకటించింది. 2019లో మార్చి, జులైలో ఈ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఒక్కో షేరుకు రూ.12 డివిడెండ్ ప్రకటించింది. డివిడెండ్‌తో పాటు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గురించి కంపెనీ సమాచారం ఇచ్చింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.